31-5Pg1exHMNWJQEV.qxd:31-5Pg1exHMNWJQEV.qxd 01/01/01 10:02 AM Page 1

అంజలి గతి వారాంతాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 119 పేజీలు: 12 వెల: 6.50

## జెకె అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: అమిత్ షా

9లో

జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో రహస్యంగా అధ్యయనం

వాయుగుండం..
## మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపద్యంలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం కూడా ఉందని అధికారులు తెలిపారు.

కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మికంగా >>2



## యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** యేడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహా అద్భుతాలను సాధించిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. మనం అన్ని నష్టాలను అధిగమించి వికాసం వైపుకు అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందన్నారు. కడపలో మహానాడు అపూర్వమైన స్థాయిలో జరిగిందన్నారు. ఇందుకు అందరికి ధన్యవాదాలన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలోని తన బసను నుంచి శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కడప మహానాడు అద్భుతంగా జరిగిందని జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు, కార్యకర్తలకు హాట్సాఫ్ తెలిపారు సీఎం. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పని చేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చింది. మహానాడులో >>2

'నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలు' విస్తృతంగా ప్రజల్లోకి


జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు: సీఎం చంద్రబాబు

ప్రపంచం చూపు
## యోగాంధ్ర వైపు..

ఆలయాలు, ప్రాచీన కట్టడాలు, బీచ్‌ల్లో యోగా హోరు

యోగాలో ప్రపంచ రికార్డు దిశగా రాష్ట్రం



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరుగుతున్న నేపథ్యం ఈ సనాతన సంప్రదాయక విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తుంది ఏపీ ప్రభుత్వం. యోగాంధ్ర అనే కార్యక్రమం ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందుకు విస్తృత ప్రచారం అందిస్తోంది. ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా సీఎంవో యోగా విశిష్టతను వివరిస్తూ ప్రకటన జారీ చేసింది. సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోంది. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యులను చేసేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగాను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, >>2

## రెండేళ్లలో పోలవరం జలవిద్యుత్



### నిర్ణీత వ్యవధిలో జెన్కో నప్రాజెక్టుల పూర్తికి చర్యలు: సిఎస్ విజయానంద్

**విజయవాడ, మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీజెన్కో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఏపీజెన్కో అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎస్ క్యాంపు కార్యాలయం లో ఎండీ ఏపీ జెన్కో కె వీ ఎన్ చక్రధర్ బాబు , డైరెక్టర్లు అశోక్ కుమార్ రెడ్డి, సుజయ్ కుమార్, ట్రాన్స్కో డైరెక్టర్ ఏ కె వి భాస్కర్‌లతో పాటు జెన్కో ప్రాజెక్టుల సి ఈ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె విజయానంద్ మాట్లాడుతూ, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా , అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1350 మెగావాట్ల అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ వర్క్ అవార్డు అయిందని, కమలపాడు, యాగంటి, రాజుపాలెం , ఆరవేటిపల్లి , గడికోట , దినేపల్లి ప్రాంతాల్లోని ఇతర పీఎస్పీల డీపీఆర్ లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీజెన్కో అధికారులను సిఎస్ ఆదేశించారు. ఏప్రిల్ 2024 నుండి మార్చ్ 2025 మధ్యకాలంలో ఏపీజెన్కో , ఆంధ్ర ప్రదేశ్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( ఏపీపీడీసీఎల్) కలిసి మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 14 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు. ఏపీజెన్కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 9 శాతం పెరిగిందని, హైడెల్, సోలార్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం మే 28 వరకు 4,576 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరిగిందని చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 2025 మే 28 నాటికి 6,393 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తయిందన్నారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని, భూమి, అటవీ అనుమతులు ఇతర విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, రాష్ట్ర విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వనరులను అభివృద్ధి చేయాలని సూచిస్తూ, ప్రాజెక్టులపై నెలనెలా సమీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. థర్మల్ ప్రాజెక్టులకు సంబంధించి డా. నార్ల టాటారావు థర్మల్ పవర్ స్టేషన్‌లో బూడిద తొలగింపు వ్యవస్థలు పనిచేస్తున్నాయని, మెకానికల్ , సివిల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, మిల్ రిజెక్ట్ సిస్టమ్‌ను 2025 జూన్ మధ్య నాటికి ప్రారంభించనున్నామని తెలిపారు.డా. ఎంవీఆర్ ఆర్టీపీపీ (స్టేజ్ IV Ð 1x600 MW)లో క్రషర్ హౌస్, కన్వేయర్ టన్నెల్స్ నిర్మాణం కొనసాగుతోందని, స్టీల్స్ తయారీ మరియు మెకానికల్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కాగలవని తెలిపారు. పోలవరంహైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (960 MW) జనవరి 2027 నాటికి ప్రారంభం కానుందని, పవర్ హౌస్ యూనిట్లు, స్ట్రక్చరల్ పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. 230 మెగా వాట్ల లోయర్ సీలేరు సామర్థ్యం 78మెగావాట్లల పురోగతిని సాధించిందని, స్పైరల్ కేసింగ్, స్విచ్‌యార్డ్ పనులు కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేసుకొనివిద్యుత్ ఉత్పత్తికి సిద్ధమవుతాయని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ సిఈ పి.శివరామాంజనేయులు, ఆర్టీటీపీ సిఈ జి.ఎం. వాసుదేవరావు, ఎస్డీఎస్టీపీఎస్ సిఈ ఎస్. జగన్నాథ్, శ్రీశైలం సిఈ డీవీఎస్ఎస్ఎల్ కాంతారావు, సీలేరు సిఈ ఎల్. వెంకటరమణ, ఏపీపీడీసీఎల్ సిజిఎం కే. సుధీర్ బాబు మరియు ఇతర అధికారులుపాల్గొన్నారు.

**జూన్ 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష** జూన్ 10వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ప్రకారం జూన్ 10వ తేది ఉ.11.30 గం.లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముువిమానంలో విశాఖపట్నం చేరుకుని మధ్యాహ్నం 3గం.ల వరకూ కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారున

## కోనసీమ జిల్లాలో నేడు సిఎం పర్యటన

**విజయవాడ మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 31 కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనికోన మండలం, చెయ్యేరులో పేదల సేవ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి పింఛను సొమ్మును నేరుగా అందిస్తారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. జూన్ నెల పింఛన్‌కు గాను ప్రభుత్వం ఇప్పటికే 63లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,717.90 కోట్లను విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,35,860మంది లబ్ధిదారులు రూ. 101.16కోట్ల పింఛను సొమ్మును అందుకోనున్నారు. సాధారణంగా ఇంట్లో పింఛను తీసుకుంటున్న వ్యక్తి చనిపోయాక భార్యకు వితంతు పింఛను తీసుకోవాలంటే కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అలా వారు ఒకట్రెండు నెలలు పింఛను కోల్పోయే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ల విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెల 12వ తేదీన 71 వేల మంది స్పౌజ్ పింఛన్లు అందుకోనున్నారు. ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం రూ.111.41 కోట్లను విడుదల చేసింది భారత దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమాన్నినిర్విఘ్నంగా నిర్వహిస్తోంది.



బాలకృష్ణ (ఎన్టీఆర్ నేషనల్ అవార్డు)

2014-23 మధ్య తెలంగాణ
## గద్దర్ సినీ అవార్డులు

2లో



విజయవాడ-హైదరాబాద్ మధ్య
## కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

### ఆరు వరసలతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిని అనుసంధానం చేసేందుకు గతంలో రెండు కీలక జాతీయరహదారుల నడుమ కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ రోడ్డు ప్రతిపాదన మళ్ళీ ఇప్పుడు కార్యచరణకు వచ్చింది. రాజధాని నుంచి విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానించేందుకు కృష్ణానదిపై 6 వరుసలతో ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించనున్నారు. రాజధాని అమరావతి అనుసంధానతలో కీలకమైన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుంచి అమరావతి లోకి అడుగు పెట్టేందుకు ఇది ప్రధాన రహదారిగా మారనుంది. దూరాభారం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా పర్యాటక ఆకర్షితమవుతుంది. ఈ వంతెన నిర్మాణ పూర్వరంగ కార్యక్రమాల్లో భాగంగా దీని కోసం మట్టి నమునాల కోసం సమగ్ర సర్వే చేసి డీపీఆర్ ఇచ్చేందుకు ఏడీసీఎల్ సలహా సంస్థ ఎంపికలో నిమగ్నమైంది. ఆర్ఎఫ్‌పీ కోసం బిడ్లు ఆహ్వానించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాంకేతిక బిడ్ల మదింపు స్థాయిలో ఉంది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన కూడా పూర్తయ్యాక కన్సల్టెంట్‌ను ఎంపిక చేస్తారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో మట్టి పరీక్షలు చేయించారు. **రాయపూడి నుంచి మూలపాడు వరకు:** అమరావతి బృహత్ ప్రణాళిక ప్రకారం రాజధానిలో ప్రధాన ఆర్టీరియల్ రోడ్లు ఎన్6, ఎన్ 13 >>2



'బ్రహ్మోస్' పేరు వింటేనే
## షేక్ అవుతున్న పాక్

### యుపి పర్యటనలో ప్రధాని మోడీ

కాన్పూర్‌లో ఎకె రైఫిల్ తయారీ

**కాన్పూర్, మే 30:** ఆపరేషన్ సిందూర్ స్వదేశీ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అన్నారు. భారత ఆడబిడ్డల సిందూర్ శక్తి ఏంటో ప్రపంచం చూసిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత వరుసగా అనేక రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించారు. యూపీలోని కాన్పూర్‌లో పర్యటించిన ప్రధాని రూ.47,600 కోట్ల రూపాయలు విలువైన 15 మెగా అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనతంరం జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగంలో దూసుకెళ్లి విధ్వంసం సృష్టించాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇపుడు బ్రహ్మోస్ పేరు చెపితేనే పాకిస్తాన్ వణికిపోతోందని మోడీ చెప్పారు. భవిష్యత్తులో ఉగ్రఘాతుకాలకు పాల్పడతే పాక్ గడ్డపై తలదాచుకున్నా ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తిలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పమే మనకు పెద్ద బలంగా మారిందని మోదీ వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద పెద్ద సంస్థలు యూపీ నుంచి వస్తున్నాయని, అమేథిలో ఏకే 203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని తెలిపారు. అణ్వాయుధాల బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత స్వదేశీ ఆయుధాలు, మేక్ ఇన్ ఇండియా సత్తా ఏంటో ప్రపం చానికి తెలిసింది. భారత ఆయుధాల్లోని బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించింది. ఈ బలం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం నుంచి లభించింది. ఒకప్పుడు తన భద్రత కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేది.దానిని మార్చేందుకు మేము కృషిచేశాం.దేశ ఆత్మగౌరవానికి కూడా స్వావలంబనగా ఉండటంచాలా ముఖ్యమన్నారు.

## అమరావతిలో 'క్వాంటంవ్యాలీ'

### పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో ఏపీలో అద్భుతాలు చేస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో సీఐఐ సదస్సులు నిర్వహించానని, తాను మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం, కంప్యూటింగ్,డ్రోన్లు కీలక పాత్ర వహిస్తున్నాయి. సీసీ కెమెరాలు,సెన్సార్లు, ఐఓటీలు, ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామిక వేత్తలే అన్నారు. శుక్రవారం సాయంత్రం 4:30లకు సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయని ఉద్ఘాటించారు. 1990లోనే ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని గుర్తుచేశారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగుతుందని తెలిపారు. గతంలో దావోస్ వెళ్లవద్దని కొందరు తనకు సూచించారని,ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని చెప్పారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్ తరచూ వెళ్తున్నానని చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలన్నారు. అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని అన్నారు. సంపద సృష్టి ద్వారానే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించారు ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా మోదీ ఉన్నారని ఉద్ఘాటించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు ఎక్కువన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ భారత్ కంటే ఏడు రెట్లు ఎక్కువ అని వ్యాఖ్యానించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని తెలిపారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ సాగుతోందని చెప్పారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు.ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని అన్నారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని వెల్లడించారు సీఎం చంద్రబాబు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో విశాఖను తీర్చిదిద్దనున్నట్టు సీఎం వెల్లడించారు. విశాఖకు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించిన సీఎం, విశాఖ మోడల్ విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విశాఖ మోడల్ విస్తరిస్తామన్న సీఎం, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానం తెస్తామని, మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం తన ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపిన సీఎం, కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా విధానాలు రూపొందిస్తున్నామని వివరించారు.

2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, పీ4మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గ దర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని తెలి పారు. అర్బన్, రూరల్, సినర్జీ మోడల్‌లో రాష్టా భివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. వికసిత్ భారత్2047 దిశగా పురోగతిని వేగవంతానికి 3 కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు.

## జూన్ 6 వరకు వంశీకి ఇంటెరిం ఆర్డర్


**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**నకిలీ ఇళ్ల పట్టాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాంగ్రెస్ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మెరుగైన వైద్యం అందించాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇస్తూ జూన్ 6వ తేదీ వరకు ఇంటర్మ్ ఆర్డర్ ఇచ్చింది. అయితే విజయవాడ జిల్లా జైలు అధికారులకు ఇంకా కోర్టు ఆర్డర్ కాపీ అందలేదని, తమకు ఆదేశాలు అందిన తర్వాతే వంశీని ఆస్పత్రికి తరలిస్తామని జైలు అధికారులు చెబుతున్నారు. వల్లభనేని వంశీ పలు కేసులకు సంబంధించి విజయవాడ జిల్లా జైల్లో ఉన్నారు.

### జత్వాని కేసులో పీఎస్ఆర్‌కు హైకోర్టు బెయిల్

ముంబయి సినీ నటిపై వేధింపులకు పాల్పడిన కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరైంది. ఏపీ హైకోర్టు పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నటి జెత్వానీపై తప్పుడు కేసు పెట్టించి, అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఏ2గా ఉన్నారు.

31-5pg2exHMNWJQE.qxd:31-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:00 AM Page 1





శుక్రవారం సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

# సుప్రీంకోర్టు కొత్త జడ్జిల పదవీ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 30:** దేశంలోని వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేసారు. కర్ణాటక హైకోర్టు చీఫ్‌జస్టిస్‌ఎన్‌వి అంజారియా, గౌహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లకు సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతి కల్పించాలని కొల్లీజియం గత సోమవారం సిఫారసుచేసింది. వెంటనే వారి నియామకాలను కూడా కేంద్రం ఖరారుచేసింది. న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘువాల్ సోషల్‌మీడియాలో ఈ అంశాన్ని ప్రకటించారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి శుక్రవారం వీరితో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ రిషికేశ్‌రాయ్‌ల పదవీవిరమణతో ఏర్పడిన ఖాళీలు వీరి నియామకంతో భర్తీ అయ్యాయి.

# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

>> ప్రవేశపెట్టిన నా తెలుగు కుంటుంబంలోని ఆరు శాసనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడాకి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రనుండి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసి నట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5లక్షలతో యోగా చేయబోతున్నారని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు. సీమ అభివృద్ధికి ప్రత్యేక బ్లూప్రింట్ తన దగ్గర ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జూన్ 12లోపు కడపలో స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. కడప హజ్ హౌస్‌ను 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును మరలా కట్టే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు.

# నలుగురు నిందితుల తొలి రోజు విచారణ పూర్తి

## లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిట్ కేసుల్లో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నలుగురు కీలక నిందితులను రెండురోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుంది. శుక్రవారం ఈ లిక్కరు స్కామ్ కేసులో తొలిరోజు నిందితుల విచారణ ముగిసింది. సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు నలుగురు నిందితులను వేరువేరుగా విచారించారు. మద్యం కేసులో ఏ1రాజ్ కేసిరెడ్డితో పాటు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు దాదాపు 8 గంటలపాటు విచారించారు. స్కాంలో ఈ నలుగురి పాత్ర కీలకంగా ఉందని ఇప్పటికే సిట్ గుర్తించింది. వసూల్ చేసిన డబ్బును ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు?, ఎక్కడ ఖరీదైన ఆస్తులు కొన్నారు, ఖరీదైన కార్లు ఎవరి కోసం కొన్నారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నిందితుల కుటుంబ సభ్యుల వ్యాపారాల్లో పెట్టుబడులుగా వచ్చిన డబ్బుల గురించి బ్యాంక్ అకౌంట్స్ ఆధారంగా నిందితులకు ప్రశ్నలు సంధించారు. 201924 మధ్య కాలంలో నిందితులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను రిజిస్ట్రార్ శాఖ నుంచి సిట్ సేకరించింది. ఈ ఆస్తుల వివరాల ద్వారా సిట్ అధికారులు నిందితులను ప్రశ్నించారు. మద్యం కేసులో నిందితులను సిట్ కస్టడీకిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం ఉత్తర్వులిచ్చింది కేసులో ప్రధాన నిందితులైన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విశ్రాంత ఐఎఎస్ అధికారి మాజీ ధనుంజయరెడ్డి, మాజీ వీళీదీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్ డైరక్టర్ గోవిందప్ప బాలాజీని రెండ్రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని ఉత్తర్వుల్లో న్యాయస్థానం పేర్కొంది.

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

>> లను హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎన్ 6 రోడ్డు అనుసంధానం పూర్తి కావొస్తోంది. ఈ రోడ్డుపై ఎన్‌హెచ్‌ఏఐ(విబీతి) చేపట్టిన 6 వరుసల పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అదనంగా ఎన్ 13 రోడ్డును ఎన్‌హెచ్ 65తో కలపనున్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఐకానిక్ వంతెనపై దృష్టిపెట్టలేదు: అమరావతిలో రాయపూడి నుంచి కృష్ణా నదికి అవతల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.2 కిలోమీటర్ల పొడవున కేబుల్ వంతెన రానుంది. 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,387 కోట్లతో ఎన్ 10 నుంచి పవిత్ర సంగమం వరకు ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశ్చిమ బైపాస్ రాకతో పాత ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అడ్డంకులు తొలిగాయి.?గుంటూరు నగరాభివృద్ధిలో అత్యంత కీలకమైన అంతర వలయ రహదారి 3వ దశ నిర్మాణానికి మార్గంసుగమమైంది. వైఎస్సార్సీపీ పాలనలో అడుగు ముందుకు పడకుండా ఆగిపోయిన ఈ రహదారిపనుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక మొదలైంది. భూసేకరణను కొలిక్కి తేవడంతో పాటు పరిహారం ఇవ్వడంతో నిర్మాణాలను తొలగించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. రూ.48కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పల్నాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు గుంటూరులోకి రాకుండా మళ్లించే లక్ష్యంతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 201014 మధ్య కాలంలో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతి నగర్ వరకు 2వ దశలో రూ.29.08 కోట్లతో 2 కిలోమీటర్ల మేర నిర్మించారు. కీలకమైన 3వ దశ స్వర్ణభారతి నగర్ నుంచి పెదపలకలూరు వరకు రహదారి నిర్మాణానికి రూ.33 కోట్లతో పనులు చేపట్టారు. రాజధాని ప్రాంతం కావడంతో సీఆర్డీఏ ఈ పనులు చేపట్టంది. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక ఈపనులు నిలిచాయి.ఇన్నర్ రింగురోడ్డు మూడో దశ పనులకు నిధులు కేటాయించింది. 180ఇళ్లను తొలగించాల్సి ఉండగా బాధితులకు పరిహారంతో పాటుగా వేరే చోట ఇంటి స్థలం కేటాయించనున్నారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో ప్రభుత్వం పలు మార్లు చర్చించింది. ఇప్పటికే ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు పొందినవారు 290 మంది ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూ.6.35 కోట్ల పరిహారం వెంటనే పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో స్వర్ణభారతి నగర్ వద్ద ఇళ్లను తొలగించే పనులు జరుగుతున్నాయి.

రాజధాని ప్రాంతం కావడంతో పాటు గుంటూరు నగర విస్తీర్ణం పెరగడంతో రాకపోకలు పెరిగాయి. రింగ్‌రోడ్డు మూడోదశ పూర్తయితే పేరేచర్ల నుంచి ఆటోనగర్ వద్ద విజయవాడ మార్గాలకు అనుసంధానమవుతుంది. పల్నాడు, రాయలసీమ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు అంతర వలయ రహదారి మీదుగా అమరావతి, విజయవాడ మార్గాల్లోకి చేరుకోవచ్చు. దీంతో నగర వాసులకు ట్రాఫిక్ సమస్య ఉండదు. పలకలూరు, జేకేసీ కళాశాల రోడ్డువైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

>>వరదలకు అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత సూచనల ప్రకారం నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు, ఆయా ప్రాంతాలను తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ జరిగిందని తెలిపింది. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంచాలని తెలియజేయడం జరిగిందని పేర్కొంది.

# ప్రపంచం చూపు యోగాంధ్ర వైపు..

>>ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రించడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మ ల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచవ్యాప్తంగా తమ అనుభవాలను యోగాద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు. **రాష్ట్రానికి ప్రపంచంలో ఒక గుర్తింపు:** ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుంది.

**పర్యాటక ప్రాంతాలు కళ కళ:** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రత్యేకంగామన పర్యాటక ప్రాంతాలకు విస్రృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి. యోగా కార్యక్రమాల్లో దేశీయ, విదేశీ టూరిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

## ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడుతున్న 108 మంది సుందరీమణులు

### 20 రోజులుగా జరిగిన వివిధ పోటీలు

### హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** 72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు.సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధకార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమప్రతిభను చాటటంతో పాటు, తెలం గాణలో ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు.బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సిఇఒ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్‌వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు.ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది,కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది, ప్రపంచవ్యాప్తంగా మిస్ వరల్డ్ వెబ్‌సైట్ ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.ఫైనల్స్‌లో ఎంపిక విధానం 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా ఓషియానియా) నుండి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు,వారి వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా కరీబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (ట్రినిటాడ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా),మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్డ్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా ఓషియానియా టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం),మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు,



శుక్రవారం హైదరాబాద్‌లో గద్దర్ సినీ అవార్డులను ప్రకటిస్తున్న మురళీమోహన్, దిల్‌రాజు తదితరులు

# 2014-23 మధ్య తెలంగాణలో గద్దర్ సినీ అవార్డులు

## ఉత్తమ చిత్రాలుగా అల్లుడు శ్రీను, శ్రీమంతుడు, శతమానం భవతి, మహానటి, ఆర్‌ఆర్‌ఆర్, సీతారామం మొ॥ స్పెషల్ జ్యూరీ అవార్డు ప్రజాకవి కాళోజీ

హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త: కీర్తి సురేష్ నటించిన మహానటి సినిమాకు అరుదైన గౌరవం లభించింది. ఈ సినిమా మొదటి ఉత్తమ చిత్రంగా గద్దర్ సినీ అవార్డుకు ఎంపికైంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన రంగస్థలం చిత్రాన్ని రెండో ఉత్తమ సినిమాగా ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ సినీ అవార్డులకు సంబంధించి 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్ర వారం ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ గద్దర్ అవార్డులకు ఎంపికైన చిత్రాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే రామ్‌చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు ప్రకటించారు. 2018లో విడుదలైన రెండో ఉత్తమ చిత్రంగా రంగస్థలాన్ని ఎంపిక చేశారు. మూడో ఉత్తమ చిత్రంగా కేరాఫ్ కంచరపాలెంను ఎంపిక చేశారు. ఇక 2014 నుండి 2023 వరకు ఏడాదికి ఒకటి చొప్పున ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది మూడు సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు, సినీ రంగానికి సేవలు అందించిన వారికి 6 ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు.

**సంవత్సరాల వారీగా ఉత్తమ చిత్రాలు**

2014 సంవత్సరానికి సంబంధించి ప్రథమ ఉత్తమ చిత్రంగా రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రంగా పాఠశాల, మూడో ఉత్తమ చిత్రంగా అల్లుడు శీను, 2015కు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాలుగా రుద్రమదేవి, కంచె, శ్రీమంతుడు, 2016కు గాను శతమానం భవతి, పెళ్లి చూపులు, జనతా గ్యారేజ్, 2017కు బాహుబలి-2, ఫిదా, ఘాజీ, 2018లో మహానటి, రంగస్థలం, కేరాఫ్ కంచరపాలెం, 2019లో మహర్షి, జెర్సీ, మల్లేశం, 2020లో అల వైకుంఠపురంలో, కలర్ ఫొటో, మిడిల్ క్లాస్ మెలోడీస్, 2021లో ఆర్‌ఆర్‌ఆర్, అఖండ, ఉప్పెన, 2022లో సీతారామం, కార్తికేయ-2, మేజర్, 2023 సంవత్సరానికి సంబంధించి మొదటి ఉత్తమ చిత్రంగా బలగం, రెండో ఉత్తమ చిత్రంగా హనుమాన్, మూడో ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు నందమూరి బాలకృష్ణ, పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డుకు సుకుమార్, నాగిరెడ్డి-చక్రపాణి ఫిల్మ్ అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావు ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్‌ను ఎంపిక చేసినట్లు జూరీ వెల్లడించింది.



మిస్‌వరల్డ్ పోటీలో పాల్గొంటున్న సుందరీమణులు

# ఖనిజ సంపద వెలికితీతకు దీర్ఘకాలిక ప్రణాళిక: మంత్రి కొల్లు

**విజయవాడ, 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల మరియు భూగర్భ శాస్త్ర శాఖ, భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ, జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్ (ఎన్‌ఎంఈటి) సంయుక్తంగా "ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపద వెలికితీత అన్వేషణ నుంచి వేలం వరకు వ్యూహాత్మక దీర్ఘకాలిక ప్రణాళిక" అనే ఉన్నత స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వ=హించింది. ఈ కార్యక్రమంలో భారత భూగర్భ సర్వే (జిఎస్‌ఐ), మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎంఈసిఎల్),ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం), ఎన్‌ఎంఈటి,గనుల భద్రతా డైరెక్టరేట్ జనరల్ (డిజిఎంఎస్),ప్రైవేట్ ఏజెన్సీలు,గనుల లీజుదారులు మరియు పెట్టుబడిదారుల ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ వేగవంతం చేయడం మరియు స్థిరమైన మైనింగ్ కోసం వ్యూహాలపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల సెక్రటరీ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.బాధ్యతా యుతమైన,వేగవంతమైన ఖనిజ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చెప్పారు. ఖనిజ సంపద రాష్ట్ర జిఎస్‌డిపిలో 2.7 వాటా కలిగి ఉందని దీన్ని 4 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 70 ప్రధాన ఖనిజ బ్లాక్‌లను వేలం వేయాలని యోచిస్తున్నట్లు, వాటిలో 15 ఎన్‌ఐటిలు ఇప్పటికే జారీ చేశామని, 4 బ్లాక్‌లు విజయవంతంగా వేలం అయ్యాయని వివరించారు.

జిఎస్‌ఐ మరియు ఎంఈసిఎల్ ప్రయత్నాలతో పాటు అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంచాలని, సమాచార ఆధారిత నిర్ణయాలకు అధిక నాణ్యత భూగర్భ నివేదికలు (జిఆర్‌లు) మరియు భూముల వర్గీకరణ డేటా అవసరమని, ఎంఎండిఆర్ టైమ్‌లైన్‌ల కింద ఎల్‌ఓఐ రద్దులను నివారించేందుకు బిడ్డర్లకు సహాయం అందించాలని, స్థిరమైన మైనింగ్ పద్ధతులు మరియు వాటాదారుల సహకారంతో చైతన్య వంతమైన మైనింగ్ వ్యవస్థను నిర్మించాలని వారు చెప్పారు. రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఖనిజ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలవాలనే ర్నాష్ట్ర యొక్క ప్రణాళికను గుర్తు చేశారు. ఇటీవల జరిగిన వేలాల గురించి చెప్తూ బిడ్ ప్రీమియంలు 66 వరకు చేరాయని, సగటున 40 ఉందని, ఇది పెట్టుబడిదారుల బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఖనిజ సంపదను వెలికితీసేందుకు శాస్త్రీయ అన్వేషణ, వ్యూహాత్మక పెట్టుబడి మరియు ఏజెన్సీల మధ్య సమన్వయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు రాష్ట్రంతో చురుకుగా పాల్గొనాలని, ఎన్‌ఎంఈటి మరియు మెరిట్ ఫండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిఎస్‌ఐ ఆంధ్రప్రదేశ్ భూగర్భ నిర్మాణం, ఖనిజ పంపిణీ మరియు రాష్ట్రానికి అప్పగించిన 41 ఖనిజ బ్లాక్‌ల గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ సంబంధిత ఖనిజాలకు సంబంధించిన పనులను మరియు భవిష్యత్ ప్రణాళికలను కూడా చర్చించారు.

ఎంఈసిఎల్ లిథియం, ఆర్‌ఈఈలు ,. వెనేడియం వంటి కీలక ఖనిజాలలో వాటి అన్వేషణ పనుల గురించి చెప్పారు. పనిచేయని మరియు కాలంచెల్లిన లీజుల భూగర్భ సాధ్యతను పునః వేలం కోసం అంచనా వేయడంలో వారి ఆసక్తిని కూడా వ్యక్తం చేశారు.

ఎన్‌ఎంఈటి అన్వేషణ ఏజెన్సీలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నత స్థాయి సహకారంతో సహా తమ నిధుల యంత్రాంగాన్ని వివరించింది. జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధిక నాణ్యత ప్రతిపాదనలను సమర్పించమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఐబిఎం గని టైలింగ్‌లు మరియు డంప్‌ల నుంచి కీలక ఖనిజాల ప్రయోజనీకరణపై ప్రదర్శన ఇచ్చింది. ద్వితీయక ప్రాసెసింగ్ ద్వారా బేరైట్స్, గ్రాఫైట్ మరియు ఆర్‌ఈఈలను తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్‌లోని అవకాశాల గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ హైడ్రోజన్ అన్వేషణలో కొత్త అవకాశాలను జిఎస్‌ఐ ప్రతినిధి వివరించారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ మార్పిడిలో భాగంగా భూగర్భ హైడ్రోజన్ వనరులను గుర్తించడం ఎంత ముఖ్యమో చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రాథమిక భూగర్భ సూచనలు మరింత పరిశీలనకు మంచి అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నాయని గుర్తించాయని చెప్పారు.

డిజిఎంఎస్ భద్రతా నిబంధనల ప్రాముఖ్యత, జాతీయ భద్రతా సమావేశాల నుంచి వచ్చిన కొత్త మార్పులు మరియు స్థిరమైన మైనింగ్ కార్యకలాపాలను నిర్ధారించేందుకు నిబంధనల పాటింపు అవసరమని చెప్పారు.

జిఎస్‌ఐ రీజనల్ హెడ్ మహాపాత్ర ముగింపు ఉపన్యాసంతో వర్క్‌షాప్ ముగిసింది.భాగస్వాములు అందరూ చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్‌ఎంఈటి అందించిన ఆర్థిక మరియు వ్యూహాత్మక మద్దతును అభినందించారు.

ప్రధాన ఖనిజ బ్లాక్‌ల శాస్త్రీయ అన్వేషణ మరియు వేలాలను వేగవంతం చేయడం, జిఎస్‌ఐ, ఎంఈసిఎల్ మరియు ఐబిఎంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, స్థిరమైన మరియు సర్క్యులర్ మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడం, ఖనిజ ఆధారిత పారిశ్రామిక జోన్లు మరియు క్లస్టర్‌లను సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని ప్రకటించారు.

### విజయవాడను వణికించిన వరదపై రైల్వే శాఖ దృష్టి

# రు.3.15 కోట్లతో బుడమేరు రక్షణ పనులకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మే30 ప్రభాతవార్త:** విజయవాడను గత ఏడాది సెప్టెంబర్ నెలలో వారం రోజులపాటు వనికించిన బుడమేరు రక్షణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ రైల్వే లైను పక్కనే ప్రవహించే బుడమేరు నుంచి రైల్వే ట్రాక్‌ను రక్షించేందుకు రక్షణ పనులను చేపట్టాలని ఉన్నస్తాయి ఇంజనీరింగ్ అధికారులు చేసిన సిఫార్సులకు ఆమోదం లభించింది. ఈ మేరకు విజయవాడ డివిజనల్ మేనేజర్ (పనులు విభాగం) 3.15 కోట్ల అంచనా వ్యయంతో పంపించిన అంచనాలకు నిధులు మంజూరయ్యాయి. దీంతో రైల్వే శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వే ట్రాక్ వెంట రక్షణ కూడా నిర్మిస్తారు. 12 నెలల్లో ఈ రక్షణ గోడల పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. గుత్తేదారును ఖరారు చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది జూన్ లోగా పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తోంది.



## వారం - వర్జ్యం

తేది : 31-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా.8.22
పుష్యమి రా.9.13
వర్జ్యం ఉ.10.16-11.54
దు.తె.5.35-7.15
శుభసమయం :ఉ.6.15-6.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు. వస్తు వస్త్రాల లాభాలు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావనవుంటుంది.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగావుండండి.

**ధనుస్సు:** నూతన పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు సేకరణ.

**మీనం :** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

31-05Pg3exHMNWJQEVKT.qxd:31-05Pg3exHMNWJQEVKT.qxd 01/01/01 9:58 AM Page 1





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఢిల్లీ కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఢిల్లీలో కలిసిన కృష్ణ మాదిగ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును బసలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణను సీఎం అభినందించారు. వర్గీకరణ ఉద్యమ ప్రస్థానాన్ని గురించి ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. పట్టుదలతో వర్గీకరణ కోసం మంద కృష్ణ చేసిన కృషి మరువలేనిదని చంద్రబాబు ప్రశంసించారు.

# పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## - ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలను రైతులు నమ్మవద్దు : ఎమ్మెల్యే

**కందుకూరు (నెల్లూరు), మే 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం పామూరు రోడ్డులోని 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి రూ.300 వరకు ఉండేదని, ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గత ఏడాది లోగో రెడ్డి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం లో గ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. రైతులు సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులతో ఉందని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే రైతులు, బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలుకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరికి ఒకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాలు రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేలేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు, బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఫిషరీస్ పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల డిప్లమా ఇన్ ఫిషరీష్ కోర్సుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుతెలిపింది. జూన్ 20 చివరి తేదీగా ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.టి.సుగుణ ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల యువతను మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగంలో నైపుణ్యతతో సిద్ధం చేయడం ఈ కోర్సుల లక్ష్యంగా తెలుస్తోంది.

**నోటిఫికేషన్ విడుదల**

ఏపి మత్స్య (ఫిషరీస్) పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. 202526 విద్యాసంవత్సరానికి డిప్లమా ఇన్ ఫిషరీస్ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల కోర్సుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కృష్ణాజిల్లా దివిసీమ ప్రాంత భవదేవరపల్లిలో ఉన్న మత్స్య యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపి మత్స్య పాలిటెక్నిక్ కోర్సుల వివరాలు గమనిస్తే డిప్లమా ఇన్ ఫిషరీష్ అందుబాటులో ఉంటుంది. ఈ కోర్సులకు దరఖాస్తు విధానం ఆన్ లైన్‌లో ద్వారా ఉంది.

కాలవ్యవధి: గమనిస్తే 2 సంవత్సరాలు ఉంటుంది. ఈ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు.

అధికారిక వెబ్ సైట్:లో

**దరఖాస్తు స్వీకరణ ప్రారంభం మే 30**

నుంచే అమలులోకి వచ్చింది దరఖాస్తుకు జూన్ 20 చివరితేదీగా నిర్ణయించారు.కోర్సులోని అంశాలు: ఫిషరీస్ సైన్స్, ఆక్వాకల్చర్, మత్స్య నిర్వహణ, పరిరక్షణ, పరిశ్రమ పరిశోధన.

ప్రయోజనాలు: ఈ కోర్సు ద్వారా గ్రామీణ యువతకు నైపుణ్య ఆధారిత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చిన్న సన్నకారు రైతులకు సాంకేతిక సహాయం అందించవచ్చు.

# ‘పోలవరం’ ముంపుపై ఐఐటీహెచ్ అధ్యయనం

## -ఏడు అంశాలపై నివేదిక ఇవ్వనున్న ఐఐటీ
## - వరదల సమయంలో చేపట్టాల్సిన చర్యలపైనా దృష్టి

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి**ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలు,ముంపుతో తెలంగాణ ప్రాంతంలో కలిగే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) సమగ్ర అధ్యయనం చేయనుంది. మొత్తం ఏడు అంశాలపై అధ్యయనం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.ఈ ఏడాది జనవరిలో ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సందర్భంగా పోలవరం ముంపుపై సమగ్ర అధ్యయనం చేయించాలని ఆదేశించారు. గోదావరికి 2022లో వచ్చిన భారీ వరదల కారణంగా పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలతో వాటిల్లిన నష్టం,ప్రభావంపై సమగ్ర అధ్యయనం అవసరమని సిఎం ఆదేశించిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఐఐటీ హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అధ్యయనం చేయాల్సిన 7 అంశాలను వివరిస్తూ ఐఐటీకి నీటిపారుదల శాఖ లేఖ రాసింది. అందుకు రూ.19.40 లక్షలను ఐఐటీకి చెల్లించేలా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా ఉత్తర్వులు జారీ చేసారు.భద్రాచలం పట్టణం,ప్రధాన కట్టడాలున్న ప్రాంతాలకు సంబంధించి జియోగ్రాఫికల్ హద్దులపై అధ్యయనందుమ్ముగూడెం నుండి తెలంగాణ సరిహద్దు వరకు నది ప్రవాహం తీరు అంచనా...పరిశీలనపోలవరం (ఎఫ్ఆర్ఎల్ 45.72మీ) ప్రాజెక్ట్‌కు 36 లక్షల క్యూసెక్కుల వరద వస్తే తెలంగాణ భూభాగంలో ముంపు ఇతర ప్రభావాలపై అధ్యయనం చేస్తారు.దుమ్ముగూడెం ఆనకట్ట దిగువన కిన్నెరసాని,ఇతర స్థానిక వాగులు పోటెత్తడం,భద్రాచలం పట్టణం నుండి వర్షాకాలంలో విడుదలయ్యే ప్రవాహం నదిలో కలవకుండా చూడటం తదితరాలపై విశ్లేషణ కంద్ర జల సంఘం నమూనా అధ్యయనాలను అనుసరించి భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో వరదలతో తలెత్తే పరిస్థితులపై చర్చించడంవెనుక జలాల ముంపు,ప్రమాద స్థాయిలకు సంబంధించి గణాంకాల సేకరణ.

# ఎన్ఏసిఐఎన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం కలుసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రం ఎన్ఏసిఐఎన్ కేంద్రం ఏర్పాటు, విస్తరణకు కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి కృతజ్ఞతలు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక శిక్షణా సంస్థలలో ఒకటైన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రం వంటి వెనుకబడి ప్రాంతంలో స్థాపించడం ఎంతో గర్వకారణమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారు పేర్కొన్నారుఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 729 కోట్ల మేర నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శిక్షణా కేంద్రాల్లో అతిపెద్దదిగా నిలిచిందని అన్నారు. మొదటిసారిగా ప్రపంచ నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థగా దీనికి గుర్తింపు లభించడం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశం కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిని ఆయన న్యూఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, తన అభినందనలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఇటువంటి ప్రఖ్యాత శిక్షణా సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది.

ఇలాంటి దూరదృష్టితో పనిచేస్తున్న నిర్మలా సీతారామన్ గారికి నా కృతజ్ఞతలు. అలాగే త్వరలో ఈ సంస్థ పర్యటనకు రావాలని మంత్రి గారిని కోరినట్టు తెలిపారు. దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థుల కోసం ఒక కేంద్రీయ విద్యా సంస్థ మంజూరు చేయడం, అలాగే ఈ ప్రాంతంలో ఇతర ప్రాజెక్టులకు అత్యధికంగా నిధులు కేటాయించడం రాయలసీమ పట్ల ఆర్థిక మంత్రి గారికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టంగా తెలియజేస్తుంది అని పేర్కొన్నారు.

# వీధి సుబ్రహ్మణ్యం సోదరుడికి ఉద్యోగం

## - వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన సుబ్రహ్మణ్యం

**విజయవాడ,మే 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ శాసనమండలి సభ్యుడు అనంతబాబు చేతిలో హత్యకు గురైన వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వం చేయూత అందించిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కార్యాలయంం ఒక ప్రకటన విడుదల చసింది.అతడి సోదరుడు వీధి నవీన్‌కు పొరుగు సేవల విధానం క్రింద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడిలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఉద్యోగం ఇచ్చింది. కాకినాడ జెసి రాహుల్ మీనా ఈ నియామకపు పత్రం అందచేశారు. 2022 మే 20న సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యారు. ఈ కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. వైకాపా హయాంలో ఈ కేసు సంచలనంగా మారగా అప్పట్లో దళిత,ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించాయి. దీంతో 2023లో సుబ్రహ్మణ్యం భార్య అపర్ణకు వైద్య,ఆరోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ కొలువు ఇచ్చారు. మృతుడి కుటుంబానికి కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. ఆ స్థలంపై అభ్యంతరాలు ఉండటం,అది ఏ మాత్రం యోగ్యంగా లేకపోవడంతో వేరేచోట ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వీరిని ఆదుకునేలా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసును తిరిగి తెరవాలని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సైతం ఇటీవల కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు.

# చదువుతోపాటు సంస్కారం చాలా అవసరం: జెడి లక్ష్మీనారాయణ




విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**అనంతపురం, మే 30 ప్రభాతవార్త బ్యూరో** నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సంస్కారం, వినయం చాలా అవసరం అని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. విద్యార్థులు బాగా చదివి మన దేశానికి సేవ చేయాలన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్, ఇన్స్‌ఫైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు కులాల మతాలకు అతీతంగా అందజేయడం చాలా సంతోషమన్నారు. దాదాపు 390 మంది విద్యార్థులకు ఈ ప్రతిభా అవార్డ్స్ అందుకోవడం, అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు శాలువాతో సత్కరించి మెమెంటో పాటు సర్టిఫికెట్ అందజేసి ఒక మొక్కను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణతో పాటు ఏపీ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఏఎస్పి మల్లికార్జున వర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, సుంకు వేణుగోపాల్, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ తోట శరత్‌చంద్ర, తేజశ్వర్ రెడ్డి, భవాని రవికుమార్, గిరిధర్, ప్రసాద్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంధ్యామూర్తి శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యం చేయడం జరిగింది. కళాకారుడు తరిమెల రాజు బృందం విద్య గురించి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# రాష్ట్రంలో కొత్తగా 71,380 స్పౌజ్ పింఛన్లు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద కొత్తగా 71,380 స్పౌజ్ పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా వీటిని పంపిణీ చేయనుంది. సామాజిక భద్రత పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే...అతని భార్యకు ఆ తదుపరి నెల నుండే పిఆంఛన్లు నవంబరు 1 నుండి దీన్ని అమల్లోకి తెచ్చింది. 2023 డిసెంబరు 1 నుండి 2024 అక్టోబరు 31 మధ్య కాలానికి సంబంధించి స్పౌజ్ క్యాటగిరీలో పింఛన్లు పొందేందుకు అర్హులైన వారి నుండి ధరఖాస్తులు స్వీకరించింది. అందులో 71,380 మందిని అర్హులుగా తేల్చింది. వారందరికీ మే నెలకు సంబంధించిన పింఛనుప రూ.4వేలు జూన్ 12న పంపిణీ చేయనుంది. జూన్ 11 నాటికల్లా ఈ పింఛన్ల మొత్తాన్ని గ్రామ,వార్డు సచివాలయాల ఖాతాల్లో జమకానున్నాయి. ఈ మేరకు సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# కోర్టు ధిక్కార కేసు కొట్టివేసిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** చత్తీస్‌గఢ్ రాష్ట్రం, నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు నేతలు నంబాల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు మృతదేహాలను అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారంటూ దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఎన్‌కౌంటర్ జరిగింది, అంత్యక్రియలు జరిగిందీ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాబట్టి ఈ వ్యవహారంపై విచారణ పరిధి రాష్ట్ర హైకోర్టుకు లేదని పేర్కొంది. కనుక కోర్టు ధిక్కార పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు జస్టిస్ నూనెపల్లి హరినాథ్, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావుతో కూడిన ధర్మాసనం గురువారం ప్రకటించింది.

# పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్, ఏజెన్సీకి నోటీసులు జారీ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించార. గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ “యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా” వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి (“నియమాలు & షరతులు”) వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL11378232, 11588571, 11710981, 11743601, 11764338, 11765239, 11803740, 11801017. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11376492, 11497062, 11496011, 11588401, 11605099, 11687953, 11689942, 11725553, 11803429. అనంతపుర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL11197632, 11428177, 11440210, 11564421, 11578664. అనంతపుర్ సుభాష్ రోడ్ I; PGA7SGL11410860, 11488293, 11488813, 11566122, 11599036, 11684015. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL11661613, 11687488, 11768044, 11767553. భీమవరం భీమవరం జీఎల్; PEG7SGL11664058, 11766680. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL11417706, 11441501, 11500517, 11555365, 11567209, 11569995. చిరాల సంత బజార్ I; PEJ9SGL11482895, 11497504, 11497729, 11632480, 11684448, 11784826. (12-06-25): డాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL11414165. ద్వారకానగర్ జీఎల్; PI52SGL11473086, 11510915, 11580543, 11743451, 11773767. ఏలూరు వసంత మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL11127627. గుడివాడ బిజీఎల్; P563SGL6282590, 11533468, 11664114. గూడూర్; P5N7SGL10115490, 10940907, 11077555. హెచ్‌బీ కాలనీ జీఎల్; PI58SGL11707710. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL11412774, 11564333, 11707519, 11726884, 11721959, 11770085, 11775761, 11772453. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL11632720. (13-06-25) కంచర పాలెం జీఎల్; PI54SGL11401210, 11554457, 11659506, 11793255. కొత్తపేట గుంటూర్; P73FSGL11528637. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL11381841, 11401698, 11396839, 11478471, 11553214, 11579642, 11637479, 11741272. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11134598, 11461831, 11583764, 11704755, 11723816. మధురవాడ జీఎల్; PI93SGL11513632, 11583807, 11740762, 11749931, 11773916. మహార్కాపూర్; PW03SGL10853131. మంత్రిపాలెం జీఎల్; PI94SGL11513264. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PE01SGL11744460, 11802106. (16-06-25) నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; PE02SGL11376023, 11446074, 11459300, 11585862, 11624627, 11707957, 11790857, 11801098, 11801282. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL11512883, 11699492, 11714394, 11743523, 11780287. నెల్లూర్ బీజీఎల్; P468SGL11618244, 11767348, 11789127. నెల్లూర్ జీఎల్; P19ISGL11378636. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL11442012, 11458737, 11461489, 11470045, 11468742, 11469659, 11579659, 11636089, 11636004, 11684762. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL11446919, 11447486, 11588346, 11586193, 11713138, 11707810, 11769538. కొత్త గాజువాక జీఎల్; PI53SGL11393128, 11416033, 11418176, 11483294, 11550519, 11772107, 11769914. పాత గాజువాక జీఎల్; PB47SGL11416217, 11409607, 11553584. (17-06-25) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11529917, 11530466. పెద్దవాల్తైర్ జీఎల్; PI56SGL11480974, 11552974, 11637072, 11660950, 11729974, 11769503, 11763951, 11805746. పెందుర్తి జీఎల్; PI92SGL11377264, 11384698, 11393501, 11460077, 11501316, 11515031, 11550437, 11551697, 11549202, 11658415, 11653829, 11660323, 11658178, 11660623, 11708074, 11747292, 11747507, 11743146, 11790931, 11788891, 11788483, 11800240. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL11558558, 11580528, 11587074, 11598730, 11635990, 11707253, 11801581, 11799426. రైల్వేకోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL11417292, 11461454, 11564176, 11580923, 11589038, 11656487, 11661505, 11786893, 11786402, 11786609. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL11660532. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL11374805, 11426501, 11519473, 11521569, 11604810, 11616671, 11637185, 11707652, 11729832, 11742190, 11773502. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL11385271, 11376453, 11443608, 11510229, 11570660, 11582601, 11588020, 11635920, 11635998, 11693940, 11686432, 11761993, 11791564. (18-06-25): శ్రీకాకుళం రామలక్ష్మణ జంక్షన్ జీఎల్; PBW5SGL11510080. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; PBW6SGL11415800, 11413265, 11707715. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL11382450, 11381507, 11401681, 11730914, 11794276, 11802411. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL11402816, 11430650, 11458924, 11504277, 11583293, 11596103, 11612656, 11724887, 11765325, 11804333. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL11445713, 11529152. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL11204878, 11358134, 11439108, 11585198, 11770418, 11770939, 11803242. తిరుపతి బీజీఎల్; P442SGL11380728, 11459816, 11459849, 11459735, 11459561, 11568469, 11658150, 11692983, 11804603, 11804198. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL11383299, 11532724, 11772934. (19-06-25): తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL 11769059. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL11473050, 11558152. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL11637421, 11802028. విజయవాడ అజీత్ సింహ నగర్ జీఎల్; PLB9SGL11185473, 11381906, 11395476, 11685065. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL11439857, 11533706, 11695152, 11694618, 11723864. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11290616, 11483673, 11483787, 11608878, 11801958. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL11696329. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL11460005, 11531883. (20-06-25) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL11537405, 11750900. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL11425577, 11431581, 11467805, 11473992, 11482440, 11479921, 11765649. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL11707039. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL11499449. వైజాగ్ బీజీఎల్; P408SGL11396627, 11729273, 11783752, 11799383. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL11398342, 11503245, 11548903, 11634193, 11657331, 11746399. విఝయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11392584, 11461832, 11579711. విఝయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL11227577, 11481542, 11597202, 11684915.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అధిక ఫీజులపై అదుపేది?

ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్చుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం నిర్ణయించి ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. కానీ ఇవేమీ పట్టనట్టు తమను ఏమీ చేయలేవన్నట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ఈ వసూళ్ల కార్యక్రమం జోరందనుకున్నది. కొన్ని యాజమాన్యాలు అయితే గత యేడాది కన్నా ఈ యేడాది రెట్టింపు చేశారు. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు పెంచిన సంస్థలు కూడా ఉన్నాయి. ఈ దోపిడీ ఎల్‌కేజి నుంచే ఆరంభం అవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదు ఇస్తూ చట్టానికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. సంబంధిత అధికారులు చర్చలు జరిపి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. శత కోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల మోత పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధన భారం మోయలేనంతగా పెరుగుతున్నది. ఈ విద్యా వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ప్రైవేట్ ఆధ్వర్యంలో నడిచే బడులు సామాజిక బాధ్యతగా భావించి నడిచేవి. అప్పట్లో వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీ లేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలాలు, గ్రంథాలయాలు వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక్కఎత్తైతే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. పాఠశాలలు మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరావు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కావు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి, ప్రకటనలు ఇచ్చి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలాఅక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. యేడాదికోసారి గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి దాంతో తమ బాధ్యత తీరినట్లు చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేకపోతున్నారో అర్థంకాదు. ఇక ఉన్నత విద్య పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్నిప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్‌కు రెండేళ్లకు పదిలక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటికే లక్షలాది మంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడ్డాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్కడి తలుపులు కూడా మూసుకుపోయినట్లే చెప్పొచ్చు. ఎంతోమంది అమెరికా నుండి తిరుగు ప్రయాణం పట్టారు. అక్కడి పరిస్థితులు ఏమాత్రం బాగాలేకపోవడంతో అటు చదువు కొనసాగించలేక, చిన్నాచితక ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కనుమరుగు కావడంతో వెనుతిరగక తప్పడం లేదు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయల వరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక మెడికల్‌లో పిజి సీటు రెండు నుంచి నాలుగు కోట్లకుపైగా పలుకుతున్నాయి. అంతా బహిరంగమే. దీని గురించి పాలకులకు తెలియంది ఏమీ లేదు. చదివిన, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్పుకుంటారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థలను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలకు పదునుపెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

నువ్వీ కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్ట్ బెగెహాట్

# ఎంతకాలం ఈ వాచావాత్సల్యం?

**కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మద్దతు ధర నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాట లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత వాసవి చేతన్... అరయంగ కర్ణుడీల్గె ఆరువ్వురి చేతన్ అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతం పూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమో ననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్‌పై అకాల వర్షాలు, వడగండ్ల వానలు విరుచుకుపడ్డాయి. పండించిన పంటలు అమ్ముకోవడంలో రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో పాలకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇస్తున్న ఆదేశాలు కిందిస్థాయిలో అమలు జరగడం లేదనే చెప్పొచ్చు. రైతులకు చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు ఐదువందల రూపాయలు బోనస్ ప్రకటించింది. మార్కెట్లో ఈసారి రెండువేలకు మించి ధర లేకపోవడంతో రైతుల్లో అధికశాతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300తోపాటు ఐదు వందల బోనస్‌తో క్వింటాలుకు రూ.2,800 వస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తున్నది. అయితే ధాన్యం కొనుగోలు దగ్గర రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత కూడా కళ్లముందే నీటిపాలవుతుంటే నిస్సహాయంగా చూస్తున్న అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉండదు. ధాన్యపు రాశులకు రక్షణ ఉండదు. ఒకపక్క ప్రభుత్వం ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రకటనలు ఇస్తుంటే కిందిస్థాయిలో ఒక్కరోజు కాదు, రెండు రోజులు కాదు వారాల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే నానిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తమ ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేయాలంటూ రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. విక్రయించడంలోనే కాదు విత్తే దగ్గర నుంచి రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర, అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ యేడాది రెండు వారాలముందే నైరుతిరుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. తెలుగురాష్ట్రాలను తాకాయి. అటు ధాన్యాన్ని అమ్ముకోవడం ఒక సమస్య అయితే ఇప్పుడు విత్తనాలు, ఎరువులతో సాగుకు సమాయత్తం కావాల్సిన తరుణం. గత మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముందస్తు వానలు రావడంతో అందుకు అనుగుణంగా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, అలాగే సాగుకు ముందస్తు ప్రణాళికతో అడుగులు వేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అలాగే నకిలీ విక్రేతలపై కొరడాలు ఝుళిపించాలని, ఏ పరిస్థితుల్లోనూ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడే కాదు గతంలో ఉన్న పాలకులు కూడా ఇలాగే ఎన్నో హెచ్చరికలు, ఆదేశాలు ఇచ్చారు. వందలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు పట్టుబడ్డాయి. కొందరిని జైళ్లకు పంపించారు. అయినా ఇది ఆగడం లేదు. అంతేకాదు రెండేళ్ల క్రితం తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవసాయరంగ కార్యదర్శి, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరి కొందరు ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. అప్పట్లో కొంత కలకలం రేపి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మామూలే. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చేసమయంలో అవి నాసిరకమో? నకిలీవని తేలితే రైతు కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి డబ్బు తెచ్చే మార్గం లేక, మరో తోవలేక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవర్మణాలకు గురవుతున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశంలో వేలాది మందిని నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత ప్రారంభం కాలేదు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని రకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్పువిత్తనాల అక్రమ వ్యాపారం బయట పడే అవకాశం లేదు. ఆ మేరకు ప్రయోగశాలలు లేకపోవడమో, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదుపు తప్పిపోతున్నాయి. ఇక కేంద్రప్రభుత్వం మొన్న బుధవారం వరితోసహా పద్నాలుగు పంటలకు మద్దతు ధర ప్రకటించింది. ఇదిసాగులో పెరిగిన పెట్టుబడులకుఏమాత్రం అనుగుణంగా లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. వరి పంటకు కేవలం అరవైతొమ్మిది రూపాయలు పెంచారు. మిగిలిన పంటల విషయంలో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈమద్దతు ధర ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు ధర నిర్ణయించడంలోకీలక పాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా విధానాలు అమలులో ఉన్న లోపాలకారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఖర్చుపెరిగి, రాబడితగ్గి అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసినప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. •


## ఒక్క మాట

# ఉద్యమకారుల త్యాగాలు గుర్తించాలి

ప్రొ. ననుమాస స్వామి

పోరాటమే శ్వాసగా సాధించిన తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థుల బలిదానాల వల్ల, ఉద్యమకారుల త్యాగాల వల్ల ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం. 60 ఏళ్లుగా కంటున్న తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల 2014లో నెరవేరింది. 2025 జూన్ 2 నాడు యావత్ తెలంగాణ ప్రజలు రాష్ట్రావతరణ పండుగ జరుపు కొనే శుభ సమయమిది. ఇప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరకుండానే మిగిలి ఉన్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతీయులందరూ సంతోష పడ్డట్టుగానే తెలంగాణ ప్రజలు మా రాజ్యం మాకు వచ్చిందని సంతోష పడ్డారు. రాజకీయ పార్టీల పాలన ఎలా ఉన్నప్పటికీ దేశభక్తి ప్రధానంగా సాగినవిధంగానే స్వరాష్ట్రం లోనూ ప్రజలు సాగుతూ వచ్చారు. చూస్తుండగానే దశాబ్ద కాలం గడిచి పోయింది. తొలుత ఒక పార్టీ, మలిత ఒక పార్టీలకు తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమరుల త్యాగాలకు సరియైన న్యాయం జరగలేదు. ఉద్యమకారుల పెన్షన్లు, స్థలాలహామీలు అటకెక్కాయి. తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తి, చరిత్రకు అద్దం పట్టే స్మారక భవనం నిరుపయోగంగా ఉంది. 'నానాటికి తీసికట్టు నాగంబొట్టు' నానుడిని జ్ఞాపకం తెప్పిస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుమీద ఇచ్చిన భగవద్గీత లాంటి ఎన్నికల ప్రణాళికలో, తెలంగాణ ఏర్పడాలని సమైక్య రాష్ట్రంలో తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడిన యోధుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇస్తామని, ఇంటి స్థలం 250 గజాల ఇస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. పాలకులు ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారుచేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనేతీవ్రంగా అడ్డుకొన్నారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందే గ్రహించి రాష్ట్రగవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసం గించకుండానే ఆ వేదిక దిగిపోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ అదివారికి గౌరవ వేతనమని కోర్టుచెప్పిన విషయం విస్మరించొద్దు. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. వారి పెన్షన్ల కోసం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్య మంత్రికి లేఖలురాశారు. ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ ఆదేశాలతో ప్రిన్స్‌ఫల్ సెక్రటరీరెవిన్యూ శాఖ వారు పెన్షన్ పాలసీ రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలిందిగా రెవిన్యూ మంత్రికి రాశారు. ముఖ్యమంత్రి గుర్తింపు పొందిన తొలి ఉద్యమకారులకు 2025 జూన్ 2 నాడు తెలంగాణ 11వ అవతరణోత్సవాన్ని పురస్కరించుకొని పెన్షన్లని ప్రకటిస్తే ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. •

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవతరగతి పరీక్షల మూల్యాంకనంపొరపాట్లు చేసినందున అన్నమయ్య జిల్లాలో ఇద్దరు టీచర్లను, నెల్లూరు జిల్లాలో ఇద్దరు టీచర్లను విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లుతెలుస్తోంది. పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనంలో జరిగిన తప్పులను సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను బాధ్యులు చేసింది. వాస్తవానికి స్పాట్ వాల్యుయేషన్ నిబంధనలు పాటిస్తూ ఒకరోజులో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎన్నిపేపర్స్ ఒత్తిడిలేకుండా దిద్దగలడో పరిగణలోకి తీసుకోవాలి. కానీ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను శరవేగంగా విడుదలచేసేందుకు పరీక్షల మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెట్టడం జరుగుతోంది. నిబంధనల మేర మూల్యాంకనం జరపాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడిలేని మూల్యాంకనం ప్రతీ సంవత్సరం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### 'కోటా'లోనే ఎందుకు విద్యార్థుల ఆత్మహత్యలు?

**ప్రవేశపరీక్షల** శిక్షణకు కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలోని 'కోటా' నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతుండటం పై సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2023 సంవత్సరంలో నగరంలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయస్థాయిలో ఆందోళన రేకెత్తిస్తోంది. తక్షణమే కోటాలో ఆత్మహత్యలను నిరోధించడానికి వ్యవస్థాగత విద్యాసంస్కరణలు చేపట్టాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తక్షణ పటిష్ట చర్యలు చేపట్టి బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గురుకులాలలో ఇంటర్మీడియేట్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ గురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్ని కోర్సులు ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, సిజిసి, ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. హిస్టరీ, సివిక్స్, కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పోలికలు మంచిది కాదు

**ఇందిరాగాంధీ,** నరేంద్ర మోడీల మధ్య ఎవరు గొప్ప అనే సంవాదం ఈ మధ్యతరచుగా పేపర్లలో వ్యాసాలు, సభలలో ఉపన్యాసాలు దర్శన మిస్తున్నాయి. గతంలో జరిగిన ఐదు యుద్ధాల్లోనూ పాకిస్థాన్ భారత్‌చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అప్పటి ప్రధానులైన జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, వాజ్ పేయి, ఇప్పటి నరేంద్రమోడి ఆచి తూచి వ్యవహరించి భారత్‌కు విజయబాటలు వేసారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాప్రభుత్వమని దేశ విదేశీ నాయకులు కీర్తిస్తున్నారు. పాకిస్థాన్‌మీద చేసిన సర్జికల్‌స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌ల పర్యవసానంతో మోడీప్రతిష్ట ప్రపంచంలో పైస్థాయికి చేర్చింది. ఇద్దరిమధ్య పోలికలు తీసుకురావడం మంచిది కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిస్థితిని చక్కదిద్దాలి

హైడ్రా కొన్ని దూకుడుగా చేసినా కొన్ని కొన్ని సందర్భాలలో కొంచెం ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా చెరువులను ఆశాంతము ఆక్రమణ నిర్మితాలైన కళాశాలల విషయంలో ఎకనామిక్ ఇయర్స్ దృష్టిలో పెట్టుకొని సమయము ఇవ్వడము అభినందించవలిసిన విషయమే. అలాగేప్రభుత్వం ఫుటపత్‌లపై ఇష్టారాజ్యంగా షాపులు పెట్టి పాదచారులకు ఎంత ఇబ్బందికరమో, కార్లలో నిత్యంతిరిగే అధికారులకు తెలియదు. ట్రాఫిక్ పోలీసులు పాపం వింత చూసే మనుషుల్లాగే ఉంటున్నారు. లోకల్ ఇన్ఫ్లుయెన్స్‌కీ బై చెప్పి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ప్రమాదాలు తప్పవు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### విద్యుత్ ఛార్జీల వివరాలు

మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల బిల్లులో ప్రధానంగా వినియోగం అయిన యూనిట్ల ప్రకారం వినియోగ ఛార్జీ ఉంటుంది. దానిపై కస్టమర్ ఛార్జీ, పన్ను, సర్ఛర్జీ, వగైరా ఉండొచ్చు. ఇది కాక కోడ్‌లో ఉంటూ అదనంగా ఏమి ఊహించలేని ఛార్జీలు కలిపి బిల్లు చాలాఎక్కువగా ఉంటున్నది. కంప్యూటర్‌లో వివరం రానప్పుడు, దానిసూచీ బిల్లు వెనుక నోట్‌లో ఉంటే తెలుస్తుంది. కార్యాలయంలో అవి గతం వినియోగంపై ఛార్జీలు అని చెప్పన్నారు. కొన్ని బిల్లులు మెషిన్‌లోబిల్లు రాలేదని కన్స్యూమర్ ఎప్ ద్వారా చూసి కట్టమని చెప్తున్నారు. కనీసం యూనిట్ల సంఖ్య అయిన తెలియనప్పుడు అమౌంట్‌నీ ఎవరూ ఊహించలేరు. మరి బిల్లు సకాలంలో చెల్లించే ముందే నివృత్తి కావాలి.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పొగాకు ఉత్పత్తులను నిషేధించలేమా?

డి. మోహన రావు

రెండువేల ఇరవైఐదులో మనం నిలబడి ఉన్న ఈ తరుణంలో, మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన, నిశ్శబ్ద హంతకులలో పొగాకు వినియోగం ఒకటి. పొగాకు కోరల్లో చిక్కుకుని వేలాదిమంది మరణిస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్లతో, రకరకాల రుచులతో యువతను పొగాకు ఉత్పత్తులకు ఆకర్షించేటట్లు పరిశ్రమలు చేస్తున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను, మత్తెక్కించే మాయమాటలతో చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పొగాకు పరిశ్రమ మన భవిష్యత్తును, ముఖ్యంగా యువతను, ఎలా తమ వ్యూహాలతో వలలో వేసుకుంటుందో తెలియజేయాలి. రుచికరమైన ఫ్లేవర్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో పిల్లలను, యువతను ఎలా ఆకర్షిస్తున్నారో మనం తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టొబాకో ట్రెండ్స్ రిపోర్ట్ 2000-2030 (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 125 కోట్ల మందికి పైగా పొగాకును వినియోగిస్తున్నారు. ఇది ప్రతి ఐదుగురిలో ఒకరు పొగాకును వాడుతున్నారని స్పష్టం చేస్తోంది. 2000లో వయోజన జనాభాలో మూడింట ఒక వంతు పొగాకు వాడుతుండగా, 2022 నాటికి ఈ సంఖ్య ఐదింట ఒక వంతుకు తగ్గింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో పొగాకు వినియోగం వేగంగా తగ్గుతున్నప్పటికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధికంగా 26.5శాతం పొగాకు వినియోగదారులున్నారు. ఆ తర్వాత యూరోపియన్ ప్రాంతం (25.3శాతం)తో, 2030 నాటికి యూరోపియన్ ప్రాంతంలోనే అత్యధిక రేట్లు ఉంటాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా. 2025 నాటికి పొగాకు వినియోగంలో 30శాతం తగ్గింపు అనే ప్రపంచలక్ష్యాన్ని మనం చేరుకోలేదని, కేవలం 25శాతం తగ్గుదల మాత్రమే ఉంటుందని అంచనా. మరీ ఆందోళనకరమైన విషయమేమిటంటే యువతను ఎలావలలో వేసుకుంటున్నారు అనే పరిశోధన చేసింది. దీని ప్రకారం 3.9కోట్ల మంది 13నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. ఇది పరిశ్రమ ఆకర్షణీయమైన వ్యూహాలకు నిదర్శనం. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు పరిశ్రమ అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహాల వల ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. ఇందులో 70 లక్షల మందికి పైగా ప్రత్యక్ష పొగాకు వాడకం వల్ల, సుమారు 13 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురికావడం వల్ల మరణిస్తున్నారు. ఈ మరణాలలో 80 శాతం అల్ప, మధ్య ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఇది పేదరికం ఆరోగ్య అసమానతలకు అద్దం పడుతోంది. పొగత్రాగే వారికి దగ్గరగా ఉండేవారు పీల్చే





'సెకండ్ హ్యాండ్ పొగ' కూడా అంతే ప్రమాదకరం. దీని వలన ఏటా ప్రపంచవ్యాప్తంగా 13లక్షల మంది మరణిస్తున్నారు. ఈ సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురై ఏడాదికి అరవై ఐదు వేలమంది పిల్లలు మరణిస్తున్నారు, ఇది మన నిర్లక్ష్యానికి నిదర్శనం. నివేదికల ప్రకారం, 2025 నాటికి ఈ సంఖ్యలు పెద్దగా తగ్గలేదు, ఎందుకంటే బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడం ఇంకా కొనసాగుతోంది. అమాయ కులను విషపు కోరల్లోకి లాగుతోంది. దురదృష్టవశాత్తు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కాల రూపంలో పీల్చడం ద్వారా, అలాగే ఖైనీ, గుట్కా వంటి నమిలే పొగాకు రూపంలో వినియోగిస్తున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2024 సర్వే ప్రకారం, 10నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మందికి పైగా పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజూ దాదాపు 5500 మంది కొత్తగా ఈ వ్యసనంలోకి అడుగుపెడుతున్నారు. ప్రతి ఏటా సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి.ఎస్. (గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే) ఇండియా 2 (2016-17) ప్రకారం, 15 సంవత్సరాలు పైబడిన పెద్దలలో మొత్తం పొగాకు వినియోగం 28.6శాతం (2009-10 లో 34.6శాతం నుండి తగ్గుదల)పురుషులలో ఇది 42.4శాతం కాగా, మహిళలలో 14.2శాతం. ధూమపానం వలన పది లక్షల మంది, నమలడం, పీల్చడంవంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టోబాకో సర్వే 2024 ప్రకారం, సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయస్సు 11.5 సంవత్సరాలు కాగా, బీడీకి 10.5 సంవత్సరాలు, పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరాలుగా ఉంది. ఈగణాంకాలు పరిశ్రమ వ్యూహాలు ఎంతగా పని చేస్తున్నాయో, మన భవిష్యత్తును ఎలా ప్రశ్నార్థకం చేస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6శాతం మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. పొగాకు వినియోగం పల్లెలలో కంటే పట్టణాలలో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4శాతం, బస్సులు, రైళ్లలో 13.3శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి పీల్చేహక్కు ఉంది. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యక్తి ఆయుః ప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే క్యాన్సర్ మరణాలలో 25శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. క్యాన్సర్, క్షయ, ఆస్తమా, సిఓపిడి వంటి శ్వాసకోశ వ్యాధు లతో పాటు గుండెవ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తో సహా మధు మేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. దీనిలో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు, నోటి నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల క్యాన్సర్లు, ల్యూకోప్లాకియా లాంటి వ్యాధులు వస్తాయి. పొగాకు వినియోగం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై గణనీయమైన భారాన్ని మోపుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఉత్పాదకత కోల్పో వడం వల్ల ఏటా సుమారు 1.4 ట్రిలియన్ల నష్టం అంచనా వేయబడింది. •



# ఏపి ఎడ్ సెట్‌కి అనూహ్య స్పందన

**-నేటి నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ కు అవకాశం**
**-జూన్ 5న పరీక్ష**
**-ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య ఏవివిఎస్ స్వామి**

**ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్ర ఉన్నత విద్యామండలి సౌజన్యం తో,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏపి ఎడ్ సెట్-2025కి అనూహ్య స్పందన లభించినట్లు ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య ఏవివిఎస్ స్వామి తెలిపారు.గతంతో పోల్చుకుంటే సుమారుగా 65శాతం మంది అభ్యర్థులు అదనంగా దరఖాస్తు చేసుకున్నారన్నారు.గత ఏడాది 2024లో జరిగిన ఎడ్‌సెట్ తో పోల్చుకుంటే ఈ సంవత్సరం సుమారు 7వేల దరఖాస్తులు అదనంగా వచ్చాయని ఆయన వెల్లడించారు.ఈ ఏడాది 17,791దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

**జూన్ 5న ఏపి ఎడ్ సెట్**

వచ్చేనెల 5వ తేదిన జరగనున్న పరీక్షల నిర్వహణకోసం రాష్ట్రవ్యాప్తంగా 87ఆన్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.నేటి నుంచి హాల్ టిక్కెట్లు పొందవచ్చని వివరించారు.అదేవిధంగా రూ.10వేలు అపరాధ రుసుముతో జూన్ 3వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్వామి చెప్పారు.

# పల్నాడు జిల్లాలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కొరకు

## మహా అభియాన్ పథకం : పల్నాడుజిల్లా కలెక్టర్

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కొరకు భారత ప్రభుత్వం మహా అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, కారంపూడి, బొల్లాపల్లి, రెంటచింతలలో మొదటివిడతగా 51 చెంచు గూడాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తొమ్మిది శాఖల అధికారులు కృషి చేస్తారన్నారు. గృహ కల్పన, రోడ్డు మార్గం, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, గ్యాస్ కనెక్షన్లు, మొబైల్ మెడికల్ యూనిట్స్ ఏర్పాటు, అంగన్‌వాడీ సెంటర్లను చెంచు గూడాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో 31 చెంచు గూడాలలో సదుపాయాలను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తామన్నారు. దర్తిఅభ జనజాతీయ గ్రామ ఉత్కర్షఅభియాన్ పథకం ద్వారా మాచర్ల మండలం నాగులవరం పంచాయితీ పరిధిలో - 5, దుర్గి మండలం నిదానంపాడు పంచాయితీ పరిధిలో-3, దాచేపల్లి మండలంలో భట్రు పాలెం పంచాయితీ, అచ్చంపేట మండలంలో -5, బొల్లాపల్లి మండలంలో-3 మొత్తం 17 హ్యాబిటేషన్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే 25 స్కీములపై అవగాహన కల్పించడం జరుగుతుందని, జూన్ 15 నుండి 30వతేదీ వరకు ఎంపిడివోల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు.



# పారిశుద్ధ్య పనులపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : నగరు కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, మే30, ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ ల వారీగా చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ద్వారా వార్డ్ లలో పారిశుధ్యంలో సమూల మార్పు



ఉండాలని, నోడల్ అధికారులు ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ కెవిపి కాలనీ, భాను ప్రసాద్ కాలనీ, శశాంక్ గోయల్ కాలనీల్లో స్పెషల్ శానిటేషన్ పనులు, వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలు, నల్లపాడులోని పలు ప్రాంతాల్లో పర్యటించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వార్డ్‌ల వారీగా రెగ్యులర్‌గా పని చేసే కార్మికులు కాకుండా అదనంగా కార్మికులు, వాహనాలను కేటాయించామన్నారు. స్పెషల్ శానిటేషన్ ద్వారా ఆయా వార్డ్ లలో ప్రజలు సంతృప్తి చెందేలా పనులు జరిగేలా నోడల్ అధికారులు, ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా కాల్వలలో పూడికతీత, డంపింగ్ పాయింట్స్, ఖాళీ స్థలాలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం నల్లపాడు హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు. నల్లపాడు మెయిన్ రోడ్ నందు రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్ లో డ్రైన్ నిర్మాణ పనులు నిలిచి పోవడం గమనించి, అధికారులను అడిగి తెలుసుకొని, వెంటనే పనులను ప్రారభించాలని, వర్షాలు ఎక్కువగా ఉంటే సమస్య వస్తుందని అధికారులను ఆదేశించారు. వెంగళాయపాలెంలోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని, తక్షణం వీధి దీపాలు ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని డిఈఈని, డ్రైన్లను శుభ్రం చేయాలని, ఖాళీ స్థలాల్లో జంగిల్ క్లియర్ చేయించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

## ప్రాణాంతకంగా మారిన

# హైడాటిడ్ వ్యాధి

**-అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌తో కాపాడిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు**

**-ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితవైద్యం**

**గుంటూరుతూర్పు,మే30,ప్రభాతవార్త:** ఒంగోలుకి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తీవ్రమైన కడుపు నొప్పితో గత 2నెలలుగా ఇబ్బంది పడుతున్నారు. ఒక రోజు కడుపు నొప్పితో పాటు కామెర్లు మరి తీవ్రమైన చలితో కూడిన జ్వరం రావడం వలన ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళారు.అక్కడ డాక్టర్లు పరీక్షించి పెద్ద



సమస్యఉంది అని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచారు.గుంటూరు ప్రభత్వఆసుపత్రికి మంగళవారం రోజు 19నెంబరు ఓపికి రావడంతో ప్రొఫెసర్ డాక్టర్ కిరణకుమార్ పరిశీలించి వెంటనే అడ్మిట్ చేసుకొని కొన్ని పరీక్షలు చేయించాక హైడాటిడ్ (కాలేయంలోసీటి బుడ్డ)వ్యాధి అని నిర్ధారణ చేసారు.సాధారణంగా ఈ వ్యాధి కుక్కల వలన కలుషితమైన నీరు తాగడం లేదా సరిగా ఉడికించని మాంసం తినడం వలన వస్తూ ఉంటుంది.ఈ వ్యక్తికి సాధారణ వ్యాధి లక్షణాలుతో పాటు ఇతర అవయవాలకి విస్తరించడం వలన కామెర్లు మరియు జ్వరము వస్తున్నాయి.నిర్ధారణ అయ్యాక తప్పని సరిగా ఆపరేషన్ చెయ్యాల్సి వస్తుందని పేషెంట్‌కి వివరించారు. కానీ అంత పెద్ద ఆపరేషన్ చేయుటకు పేషెంట్ సాధారణ స్థితి సరిగా లేదు,రక్త హీనత మరియు ఊపిరితిత్తుల సమస్యలు కూడా వుండటం వలన 2ప్యాకెట్ల రక్తం ఎక్కించి శ్వాస సమస్య తగ్గిన తరువాత మత్తు డాక్టర్ల సహకారంతో వై కిరణ్ చాలా చాకచక్యంగా నూతన పద్ధతిలో సుమారు 10లక్షల రూపాయల ఆపరేషన్‌ను చాలా తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశారు.ఆపరేషన్ తరువాత పేషెంట్‌ను సుమారు 30రోజుల పాటు ఆసుపత్రిలో డాక్టర్ కిరణ్ మరియు వారి బృందం నిరంతరం పరివేకిస్తూ ఈ రోజు పేషెంట్‌ను పూర్తి ఆరోగ్యంతో ఇంటికి పంపిస్తున్నారు.గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ గారి సహకారంతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. సూపర్నెంట్ పేషెంట్‌కి మరియు సర్జరీ డాక్టర్ బృందం ప్రొఫెసర్ డాక్టర్ కిరణ కుమార్,డాక్టర్ నాగ సంతోష్ కుమార్,డాక్టర్ సాదిక్‌భాష, డాక్టర్ వేణు గోపాల్,డాక్టర్ మేఘన,డాక్టర్ అవిన్,డాక్టర్ హరి,మత్తు డాక్టర్ల విభాగం,డాక్టర్ పోలయ్య,డాక్టర్ శాంసన్,డాక్టర్ శ్వేత,డాక్టర్ ప్రసాద్,డాక్టర్ హనుమంత్‌రావు,నర్సింగ్ సిబ్బంది ,రాజ్యలక్ష్మి ,స్రవంతి, అనితా, ఉష, నందకు అభినందనలు తెలిపారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,మే30,ప్రభాతవార్త:** బాపట్ల ను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ మాసమును చైల్డ్ డ్రైవ్ మాసంగా ఎన్ సి పీసీఆర్ సూచనల మేరకు నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, 2009వ సంవత్సరంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ విద్యాభ్యాసం చేయాలని పార్లమెంటులో సవరణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2016 సంవత్సరంలో చైల్డ్ లేబర్ రెగ్యులరైజేషన్ అండ్ ప్రొహిబిషన్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రకారంగా 14 సంవత్సరాలలోపు పిల్లలు కార్మికులు గా పని చేయకూడదని ఆయన తెలిపారు. 2002 సంవత్సరం నుండి జిల్లాలో డిటిఎఫ్ ఏర్పాటు చేసి ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తూ చైల్డ్ లేబర్ ను తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో గ్రానైట్ క్వారీలు, ఇసుక రీచ్ లు, ఫ్యాక్టరీలు,



హేచరీస్, జీడిపప్పు, చేపలు, రొయ్యలు ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద, హోటల్లు, షాపులు, రిసార్టు లలో తనిఖీ చేయాలని ఆయన అన్నారు. అక్కడ పనిచేసే 14 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పనిలో పెట్టిన వ్యక్తుల యొక్క వివరాలు తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. ఆ పిల్లలను రియాబిటేషన్ సెంటర్ లకు తీసుకువచ్చి వారికి రక్షణ కల్పిస్తూ, పాఠశాలలో జేర్చాలని ఆయన అధికారులకు, డిటిఎఫ్ సభ్యులకు సూచించారు. బాల కార్మికుల చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీల ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన తెలిపారు. వివరాలు తెలిపిన వారి సమాచారమును గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లను జిల్లా అధికారుల గ్రూపులో ఉంచాలని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించిన యెడల డి. టి. ఎఫ్ సభ్యులకు తెలియజేసి బాల కార్మికులను సంరక్షించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, పిల్లల సంరక్షణాధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నా

# క్రీడల ద్వారా శారీరక,మానశిక ధృఢత్వం

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు కార్పొరేషన్, మే30, ప్రభాతవార్త:** క్రీడల ద్వారా శారీరక మానశిక ధృఢత్వం అందుతుందని, తల్లి దండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని



నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ నందు యడ్ల రాజ్యలక్ష్మి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ఫర్ మెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని, అటువంటి వారికి క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా తల్లి దండ్రులు కృషి చేయాలన్నారు. క్రీడలు మానశిక స్తైర్యాన్ని అందిస్తాయని, భవిష్యత్ లో విద్యార్థులు ఉన్నతంగా ధైర్యంగా నిలబడటానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. పాటిబండ్ల సీతా రామయ్య స్కూల్ క్రీడలకు ప్రాధ్యతనిస్తుందన్నారు. యడ్ల రాజ్యలక్ష్మి గారు హిందూ కాలేజీ లో పీ.ఈ.టి గా చేశారని, ఆమె జ్ఞాపకార్థం ఆమె స్టూడెంట్స్ మరియు కుటుంబ సభ్యులు ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రాజ్యలక్ష్మి పి.ఈ.టీ గా ఉన్న టైం లో విద్యార్థులలో ఉన్న క్రీడాసక్తి గుర్తించి వారికి క్రీడలలో శిక్షణ ఇచ్చేవారన్నారు. ఈ క్రీడలు మే 30 నుండి జూన్ 1 వ తేదీ వరకు జరుగుతాయని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని కనబరచాలని క్రీడల యందు విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ పాటిబండ్ల విష్ణువర్ధన్, నగర పాలక సంస్థ యస్.ఈ నాగమల్లెస్వరరావు, రాహుల్ చౌదరి, రత్న దివ్యాస్, గింజుపల్లి ప్రసాద రావు, హెచ్ ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్, నారాయణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆసియా క్రీడల్లో రన్నర్ రజతకు స్వర్ణం

## 400 మీటర్ల రిలే పరుగులో సత్తా

**మంగళగిరి, మే 30, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ క్రీడాకారిణి కుంజా రజిత ప్రతిష్టాత్మక ఆసియా క్రీడల్లో మరో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాలోని గూమి నగరంలో గురువారం జరిగిన 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ తరపున 400 మీటర్ల రిలే పరుగు జట్టులో పాల్గొన్న రజిత అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచింది. ఫలితంగా భారత్ రిలే పరుగు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయి భారత్ మహిళా రన్నర్లు జిస్నా మ్యాథ్యూ, రూప చౌదరి మరియు సుభ వెంకటేషనులతో కూడిన 400 మీటర్ల రిలే పరుగు జట్టులో రజిత కూడా పాల్గొంది. ఈ జట్టు 3.34 సెకన్ల వ్యవధిలో నిర్ణీత దూరాన్ని చేరుకొని ఫైనల్స్ లో వియత్నాం శ్రీలంక జట్లను అధిగమించింది. 2013





తర్వాత తిరిగి ఈ ఈవెంట్లో స్వర్ణ పతకం సాధించడం విశేషం. ఈ సందర్భంగా రజితను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ అభినందించారు. అంతర్జాతీయ క్రీడల్లో రజిత చూపిన ప్రతిభ దేశ ప్రతిష్టని కాకుండా యూనివర్సిటీ కీర్తిని మరింత ఇనుమడింప చేసిందని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. రజితలోని కృషి పట్టుదల అంకితభావం ఆమెను విజయతీరాలకు చేర్చాయని ప్రో వైస్ ఛాన్సర్ డాక్టర్ సతీష్ కుమార్ ప్రశంసించారు. స్పోర్ట్స్ డైరెక్టర్స్ అనూప్ సింగ్ సూర్యవంశ, సుస్మితా సింగ్, శ్రీపతి లతో పాటు పలువురు యూనివర్సిటీ ప్రముఖులు రజితకు శుభాకాంక్షలు తెలిపారు.

# నూజెండ్ల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## -పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ, డిసిసిబి ఛైర్మన్ మక్కెన

**నూజెండ్ల,మే30,ప్రభాతవార్త:** గత వైకాపా పాలనలో అవినీతి,అక్రమాలు రాజ్యమేలాయని గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



అన్నారు. నూజెండ్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. రూ. 1.85 కోట్లతో నూజెండ్ల కేజీబీవీ నందు అదనపు వసతి గృహం గదుల నిర్మాణానికి జీ.వీ, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ నందు రూ. 15లక్షలతో లే అవుట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. గత వైకాపా పాలన వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని తద్వారా పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి లోకేష్ విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల శాతం పెరగనుందని తెలిపారు. జరగనున్న డిఎస్సీ పరీక్షల ద్వారా పాఠశాలల్లో ఖాళీ టీచర్ల పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. పేదలు నివాసం ఉండే కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని జీ.వీ పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో ప్రజలకు జరిగిన మంచి ఏమీ లేదన్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు నడిచాయని అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రజలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, జీ.వీ, మక్కెన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మే 30ప్రభాతవార్త :** పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం పర్యటించారు. కడపలో మూడు రోజుల పాటు జరిగిన మహానాడును పూర్తి చేసుకొని వచ్చిన వెంటనే ఆయన పట్టణంలో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, ఎంఈ కనకారావులతో కలిసి వివిధ వార్డుల్లో జరుగుతున్నటువంటి ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. స్థానికులు ప్రకాష్‌నగర్‌లోని సిబిఐటి స్కూల్ బజారు వీధిలో సి.సి.రోడ్డు లేకపోవడం వలన రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు. అదే విధంగా 1,2,24,34 వార్డులలో శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



అరవింద్‌బాబు ఆయా పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులతో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా అవకాశం కల్పించాలి

## -విజయవాడ మునిసిపల్ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,మే 30,ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతూ ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం సెంట్రల్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అయిన ఆయన ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సెంట్రల్ నియోజక వర్గం రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేయడానికి ప్రతి ఏఈఆర్ఓ తన పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లో ఉన్న కాలేజీలో ఒక ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 18 సంవత్సరాలు నిండిన ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియను చేయాలని అధికారులను ఆదేశించారు. నమోదైన ప్రతి ఒక్కరికి పివిసి ఓటర్ కార్డు వారిరి అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో కూడ ఒక ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరంతరం ఓటరు నమోదు ప్రక్రియను సెంట్రల్ నియోజక వర్గ ప్రజలకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక కుటుంబంలో ఉన్న ఓటర్లందరికి ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు వేసే అవకాశం వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవిఆర్‌వోల పర్యవేక్షణలో ప్రతి బిఎల్ఓ ప్రతి వీధిలో ఉన్న డోర్ నెంబర్లలో ఉన్న ప్రజలను పూర్తిగా సర్వే చేసి వారికి ఉన్న



పోలింగ్ కేంద్రాలు కూడ ఒకే చోట ఉన్నాయి లేదా వంటి విషయాలపై నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏఈఆర్ఓ,బిఎల్ఓలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిథులు నరహరిశెట్టి నర్సింహారావు(ఐఎన్‌సి),ఎన్.వీరభద్రరావు(సిపిఐ), ఎం.బాబూరావు(సిపిఐ-ఎం),తరుణ్ కాకాని(బిజెపి) ,ఎన్.సాంబశివరావు(టిడిపి),జి.సుందరపాల్(వైఎస్ ఆర్‌సిపి),ఏఈఆర్ఓలు,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,జోనల్ కమీషనర్ ప్రభుదాస్ ,పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి,అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు,సెంట్రల్ తహసీల్దార్ ఎం.వెంకట్రామయ్య,నార్త్ తహసీల్దార్ ఎం.సూర్యారావు,సెంట్రల్ డిప్యూటీ తహసీల్దార్ టి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# జూన్ 4న వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలి

## వైకాపా జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి అంబటి రాంబాబు

**మంగళగిరి, మే 30, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వెన్నుపోటు దినం పై



నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో వెన్నుపోటు దినంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గుంటూరు పార్లమెంటరీ పరిశీలకులు పోతిన మహేష్, స్టేట్ పార్టీ కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, ఆప్కో మాజీ ఛైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొని వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగబోవు వెన్నుపోటు దినం రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమం 175 జిల్లాలలో నిర్వహించనున్నారు. ప్రతి కార్యకర్త ఈ వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేయాలని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిన విధానంపై ఈ వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని.ఈ కార్యక్రమానికి గ్రామాల మండలాల నుండి ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకులు సూపర్ సిక్స్ అనే పేరుతో ప్రజలను ఏ విధంగా మోసం చేశారు జనాలకి ఇప్పటికే అర్థమైందని. వారికి బుద్ధి చెప్పే విధంగా ఈ వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ప్రజలందరూ ఈ వెన్నుపోటు కార్యక్రమంలో పాల్గొనాలని గుంటూరు జిల్లా లోని ఏడు నియోజకవర్గాల్లో నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గాల్లో ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిపోయిన శివ గోపయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చుల రత్నకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులముడి డేవిడ్ రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దామర్ల కుబేర స్వామి, జిల్లా ఆక్టివిట్ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, నియోజవర్గ ప్రతినిధి కసినేడు బాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**తిరువూరు, మే 30, ప్రభాతవార్త :** తిరువూరు టౌన్‌లోని విత్తన షాపులను సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెనడి మండల వ్యవసాయ అధికారి పి.పద్మ తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్ బిల్లు పుస్తకాలు వెరిఫై చేసి ప్రతిరోజు స్టాక్ రిజిష్టర్, స్టాక్‌బోర్డులో విత్తన నిల్వ అమ్మకపు ధర అప్‌డేట్ చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లుపై తప్పనిసరిగా పంటపేరు, రకం విత్తన తరగతి లాట్



నెంబర్ అమ్మకపు ధర వివరాలు నమోదు చేసి రైతు సంతకం చేయించుకుని ఇవ్వావలన్నారు. గరిష్ట చిల్లర ధరకు మించి విక్రయాలు జరిపినట్లయితే సదరు డీలర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులందరూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని మాత్రమే కొనుగోలు చేయాలని, అలాగే బిల్లును సీజన్ పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి అని తెలియచేశారు.

# మహానాడులో అభివృద్ధికి శాసనం లిఖించారు

-ఆరు శాసనాలు ద్వారా రాష్ట్ర ప్రగతికి బాటలు.
-మహానాడు చరిత్రలోనే సువర్ణ లికితం.
-ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుట్టించాం.
-మహానాడుకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు.
-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్.

**గుంటూరుతూర్పు,మే30,ప్రభాతవార్త:** నిన్నటికి రేపటికి వారధిగా మహానాడు నిలిచిందని, దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నసీర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ప్రజా మార్పునకు



అనుగుణంగా పని చేస్తోందని తెలిపారు. ఇలాంటి చారిత్రాత్మకమైన కార్యక్రమంలో ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతనతేజం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలే తెలుగుదేశం పార్టీ విధానాలుగా ప్రజాక్షేత్రంలో వెళుతున్నామన్నారు. యువకుల సమ్మేళనం సీనియర్ల సూచనలతో పార్టీ అజేయశక్తిగా ఎదిగిందన్నారు. మెడపై కత్తి పెట్టి జై జగన్ అనమంటే జై చంద్రబాబు అని నినదించిన చంద్రయ్య లాంటి కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు.ప్రధానంగా నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజా మార్పునకు శాసనం తీసుకొస్తే నేడు ఆరు శాసనాలు ద్వారా యువ నాయకులు నారా లోకేష్ అభివృద్ధికి శాసనం లిఖించేశారని నసీర్ తెలిపారు. ఈ శాసనాల ద్వారా యువతకు గొప్ప భవిత రానుందని పేర్కొన్నారు. మహానాడుకు పోటెత్తిన పసుపు వర్ణాన్ని చూస్తే ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుట్టిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి తెలుగుదేశం క్యాడర్లో ఉత్సాహం నింపారని పేర్కొన్నారు. సహకరిస్తే పాదయాత్ర లేకపోతే దండయాత్ర అంటూ పార్టీని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తున్నారని వివరించారు. ఇలాంటి నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి మరింత ముందుకి వెళుతుందని చెప్పారు. తెలుగుదేశం స్త్రీ శక్తిని ప్రోత్సహించడంలో ముందుందని ఆయన గుర్తు చేశారు. చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించారని తెలిపారు. కడపలో నిర్వహించిన మహానాడుకు గుంటూరు నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మహానాడు ఉత్సాహంతో గుంటూరు తూర్పు నియోజకవర్గం లో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.

## వైకాపా పల్నాడు జిల్లా కమిటిలో నియమితులైన నియోజకవర్గ నాయకులను సత్కరించిన మాజీమంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** వైసిపి పల్నాడు జిల్లా కమిటిలో చిలకలూరిపేటకు చెందిన ఆరుగురు నాయకులకు వివిధ పదవులు దక్కాయి. వారిలో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మద్దూరి కోటిరెడ్డి, వలేటి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధిగా



నియమితులైన ఉడతా వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఐటి విభాగ రీజినల్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన పాలూరి అంజిరెడ్డి శుక్రవారం మాజీమంత్రి విడదల రజినిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించినందుకు గాను మాజీమంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వైసిపిని నమ్ముకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రోబోయే రోజులలో అందరం కష్టపడి పనిచేసిన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పంపిణీకి సిద్ధమైన పాఠ్య పుస్తకాలు

**యడ్లపాడు, మే 30, ప్రభాతవార్త :** పాఠశాలలు పున:ప్రారంభం అవ్వగానే విద్యార్థులకు పంపిణీకి పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని ఎమ్ఈవో టూ అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకంలో భాగంగా 2025/26 విద్యా సంవత్సరాలకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం అందజేసిందన్నారు. ప్రస్తుతం సుమారు 4వేల మంది వరకు



విద్యార్థులు ఉన్నారని, పాఠశాలలు పున:ప్రారంభ మైతే మరలా విద్యార్థులు చేరేవారు ఉంటారని, వారి లెక్క పూర్తిగా వచ్చిన తదుపరి మరలా తెప్పించటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు టెక్ట్స్ బుక్సు 18వేల వరకు వచ్చాయని, నోట్ బుక్సు 22వేల వరకు, చిన్న సైజు బ్యాగ్గులు 658, మీడియం సైజు 998, పెద్దసైజు 1970, బెల్టులు 2843, చిన్నతరగతుల విద్యార్థులకు అక్స్ ఫడ్ డిక్షనరీలు 328, బిట్టోరియల్ డిక్షనరీస్ 291వరకు వచ్చాయని, ఇంకా దుస్తులు, షూష్ రావల్సి ఉందని, దుస్తులు సైజులు తీసుకున్న తదుపరే ఎన్ని రావాలి అనే విషయం తెలుస్తుందన్నారు. పాఠశాలలు తెరవంగానే పాఠ్యపుస్తకాలు అందజేయటం జరుగుతుందన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఇన్నర్ వీల్ క్లబ్ రూ10.20లక్షల ఆర్థికసహాయం అందజేత

**యడ్లపాడు, మే 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామ సమీపంలో ఉన్న రవిశంకర్ అశ్రమ పాఠశాల అభివృద్ధికి ఇన్నర్ వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట అధ్వర్యంలో శుక్రవారం 10.20లక్షల అర్దిక సహాయ చెక్కును




అందజేసారు. సమావేశంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ క్లబ్ అధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాల్లో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత విద్య, సౌకర్యాలను అందించడంలో ఇన్నర్‌వీల్ తొలిప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మద్ది లక్ష్మయ్య గ్రూప్ కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వరరావు లలితమ్మ దంపతుల అర్దిక సహకారంతో క్లబ్ అందజేసినట్లు తెలిపారు. ఈ నిధులతో అశ్రమ పాఠశాలలో మూడు బ్లాక్‌ల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పుస్తకాలు, తాగునీటి సౌకర్యాలు ఇతరత్రా సమకూర్చనున్నట్లు తెలిపారు. క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ ప్రేమలత మాట్లాడుతూ అధ్యాత్మిక గురూజీ రవిశంకర్ అధ్వర్యంలో కొండవీడు కొండల నడుమ పచ్చని ప్రకృతితో అనాధ విద్యార్థుల కోసం అశ్రమ పాఠశాల నిర్వహించడం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇక్కడ 108మంది పిల్లలకు మానవత విలువలతో ఉచిత విద్యను అందిస్తూన్నారన్నారు. క్లబ్ ఇంతటి భారీ విరాళాన్ని సేకరించి అందించడం అభినందనీయ మన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు విరాళం అందించిన క్లబ్ సభ్యులకు హెచ్ఎమ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దాత మద్ది లలిత, డాక్టర్ గట్టు రంగారావు, ఏసీ చైర్మన్ సభ్యులు కోలా విజయలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, సభ్యులు జాస్తి ప్రమీలా, కె భారతి, ఎం పద్మావతి, జి రత్నం, అశ్రమ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ, పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**పొన్నూరు, మే 30,ప్రభాతవార్త:** తెనాలి పట్టణంలో ముగ్గురు యువకులను పట్టపగలు, నడిరోడ్డుపై అమానుషంగా, బహిరంగంగా చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను, పోలీసుల చర్యలను సమర్ధించిన జిల్లా ఎస్పీపై వెంటనే



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే చట్టాన్ని పక్కన పెట్టి యువలకుపై ఉద్దేశపూర్వకంగా చిత్రహింసలకు గురి చేయడం క్షమించరాని నేరమన్నారు. చట్టాలను, రాజ్యాంగాన్ని తెలిసిన పోలీసులే వాటిని ఉల్లంఘించి యువకులపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. యువకులను నడిరోడ్డుపై పశువులను బాదినట్లుగా లాఠీలతో బాదడం అమానుషమైన సంఘటన అన్నారు. పోలీసుల దుశ్చర్యలను వివిధ మాద్యమాల ద్వారా చూసిన ప్రజలు ఎంతో కలత చెందారన్నారు. ప్రజాస్వామిక విలువలను, మానవ హక్కులను ఉల్లంఘిస్తూ ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్న పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విచారణ సమయంలో జిల్లా ఎస్పీ అధికార విధులు నిర్వహిస్తుంటే విచారణ పక్షపాత ధోరణిలో జరిగే అవకాశం ఉందన్నారు. విచారణ సజావుగా జరగాలంటే తక్షణమే ఎస్పీని ఇక్కడి నుండి మార్చాలని డిమాండ్ చేశారు. యువకులను నడిరోడ్డుపై చితకబాదిన తెనాలి సిఐలు రమేష్‌బాబు, రాములు నాయక్‌లను, వారికి సహకరించి పోలీసులను తక్షణమే విధుల నుంచి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా సుమోటోగా ఈ కేసును స్వీకరించి, న్యాయ విచారణ జరిపించాలని కూడా ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కూడా పోలీసులకు పలు సూచనలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు, మానవ హక్కుల వేదిక నాయకుడు జివిస్ రాయెల్, కెవిన్‌పిఎస్ నాయకుడు శ్రీనివాస్ తోడేటి, న్యాయవాది బేతాళ ప్రకాశరావు తదితరులున్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి!

**విజయపురిసౌత్, మే 30 ప్రభాతవార్త:** విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ సరోజిని తెలిపారు. తెలుగు -1, సంస్కృతం -1, మేథమేటిక్స్ -2, కెమిస్ట్రి -1, లైబ్రరీ సైన్స్-1, ఫిజికల్ డైరెక్టర్ -1 పోస్టులకు అర్హులైన



అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో 50 శాతం మార్కులు ఉండాలన్నారు. ఇంగ్లీషు మీడియంలో పాఠాలను బోధించగల సామర్థ్యం ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జూన్ 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావచ్చన్నారు.

## పేద మహిళలకు దుస్తులు పంపిణీ

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వేలూరు రోడ్‌లో 11వ వార్డు అధ్యక్ష,కార్యదర్శులు బెజ్జం రవి, పఠాన్ సుభాని ఆధ్వర్యంలో పేద మహిళలకు శుక్రవారం చీరెలు



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అక్కడి వారందరికి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బేరింగ్ మౌలాలి, దగ్గుమల్లి సాంబశివరావు, షేక్ అబ్దుల్ మజీద్, షేక్ అజారుద్దీన్, తుపాకుల అప్పారావు, తన్నీరు పుల్లారావు, పఠాన్ మౌలా, షేక్ రఫీ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామాలయ వార్షికోత్సవం

**పెదనందిపాడు మే 30,ప్రభాతవార్త:** పెదనందిపాడు శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలతో పాటు శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు. సందర్భంగా దాత వెలినేని మురళి సహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం మారుతి శేషసాయి. వేదాంతం ఆత్రేయులు శ్రీ కోదండ రామునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్త భజన సమాజముల వారు. శ్రీరామనామ సప్తాహము నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నూతి శ్రీనివాసరావు . వెలినేని కృష్ణారావుల నేతృత్వంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం

-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మే 30,ప్రభాతవార్త:** యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో జరుగుతున్న యోగా వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారని, ఒత్తిడి నుంచి బయట పడాలంటే



తప్పని సరిగా యోగాసనాలు వేయాల్సిందేన్నారు. ప్రతి నిత్యం ఒక గంటపాటు యోగా చేయడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. పూర్వ కాలం నుంచి ఎంతో మంది యోగాసనాలు వేయడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందడంతోపాటు ఎంతో జ్ఞానాన్ని, మేథాశక్తిని పొందగలిగారన్నారు. యోగాసనాలు ఎలా వేయాలో యోగా గురువుల వద్ద తర్ఫీదు పొందాలన్నారు. అనంతరం యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, షేక్ యాసిన్‌బాబా, నన్నపనేని బాలకృష్ణ, పలువురు మహిళలు పాల్గొనారు.

## ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో యోగా పోటీలు

**రాజుపాలెం, మే 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి గ్రామంలోని సచివాలయం నందు శుక్రవారం యోగా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్ర



మంలో విద్యార్థులు, ప్రజలచే యోగాసనాలు చేయించారు. యోగా చేయడం వలన కలిగే ఉపయోగాలను వక్తలు వివరించారు. అలాగే వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలను నిర్వ హిం చారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ శ్యాంప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ ఎం. స్వర్ణలత, సిబ్బంది, ఎస్.లక్ష్మీ నారాయణ, డి.వెంకటరమణ పాల్గొన్నారు.

## సత్తెనపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రశంసల జల్లు

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణసేన నగర సంకీర్తన బృందం ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరహరి నాగమల్లేశ్వరరావు హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్రకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సి.ఐ. నరహరి నాగమల్లేశ్వరరావు చూశారన్నారు. ఈ సందర్భంగా



ఆయనను శోభాయాత్ర కన్వీనర్ ఆనంద్, కొండలు, ఆర్.ఎస్.ఎస్.నాయకులు చిన్న సత్యనారాయణ, గోశాల అధ్యక్షులు కాశీమల్లేశ్వరరావు, నోముల వెంకటరమణలు అభినందించారు. సత్కార కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, నరసింహారావు పాల్గొన్నారు.

## మౌళిక వసతులు కల్పిస్తున్నాం గృహనిర్మాణాలు చేపట్టండి

-ఎంపీడీఓ విజయలక్ష్మి

**కొల్లిపర,మే 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ కాలనీల్లో అనేక మౌళిక వసతులు కల్పిస్తున్నామని..ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే గృహనిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.శుక్రవారం మండల స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్మించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలన్నారు.సమావేశంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,ఈవోపిఆర్‌డి భార్గవ్ తవితరులు పాల్గొన్నారు.



## పీడిత ప్రజల మహాశక్తి ఓంకార్

**రెంటచింతల, మే 30 ప్రభాతవార్త:** ఓంకార్ ఓ వ్యక్తి కాదని పీడిత ప్రజల మహాశక్తి అని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఎంసీపీఐ యూ)



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూమాటి శివయ్య అన్నారు. ఎంసీపీఐ వ్యవస్థాపకుడు శుక్రవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు యోధుడు ఎం ఓంకార్ శత జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పార్టీ జజెండా ఆవిష్కరించి ఓంకార్ సేవలను స్మరిస్తూ మాట్లాడారు. అసెంబ్లీ టైగర్‌గా వ్యవహరించే ఓంకార్ సామాజిక ఉద్యమ నేతగా రాణించారన్నారు. ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు, బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్యం పోరాటాలను కొనసాగించారని తెలిపారు. నిజాం, రజాకారు, భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం కొనసాగించి తద్వారా భూస్వాముల భూములను పేదలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. 1964లో మార్క్సిస్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుంచి పార్టీ వ్యవస్థాపక నేతగా అమరత్వం పొందే వరకు ఎంసీపీఐ యూ పార్టీ నిర్మాణంలో ఓంకార్ ప్రధాన భూమిక పోషించార న్నారు. 1972 నుంచి 1994 వరకువరుసగా అయిదుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన ఘనచరిత్రతో ఓంకార్ బడుగు, బలహీన, పీడిన ప్రజల గొంతుకై ప్రజలచే అసెంబ్లీ టైగర్‌గా గౌరవించబడ్డారన్నారు. 16 ఏళ్ల వయసులోనే నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఓంకార్ ప్రజా ఉద్యమాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో మాచర్ల, గురజాల డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, మహిళా నాయకులు చంద్రకళ, అంజమ్మ, జిల్లా సహాయ కార్యదరిశ తూమాటి మణికంఠేశ్వరరావు, స్థానిక మండల నాయకులు సుందర్‌రావు, మాచర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా పేదలకు అన్నదానం

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకం శుక్రవారం 696వ రోజుకు చేరినట్లు



ఫౌండర్ ట్రస్టీ తెలియజేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుర్రం కోటి వీరయ్య, గుర్రం పార్థసారధి, మిట్టపల్లి గీతాంజలిలు అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. రోజుకు 121 మందికి అన్నదానం చేస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు. వర్షం ఉన్నప్పటికీ నిరుపేదలు ఉండే కాలనీలలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్, ప్రకాష్, కొండబాబు, రాజు, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## ముఖ్య నాయకులతో డాక్టర్ గజ్జల సమావేశం

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకులతో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల




సుధీర్‌భార్గవ్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3న మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఉందన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రంలో చేర్చండి

-ఎంఈవో ఝాన్సీలత

**కొల్లిపర,మే 30 ప్రభాతవార్త:** తల్లి దండ్రులు ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకోవాలని ఎంఈవో ఝాన్సీలత అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు తదితర గ్రామాల్లో ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు కోసం విద్యాశాఖాధికారులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలను చేర్పించాలన్నారు.కార్యక్రమంలో సీఆర్పీలు పిడపర్తి రమేష్‌బాబు,మురళి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొల్లిపర,మే 30 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు గుదిబండివారి పాలెంలో శుక్రవారం శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పండితులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించటంతో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పసుపు,కుంకుమలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు కొల్లిపర కుటుంబరావు మాట్లాడుతూ దేవి ఖడ్గ మాల స్తోత్రం చదవటం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.సుఖశాంతులతో వర్ధిల్లుతారని,అమ్మవారి యొక్క శక్తిని మరియు రక్షణను పొందేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.ఈ మంత్రం చదివితే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని ఆనందం కలిగిస్తుందని ,అమ్మవారి అనుగ్రహం కూడా పొందవచ్చని భక్తులకు తెలియజేసారు.



## కనపర్రు గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన జి కామేశ్వరరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మర్రి రాజశేఖర్

**నాదెండ్ల,మే30,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలోని ఎస్‌సి కాలనీకి చెందిన గుడిపూడి కామేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి



కామేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు గ్రామ సర్పంచ్ పి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు యం వెంకటస్వామి, జి జయప్రకాష్, సాంబశివరావులు పాల్గొన్నారు.

## జూన్ 4 వరకు అమేజాన్ ఫ్యాషన్ వార్డ్‌రోబ్ రిఫ్రెష్ సేల్


**విజయవాడ, మే 30, ప్రభాతవార్త :** మే 30 నుండి జూన్ 4 వరకు వార్డ్‌రోబ్ రిఫ్రెష్ సేల్ నిర్వహిస్తున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఇప్పుడు 20 పైగా బ్రాండ్స్ నుండి కొత్త చేరికలతో, కార్టైన , గ్యాప్, వైల్డ్‌క్రాఫ్ట్ ఇంకా ఎన్నో బ్రాండ్స్ సహా తమ కలెక్షన్స్, ప్రత్యేకమైన కొత్త ప్రీమియం వేదికగా అందిస్తామన్నారు. అమెరికన్ క్లాసిక్‌బ్రాండ్ గ్యాప్‌ను కనీసం 30శాతం తగ్గింపుతో పొందవచ్చన్నారు.

## అమేజాన్ బజార్ ప్రయాణ అవసరాలతో స్మార్ట్ ట్రావెల్ ప్రారంభం

**విజయవాడ, మే 30, ప్రభాతవార్త :** స్మార్ట్‌ట్రావెల్ ప్రారంభం రు.150 వరకు క్యాష్‌బ్యాక్, సండే బజార్లో 80శాతం వరకు ఆదాలు, ఉచిత డెలివరి, ఐదురోజుల ఇబ్బందిలేని రిటర్న్సు అందుకోవాలని అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. తక్షణమే బీచ్‌లకు పరుగులు తీయడం నుండి ట్రెక్కింగ్ అవసరాలు, లీక్‌ప్రూఫ్ బాటిల్స్ తదితర తెలివైన ప్రయాణ వ్యూహాలు వరకు గొప్ప డీల్స్‌ను అందిస్తామన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ ఫూల్‌లో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను జూన్ 1 వ తేదీన



నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ వై.వి.సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. సీనియర్ వాటర్ పోలో రాష్ట్ర జట్టు ఎంపిక ఈ పోటీలలో జరుగుతుందన్నారు. స్విమ్మింగ్ పోటీలకు వివిధ జిల్లాల నుండి రాష్ట్రస్థాయి స్విమ్మర్స్ 150 మంది పాల్గొంటారని తెలియజేశారు. పోటీలను విజయవంతం చేసేందుకు స్విమ్మర్స్‌తో పాటు అధికారులు, పలువురు ప్రముఖులు తమవంతు సహకారం అందజేస్తున్నట్లు తెలియజేశారు.

## ఎండియు వాహనాలు అగ్రిమెంట్ వరకు కొనసాగించాలి

**పెదకూరపాడు, మే 30 ప్రభాతవార్త :** పెదకూరపాడు ఎండియు వాహనాలు అగ్రిమెంట్ వరకు కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగాన్ని తగ్గించడానికి అర్హులైన వారికి ఆరు సంవత్సరాల అగ్రిమెంట్ కాలంతో ఎండియు వాహనాల లబ్దిదారులకు మంజూరు చేసి ముగ్గురు డీలర్లు చేసే పంపిణీని వాహనం ద్వారా సుమారు 2000 కార్డులకు నిత్యావసర సరుకులు, పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలు చేయలేక ఎండియు వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎండియు వాహనాల రద్దును వెనక్కి తీసుకొని అగ్రిమెంట్ వరకు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కంచర్ల అచ్యుతరావు డిమాండ్ చేశారు.

# చెరువులను పూర్తిగా నింపి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే రెండు మంచినీటి చెరువులను సాగర్‌నీటితో పూర్తిగా నింపి ప్రజలకు నీటి



ఇబ్బందులు లేకుండా చూడాలని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. మంచినీటి చెరువులకు సాగర్‌జలాలు వస్తున్న తీరును, పంపింగ్ విధానాన్ని ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. సాగర్ జలాలను చెరువులు సంపూర్ణంగా నింపాలని, మోటార్లతో పంపింగ్ చేసి త్వరితగతిన చెరువులు నిండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ తరువాత ఆ నీటిని నిర్ణీత సమయానికి నిత్యం ప్రజలకు సక్రమంగా అందించాలని అన్నారు. గత ప్రభుత్వం పట్టణ ప్రజలకు సక్రమంగా త్రాగునీరు కూడా అందించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నిత్యం నీటి సరఫరా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే నైరుతీ ప్రభావంతో వర్షాలు ప్రారంభమై, పై ప్రాంతంనుంచి నాగార్జున సాగర్‌కు వరద వస్తుందని, త్వరలోనే సాగర్ ఆయకట్టు రైతులను సాగర్ నీరు కూడా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. తొలకరి వానలు మొదలవడంతో రైతులు సాగుపనులలో నిమగ్నమయ్యారని, ఖరీఫ్ కాలం దృష్ట్యా వ్యవసాయ అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. విత్తనాలు, ఎరువులు సరిపడినన్ని అందుబాటులో ఉంచడమే కాక, సకాలంలో రైతులకు అందించాల్సి న భాద్యత అధికారులదేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. విత్తన, ఎరువుల వ్యాపారం చేసేవారిపై పూర్తి నిఘా ఉంచాలని, నకిలివి అంటగట్టి రైతులను మోసం చేసేవారిని చట్టపరంగా శిక్షించాలని అధికారులను అదేశించారు. చెరువుల పరిశీలనకు వెళ్లిన వారిలో మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సి పల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, జంగా వినాయకరావు, జంగా సుజాత, తుపాకుల అప్పారావు తదితరులు ఉన్నారు.

# జగన్ సంకుచిత మనస్తత్వం వల్లే పేదలు గృహయోగానికి దూరమయ్యారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి అసూయ,దుగ్ధ ఇల్లులేని నిరుపేదలకు శాపంగా మారిందని, చంద్రబాబు 2014-19లో నిర్మించిన టిడ్కో ఇళ్లలో చిన్నచిన్న పనులు చేయించి పేదలకు ఇవ్వడానికి



వైసిపి ప్రభుత్వానికి మనసు రాలేదని, మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 52 ఎకరాలలో ఉన్న ఎన్‌టిఆర్ నగర్‌లోని టిడ్కో గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ లబ్దిదారులకు అందించాల్సి న సీలింగ్ ఫ్యాన్లు పంపిణీని ప్రత్తిపాటి ప్రారంభించి లబ్దిదారులకు అందచేశారు. వారితోమాట్లాడి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి హయంలో ఇళ్ల నిర్మాణం 80నుంచి 90శాతం వరకు గతంలో పూర్తి చేసినప్పటికి అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గృహాలలో మౌళిక వసతులు కల్పించకపోవడం వలనే లబ్దిదారులు వాటిలో ఉండే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అంతే కాకుండా వాటికి వైసిపి రంగులు వేయించి తానే నిర్మించినట్లు జగన్ గొప్పలు చెప్పుకున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు వైసిపి ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో వారు చేస్తున్న పనులు కూడా నిలిపివేశారని అన్నారు. జగన్ విపరీత మనస్తత్వానికి ఇది ఒక నిదర్శనమని, దానివల్ల ఎంతోమంది ఇళ్లలేని పేదలు నివాస యోగానికి దూరమై ఐదేళ్లు బాదలు పడ్డారని అన్నారు. గృహాలలో నివాసం ఉంటున్నవారు ప్రత్తిపాటికి తమ సమస్యలను తెలియచేశారు. వీధిదీపాలు వెలగటంలేదని, రోడ్లు మరమ్మత్తులు చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని చెప్పడంతో ప్రత్తిపాటి అధికారులతో ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ పతి శ్రీహరిబాబు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, జంగా సుజాత, జంగా వినాయకరావు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నారై సంస్థలో పనిచేసే ఉద్యోగుల భద్రత పై కట్టుబడి ఉన్నాం

**మంగళగిరి మే 29, ప్రభాతవార్త :** ఎన్నారై సంస్థలో పనిచేసే ఉద్యోగుల భద్రతకు మేనేజ్మెంట్ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు స్పష్టం చేశారు.ఎన్నారై జనరల్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న వెనిగండ్ల అమర్నాథ్ పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ వారి దర్శనానికి వెళ్తూ ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడ్డారు.దాదాపు మూడు నెలలు పాటు వైద్యం తీసుకొని తిరిగి సాధారణ స్థితికి వచ్చిన అమర్నాథ్ కష్టకాలంలో అండగా నిలిచి, నాణ్యమైన వైద్యాన్ని అందించిన ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు ని కుటుంబ సమేతంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ అమర్నాథ్ ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చిన డాక్టర్ అమిత్ డాక్టర్ ఆరిఫ్ మరియు టీమ్ వైద్యులను అభినందించారు. అమర్నాథ్ కి ఎన్నారై జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ అంతా సవ్యంగానే అందించామని అన్నారు . ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరిస్తే యాక్సిడెంట్ తీవ్రతను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వర రావు , మెడికల్ రికార్డ్ యూనిట్ విభాగాధిపతి వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# ఏపి కాన్ఫిడిరేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్ట్స్‌రాష్ట్ర నూతన కార్యవర్గం

**నరసరావుపేట, మే 30,ప్రభాతవార్త :** ఏపి కాన్ఫిడిరేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్ట్స్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. వివరాలను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్మసాని కమలాకరరెడ్డి తెలియజేశారు. అసోసియేషన్ గౌరవ ఛైర్మన్‌గా వేల్పుల




రాము, ఛైర్మన్‌గా ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎన్.సుందర్‌రాజు, జనరల్ సెక్రటరీగా ఎన్.ఎన్.వి.ఎస్.ఎస్.మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.సతీష్‌కుమార్, కోశాధికారిగా సంపత్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా రవికాంత్, గోపినాథ్, చిక్కాల వెంకట్, ఏ.ఆర్.చంద్రకుమార్, ఎస్.చిన్నరంగస్వామి, పి.రామ్మోహన్, టి.ఎం.శ్రీనివాసరావు, డి.రమేష్‌వర్మ, ఎస్.వి.సుబ్బరాయుడు, కె.రఘునాధ్‌లతో పాటు జోనల్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. సమావేశంలో ముందుగా సభ్యులుగా కృష్ణంశెట్టి భగవాన్‌లకు, యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన మురళీనాయక్‌లకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినిధ్యం కలిగిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరి ఆకాంక్షల మేరకు నూతన సంస్థ ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం జరుగుతుందన్నారు. సభ్యుల నైపుణ్యాల అభివృద్ధి కోసం టెక్నికల్ సెమినార్‌లు నిర్వహించాలని చేసిన తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి తెలియజేశారు.

# రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహశీల్దారు

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని గ్రామాల్లోని రేషన్ షాపులను తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. నిల్వ ఉన్న స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తూకం, కాటాలు సరిగా ఉన్నాయో, లేవో



పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి ప్రజలందరికీ రేషన్ బియ్యం, సరకులను రేషన్ దుకాణాల ద్వారానే సరఫరా జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి షాపుల వద్ద సరకులు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లబ్ధిదారులకు రేషన్ సరకులు అందలా చూస్తామని ఆయన అన్నారు.

# ఘనంగా ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ సదస్సు





**గుంటూరు విద్య,మే 30,ప్రభాతవార్త :** ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ సదస్సు విజయవాడ హనుమాన్ పేటలోని మారుతీ ఫంక్షన్‌హాల్లో శుక్రవారం ఘనంగా జరిగినట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ తెలిపారు.సమావేశానికి పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ గోపినాథ్,కర్ణాటక స్టేట్ కోఆర్డినేటర్ ఎం.మునెప్ప, కర్నాటక స్టేట్ అధ్యక్షులు ఆర్.మునెప్పలు ముఖ్యఅతిధులుగా విచ్చేశారని ఆయన పేర్కొన్నారు.పార్టీ పెట్టడానికి కారణం మాయావతి, కాన్షీరామ్‌ల ఆశయాన్ని బతికించడం కోసం అని సెంట్రల్ కోఆర్డినేటర్ నాయకులు పేర్కొన్నారు .దీనిలో భాగంగా ఏపిలో కూడా ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఆలిండియా బహుజన సమాజ్‌పార్టీ అంబేడ్కర్ కాన్షిరామ్ సిద్ధాంతాల కోసం బహుజనుల కోసం పనిచేస్తుందని సెంట్రల్ కోఆర్డినేటర్ నాయకులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి మాజీ డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ జె.పూర్ణచంద్రరావుని సెంట్రల్ కోఆర్డినేటర్‌గా ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్‌గా బక్క పరంజ్యోతిని, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా లక్కే రాజారావును నియమించడం జరిగిందని సెంట్రల్ కోఆర్డినేటర్ నాయకులు పేర్కొన్నారు.ఈ ముగ్గురు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో పార్టీ స్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకొని 2029ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తారని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన పూర్ణచంద్రరావును, బక్క పరంజ్యోతిని,లక్కే రాజారావులను అన్ని జిల్లాల నుండి వచ్చిన 500మందికి పైగా కార్యకర్తలను నాయకులను అభిమానులను అభినందించారు.రాష్ట్ర నాయకులు కూడా ప్రతి కార్యకర్తను పేరుపేరునా పలకరించి ఆప్యాయత అనురాగాలతో పార్టీ పరంగా దిశా నిర్దేశం గురించి వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటుచేసి గ్రామ వార్డు జిల్లా స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం దిశగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌లో ఆలిండియా బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని పూర్ణచంద్రరావు,బక్క పరంజ్యోతి,రాజారావులు ఈ సందర్భంగా తెలిపారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన

**మాచర్ల, మే 30 ప్రభాతవార్త :** వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, కళాజాతర బృందాలు ఈ కార్యక్రమాన్ని




నిర్వహించాయి. ఈ ప్రభకల్చరల్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం మాచర్ల పార్కు సెంటర్‌లో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చూపవద్దన్నారు. గర్భిణీ నుండి బిడ్డకు రాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. 1097 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీడ్స్ టి.ఐ. సిబ్బంది పి.డి.గౌస్, పి.ఎం.కోమలి, ఓఆర్‌డబ్ల్యూ మౌలాబి, పి..ఇమస్తాన్‌బి, ఆశ, కళాజాత బృందం మల్లికార్జునరావు, వెంకటలక్ష్మి, మిరియాల మల్లయ్య, కనకారావు, ప్రభావతి, శాంతి పాల్గొన్నారు.

# జెఎన్‌టియు కళాశాలలో ఎం.ఎస్.ఆఫీస్ హ్యాండ్స్ ఆన్ శిక్షణ

నరసరావుపేట టౌన్, మే 30 ప్రభాతవార్త : జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎం.ఎస్.ఆఫీస్ హ్యాండ్స్ ఆన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక క్యాంపస్‌లో మే 19 నుండి 30 వరకు ఈ కార్యక్రమం జరిగిందని తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. బోధన, బోధనేతర సిబ్బంది కోసం ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరిగిందన్నారు. మొత్తం 40 మంది హాజరైనట్లు వారు వివరించారు. కార్యక్రమాన్ని జి.పి.రాజు సమన్వయంతో నిర్వహించారు. శిక్షణను ఎస్.వి.రమణారావు చేశారు. ప్రశంసాపత్రాలను అందజేశారు.

# జూన్ 1నుంచి నిత్యవసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీ

**బాపట్ల,మే30,ప్రభాతవార్త:** రేషన్ కార్డుల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి నిత్యవసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీ చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాలశాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి శుక్రవారం సంయుక్తంగా వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాల లైసెన్స్ లు సంబంధిత దస్త్రాల పరిశీలన ఈనెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. దుకాణాల వద్దనే సరుకుల పంపిణీ ఉంటుందనే విషయంపై విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. దుకాణాలలోని ఇపాస్, వేయింగ్ మిషన్లను తూనికలు కొలతలుశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు.దివ్యాంగులు, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 4.70 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. అందులో వృద్ధులు, దివ్యాంగులైన లబ్ధిదారులు 67,800 మంది ఉన్నారన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి మురళీ

**నరసరావుపేట, మే 30,ప్రభాతవార్త :** భూసార పరీక్షా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ శుక్రవారం సందర్శించారు. కేంద్రంలో



జరుగుతున్న వివిధ పోషకాల విశ్లేషణ, పిహెచ్, ఇసి సూక్ష్మపోషకాల స్థాయిని పరిశీలించడం జరిగింది. భూసార పరీక్షా ఫలితాలను త్వరగా రైతులకు అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మార్కెట్‌యార్డులోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను సందర్శించారు. దీనిలో భాగంగా విత్తనాలు, ఎరువుల పరీక్షలకు సంబంధించి రిజిస్ట్రార్‌లను తనిఖీ చేశారు. నరసరావుపేట ఏడిఏ మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు, అధికారులు వరలక్ష్మి, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రసారాలు చేస్తే సహించేది లేదు: తెదేపా నేతలు

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై అసత్య కథనాలు ప్రచురించిన ఓ పత్రిక, ఛానల్‌పైకేసులు



నమోదు చేసే వరకు న్యాయ పోరాటం చేస్తామని తెదేపా నాయకులు అన్నారు. శుక్రవారం కారంపూడి ప్రధాన రహదారిలో ఈ మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గొల్ల సురేష్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మూలస్తంభం అయిన పత్రికల విలువలను అసత్య కథనాలతో దిగజారుస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, గాడిపర్తి పూర్ణయ్య, బాలునాయక్, ఎస్సీఆర్ కృష్ణ, బొల్లినేడి హరికృష్ణ, పంగులూరి లక్ష్మీ, కిలారి పవన్, బాల వెంకటేశ్వర్లు, నాగవరపు రాముడు, గమిడి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాసవీ సేవ అన్న ప్రసాద కమిటీకి పొయ్యి వంటపాత్రలు అందజేత

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణంలో ప్రతి నెలా శనివారం 300 మందికి



అన్న ప్రసాద పంపిణీ చేస్తున్న శ్రీవాసవీ సేవ అన్నప్రసాద కమిటీకి గ్యాస్‌పొయ్యి, వంట పాత్రలను దాతలు గుండా వెంకట కృష్ణారావు కుటుంబం, దేవరశెట్టి సీతారాంకుమార్ కుటుంబం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, వెలుగూరి శేషారావు, కాకుమాను అంకారావు, గుండా హనుమంతరావు, గడుండా నరసింహా రావు, గుండా హరి, గుండా నరేష్, చిట్టిప్రోలు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకుల వ్యాఖ్యలను ఖండించిన తెదేపా నాయకులు

**నరసరావుపేట టౌన్, మే 30 ప్రభాతవార్త :** వైకాపా నాయకులు జ్వాలాపురం శ్రీకాంత్ వ్యాఖ్యలను శుక్రవారం టిడిపి బ్రాహ్మణ సాధికార అధికార ప్రతినిధి గూడూరు శేఖర్ ఖండించారు. సిఎం నారా చంద్రబాబునాయుడు బ్రాహ్మణుల సంక్షేమం కోసం 2014-2019 మధ్య వివిధ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల ద్వారా పలు పథకాలను అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వాటిని రద్దు చేసి వైకాపా ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. పదవుల కోసమే శ్రీకాంత్ వంటి వారు వైఎస్సార్‌సీపీ చేసిన పనులకు మద్దతు చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో దేవాలయాలలో వైకాపా పాలనలో అనేక అరాచకాలు జరిగాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో అర్చకులకు సంబంధించి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. టిడిపి హయాంలో 13 పథకాలు బ్రాహ్మణుల కోసం అమలు చేస్తే వైఎస్సార్‌సీపీ ఒక్కటి కూడా అమలు చేయలేదని గూడూరు శేఖర్ వివరించారు.

# రాష్ట్రానికి సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముగిసిన మహానాడు

**నరసరావుపేట, మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రానికి సంక్షేమం, అభివృద్ధి అందించడమే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ కడపలో నిర్వహించిన మహానాడు విజయవంత మైందని రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. మూడు రోజుల పాటు నాయకులు, కార్యకర్తలకు పండుగను కార్యక్రమం తెచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో జరుగుతున్న మంచితో పాటు అమరావతి రాజధాని, రాష్ట్ర ప్రగతి ఏ విధంగా ముందుకుపోతుందో విపులంగా తెలుగు దేశం నాయకత్వం దేశానికి వివరించిందన్నారు. లక్షల సంఖ్యలో చివరి రోజు వచ్చిన పార్టీ శ్రేణుల బహిరంగ సభ సూపర్ హిట్ ముగింపును అందించిందన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి, రాష్ట్రానికి చేసిన అన్యాయం కళ్ళకు కట్టినట్లు నాయకత్వం స్పష్టంగా చెప్పడంతో పాటు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని సైతం తెలియజేసిందన్నారు. చట్టాలు ఉల్లంఘించి అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా వదిలేది లేదని తెలుగుదేశంపార్టీ స్పష్టంగా వేదిక నుండి సందేశం ఇచ్చిందన్నారు. ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నూటికి నూరుశాతం నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగం ద్వారా స్పష్టం చేశారన్నారు. అదే విధంగా కడప జిల్లాకు రాష్ట్రంతో పాటు దేశంలోని పలు ప్రాంతాల నుండి హాజరైన లక్షలాది మందికి చేసిన వసతి, భోజన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, నిర్వాహకులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అభినందనలు తెలిపారు.



# జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల వద్ద రేషన్ పంపిణీ

మాచర్ల, మే 30 ప్రభాతవార్త: జూన్ 1వ తేదీ నుంచి రేషన్ డీలర్ల వద్దే రేషన్ పంపిణీ చేయనున్నట్లు తహశీల్దారు బి.కిరణ్‌కుమార్ తెలిఎపారు. శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. రేషన్ పంపిణీపై పలు సూచనలను చేశారు. రేషన్ షాపులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు తెరచి ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరికీ రేషన్ పంపిణీ చేసేవిధంగా చూడాలన్నారు. ఫిర్యాదు వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఘనంగా పుతంబాకా వెంకటపతి వర్ధంతి

**పెదనందిపాడు మే 30. (ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శి,మాజీ శాసన సభ్యులు పుతుంబాక వెంకటపతి వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు వెంకటపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ వెంకటపతి పార్టీ అభ్యున్నతికి జీవితాంతం పాటుపడిన మహనీయుడని అన్నారు. జీవితాంతం రైతుల కోసం, పేద ప్రజల కోసం పాటు పడటమే కాకుండా. ప్రజల సమస్యల మీద శాసనసభలో వెలుగెత్తి తన గళాన్ని వినిపించిన మహోన్నత వ్యక్తి అన్నారు. పార్టీ చీలిక సమయంలో సిపిఎం వైపు నికరంగా నిలబడి రాష్ట్రం లో పార్టీ విస్తరణకు కృషి చేసిన నాయకులలో ఒకరని అన్నారు. ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా పార్టీ కోసం క్రమశిక్షణగా పనిచేసిన నాయకుడని అన్నారు. వారి బాటలో నడవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు అన్నారు .ఈ సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, నాయకులు జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, మర్రి లక్ష్మి, కన్నెగంటి చంద్రరావు తదితరులుపాల్గొన్నారు.



# నిత్యావసరాలు రేషన్ షాపులో పంపిణీ చేయాలి

## -తహశీల్దార్ శ్రీనివాసశర్మ

**పొన్నూరు, మే 30,ప్రభాతవార్త:** జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్‌కార్డు దారులకు నిత్యావసరాలను



రేషన్ షాపుల వద్దే పంపిణీ చేయాలని చేబ్రోలు తహశీల్దార్ శ్రీనివాసశర్మ ఆదేశించారు. చేబ్రోలు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రేషన్ డీలర్లు, విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఉన్నటువంటి ఎండియు వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇక మీదట కార్డుదారులు రేషన్ షాపుకు వెళ్ళి వారికి అవసరమైన రేషన్‌ను తీసుకోవాలన్నారు. డీలర్లు కూడా సమయపాలన పాటిస్తూ ప్రతి కార్డుదారుకు నిత్యావసరాలను అందించాలన్నారు. వయసు మీరిన వృద్ధులకు తెల్ల కార్డు ఉన్నట్లయితే వారి రేషన్‌ను ఒకటో తేదీ నుంచి ఐదవ తేదీ లోపు వారి ఇంటికే తీసుకెళ్ళి ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల వద్ద డీలర్లు స్టాకు బోర్డులను, ధరల పట్టికలను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. డీలర్లు రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. అవసరమైతే వారిపై వివిధ చట్టాలను కూడా ప్రయోగిస్తామన్నారు. ప్రతి డీలరు విధిగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు , సాయంత్రం నాలుగు గంటల నుంచి 8గంటల వరకు షాపులను తెరచి ఉంచాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాత పొన్నూరు చర్చి వద్ద ఉద్రిక్తత

## -చర్చిలో ఘర్షణ వాతావరణం -పోలీసుల రంగప్రవేశం

**పొన్నూరు, మే 30,ప్రభాతవార్త:** పాత పొన్నూరు ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి(ఎఈఎల్సీ)పై ఆదిపత్య పోరులో భాగంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. రెండు వర్గాలుగా విడిపోయిన బాధకులే నేనంటే నేనంటూ ఘర్షణలకు దిగి దాడులు చేసుకొంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు శతాబ్దాల చరిత్ర కలిగిన ఎఈఎల్సీ చర్చిని సొంతం చేసుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కారు. ఈ నేపథ్యంలో గౌరవ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ నిర్వహించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని నియమించి విచారణ అనంతరం ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసినట్లు సంఘస్తులు కొంతమంది చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ వర్గం పాత పొన్నూరు లూథరన్ దేవాలయంలో తన వర్గీయులను పిలుచుకొని సమావేశాలు అనంతరం ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న తరుణంలో మరో వర్గం జిల్లా అధికారులకు సమాచారం అందించారు. చర్చిలోకి రంగ ప్రవేశం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న



సమస్యను బహిరంగంగా సమావేశాలు పెట్టి ఎన్నికలు నిర్వహించడం విరుద్ధమని మరో వర్గం అడ్డుకున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేసుకొంటూ వాదులాడుకోవడం, తోపులాడడం జరిగింది. సమాచారం అందుకున్న అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ సంఘటనా స్థలానికి వచ్చి ఇరువర్గాలను శాంతింపచేశారు. సమస్యను ఇరు వర్గాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలేకానీ ఇలాంటి ఘర్షణ వాతావరణం సృష్టించడం భావ్యం కాదని సర్దిచెప్పారు. చర్చిలో సమావేశం నిర్వహించామేకానీ, ఎలాంటి ఎన్నికల ప్రక్రియ చేపట్టలేదని వ్రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇరు వర్గాలు పోలీసుల రాకతో అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

కర్లపాలెం,మే30,ప్రభాతవార్త: మహిళలకు జీవనోపాదులకు పారదర్శకముగా కోరినంత రుణాలు అందుబాటులో వుంటాయని డి.ఆర్.డి.ఏ పి.డి కె. శ్రీనివాసరావు అన్నారు కర్లపాలెం మండలం స్థానిక మండలసమాఖ్య కార్యాలయం నందు మండలసమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మీ




అధ్యక్షతన మండలసమాఖ్య సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా పేదరిక నిర్మూలనే ప్రదాన లక్ష్యముగా సెర్ప్ ఏర్పాటుచేయటము జరిగినదని ప్రతికుటుంభానికి మహిళలద్వారా వినూత్నపద్దతిలో సంవత్సరీక సూక్ష్మ ఋణప్రణాళిక తయారుచేసి వ్యాపార ,పారిశ్రామిక ,వ్యవసాయ ,సేవా రంగాలతోపాటు ,కుటుంభ అవసరాలకు కూడా అవసారాన్నిబట్టి కోరినంత రుణము బ్యాంకు ,శ్రీనిధి ,వున్నతి ,సి.ఐ.ఎఫ్ ,లద్వారానే కాక ఇతర ప్రభుత్వ శాఖ లనుండి సబ్సిడీ రుణాలు కూడా అనుసందానము చేయటము జరుగుతుందని మహిళలు తీసుకున్న రుణాలు సకాలములో చెల్లించి సిబిల్ సక్రమము గావుంటే గ్రూప్ రుణముతోపాటు ఉమన్ లెడ్ ఎంటర్ ప్రైజెస్ కింద కోరినంత రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్ లు అనుకూలముగా వున్నారని వివరించారు అలాగే ప్రతిమహిళా తన ఇంటిపై సోలార్3 కె అనగా 300 యూనిట్స్ 2.10 లక్షల రుణముతో నిర్మించుకుంటే 78 వేలు రూపాయలు 15 రోజులలో ప్రభుత్వము చెల్లిస్తుందని మిగిలిన 1.32 లక్ష లు 5 సంవత్స రాలలో చెల్లించవచ్చునని మనము వినియోగము పోగా మిగిలిన విద్యుత్తు ప్రభుత్వము నకు అమ్ముకొని అదనపు ఆదాయము పొందవచ్చునని ,అలాగే పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రతి ఇంటికి తప్పనిసరిగా ఒక గేదె వుండాలని అలాగే డైరీ యూనిట్లను కూడా అభివృద్దిచేసి మహిళాసంఘాలు అధిక ఆదాయము పొందవచ్చునని ,కారు ,ఆటో ,వ్యాపార వ్యాను ,స్కూల్ బస్సులు ,స్టాండప్ ఇండియా ద్వారా పొందే అవకాశము ఉన్నదని ,అలాగే హైవే ప్రక్కన టీ ,బిర్యానీ ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు ఏర్పాటు చేసుకోవాలని పై ఆదాయ కార్యక్రమాలు వినియోగించుకొని ప్రతిమహిళా లక్షాధికారి కావాలని వివరించారు .ఇండియన్ బాంకు డి.జి.ఎమ్ గౌరీశంకర్ అమరావతి వారు మాట్లాడుతూ మహిళలు బ్యాంకు కు ప్రదాన కస్టమర్ అని సంఘాలలోని మహిళలకు సాదారణ 20 లక్షలు తోపాటు పారిశ్రామికముగా కోటి రూపాయవరకు , గృహ అవసారాలు కోసము ,వ్యాపార ,వ్యవసాయ నిమిత్తము అరహత వున్నత రుణము ఇవ్వటాని కి బ్యాంకులు సిద్దముగా వున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమానికి ఎమ్.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు డి.ఆర్.డి.ఏ ,డి.పి.ఎమ్ లు ఎల్.హెచ్ .రవీంద్రబాబు ,సుబ్బారావు , ఫైనాన్స్ రవి బ్యాంకు మేనేజర్ లు యు.బి .ఐ మానస ,ఇండియన్ బాంకు రత్నజ్యోతి ,సి.జి.జి.బి అంబరసన్ శ్రీనిధి మేనేజర్ కామేశ్వరి మండలసమాఖ్య ప్రతినిదులు నసీమా ,శివలీలా ,ఏ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి .సి.సి లు పి.డి సి.సి శ్రీధర్ సి .సి లు శివప్రభ ,రాఘవ అకౌంటెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జూన్ 1వ తేది నుంచి రేషన్ షాపులలో సరుకుల పంపిణీ

### 65 సంవత్సరాల దాటిన వారికి,దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్

బాపట్ల,మే30,ప్రభాతవార్త: ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని వచ్చే నెల(జూన్) 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనుందని తహశీల్దార్ షలీమా తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం గా ఉన్నామన్నారు. గతంలో ఎండియూ వాహనం ద్వారా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డుదారులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉందని ఇపుడు కార్డుదారులకు ఉందన్నారు.ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్



దుకాణంలో సరుకులు తీసుకోవచ్చన్నారు. 65 సంవత్సరాల దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేశామని వారికి 1 నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొందవచ్చని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ లో డీలర్ వివరాలు ఫోటోతో సహ వస్తా యన్నారు. సరుకు ఎంత వచ్చింది. కార్డు దారులకు ఎంత పంపిణీ చేసారనే వివరాలు, రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుం దన్నారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల పరిదిలో వారు మాత్రమే తీసుకోవాలన్నారు. బయో మెట్రిక్ పడనివారికి రికార్డులలో పేర్లు నమోదు చేసుకుని సరుకులు పంపిని చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.అ అవకాశాన్ని కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# జూన్ 4న మెగా యోగాను విజయవంతం చేయాలి

గుంటూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త: జూన్ 4వ తేదీ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెలిపారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగా మంత్ కార్యక్రమంలో జూన్ 4వ తేదీ గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఎదురు రోడ్ (యోగా రోడ్)లో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో



కార్యక్రమంలో గుంటూరు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అందుకు వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ప్రజల్లో మరింతగా యోగా పట్ల అవగాహన కల్పించడం కోసం జూన్ 4న ఎన్టీఆర్ స్టేడియం ఎదురు మెగా యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ మెగా యోగాలో నగర ప్రజలు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొంటారని అందుకు తగిన విధంగా సదరు ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్యం పనులు, త్రాగునీరు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు, నగర పాలక సంస్థ అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, సిటీ ప్లానర్ రాంబాబు, ఈ.ఈ కోటేశ్వరరావు, డి.ఈ.ఈ రమేష్ బాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య,ఆత్మశుద్ధి

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

గుంటూరుతూర్పు,మే30,ప్రభాతవార్త: యోగాతో ఆరోగ్యంతోపాటు హృదయ శుద్ధి కలుగుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు.శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. యోగా ఆంధ్ర ప్రదేశ్ 2025లో భాగమవుతున్నామని తెలిపారుప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రెండు కోట్ల మందితో జూన్ 21వ తేదీన యోగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 2వ తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచిత యోగ తరగతులు చేపట్టనున్నామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని మన జీవితాల్లో మెరుగుపరిచే గొప్ప ఆయుధమని తెలిపారు యోగా ద్వారా అంతఃకరణ శుద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. యోగా గురువు జుజ్జూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగాతో కేవలం ఆరోగ్యమే కాదని మన జీవన సరళి మారుతుందని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాల యంలో ప్రతి రోజు శిక్షణ అందిస్తామని వెల్లడించారు. అనంతరం యోగాంధ్రప్రదేశ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## కడప గడపలో జరిగిన మహానాడు చరిత్రపుటల్లో నిలిచిపోతుంది

### -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

గుంటూరుతూర్పు,మే30,ప్రభాతవార్త: కడప గడపలో జరిగిన మహానాడు చరిత్రపుటల్లో నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టించి పనిచేసే మహానాడు విజయానికి కృషి చేశారని తెలిపారు.అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కి నమ్మకమైన నిజమైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని చెప్పారు.1982లో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల వ్యవధిలో ముఖ్యమంత్రి కాలిగారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో పార్టీని తన భుజాలపై వేసుకుని విజయవంతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుపుతున్నారని తెలిపారు. ఒక మహా పండుగ మహానాడులో చూశామని తెలిపారు. గతంలో కంటే కూడా ఈ మహానాడు పండుగ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారిగా నిర్వహించిన మహానాడు అందరికీ గుర్తుండేలా నిర్వహించారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా తెలుగుదేశం అభిమానులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చారని చెప్పారు. ఇది తెలుగుదేశం పార్టీ కున్న ప్రత్యేకత అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఒక సిస్టం ఉంటుందని దానిని అందరూ తూచ తప్పకుండా పాటిస్తారని తెలిపారు. మహానాడులో పేద బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రజలకు కావలసిన తీర్మానాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని చెప్పారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ యువతలో ఉత్సాహాన్ని నింపారన్నారు. అతిరథ మహా రదులతో జరిగిన ఈ మహానాడు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు.



## 1న అవగాహనలో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,మే 30,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం మతిమరుపు, మానసిక సమస్యలు,దిగులు,ఆత్మన్యూనత అంశాలపై ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యసభకు ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు .ఆరోగ్యాభిలాషు లందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

కర్లపాలెం,మే30,ప్రభాతవార్త: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ లోని నిరు పేద మహిళలు 20 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పఠాన్



అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,ప్రభాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా నాయకుడు గుత్తా వెంకటేశ్వర్లును పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త: మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుత్తా వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురై పట్టణంలోని రామారావు ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రత్తిపాటి ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్దితి గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ప్రత్తిపాటితో పాటు



టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, అంబటి సోంబాబు, గోపి తదితరులు ఉన్నారు.

# కారంపూడిలో కానరాని స్వచ్ఛత

కారంపూడి, మే 30 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో స్వచ్ఛత ఫొటోలకే పరిమితమైందని, చాలా చోట్ల రోడ్లు, కాలువలు అధ్వానంగా దుర్గంధమయంగా, వ్యర్థాలతో ఉన్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. పవిత్ర నాగులేటికి వెళ్లే దారి, నాగులేరు వంతెన, కోటబురుజు, సినిమాహాలు పక్కన రోడ్డు ఇలా చాలా చోట్ల పరిశుభ్రత లేదు. నాగులేటికి వెళ్లే దారిలో ప్రైవేటు స్కూలు పక్కనున్న రోడ్డు మీద స్త్రీలు నడవలేరు. పశువుల్లాగా నిలబడి యథేచ్ఛగా మూత్ర విసరజ్జన చేస్తున్నారు. రోడ్డంతా దుర్వాసనతో, మురుగుతో, వ్యర్థాలతో కంపుకొడుతోంది. స్థానికులు వ్యర్థాలను రోడ్డుపైనే వేస్తున్నారు. రెండు వైపులా విశాలమైన సైడు కాలువలు నిర్మించచ్చి, అడ్డంగా కొట్టిన కాలువను పూడ్చివేసి సిమెంటు రోడ్డు వేయాలని ప్రజలు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.



పంచాయతీ ప్రక్షాళన అవసరం

కారంపూడి మేజరు పంచాయతీలో పూర్తిస్థాయి ప్రక్షాళన అవసరమని, దీనిపై కలెక్టరుదృష్టి పెట్టాలని ప్రజలుకోరుతున్నారు. సిబ్బందికి పనిభారం ఎక్కువైంది. కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదు, పనులు చేయక పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే పూర్తిస్థాయి కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై జిల్లాస్థాయి అధికారులు దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

కారంపూడి, మే 30 ప్రభాతవార్త: భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రధాన జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా పలు పథకాలు చేపట్టింది. దీనిద్వారా ప్రత్యేకంగా అత్యంత వెనుకబడిన గిరిజన సముదాయాల కోసం మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించారు. పల్నాడు



జిల్లాలోని వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, కారంపూడి, బొల్లాపల్లి, రెంటచింతల మండలాల్లోని చెంచు గిరిజన సముదాయాలకు చెందిన 51 గూడెంలలో మొదటి విడతగా 9 శాఖల సమన్వయంతో 11 పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా అధికారుల ఆధ్వర్యంలో డీఏ- జేజీయూఏ పథకం కింద దుర్గి, మాచర్ల, అచ్చంపేట, దాచేపల్లి, బొల్లాపల్లి మండలాల్లో జూన్ 15 నుంచి జూన్ 30 వరకు గిరిజన సంక్షేమ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఈ సదస్సుల్లో గిరిజన ప్రజలుపాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## మహానాడు ఘనవిజయం క్రమశిక్షణతో పార్టీ కార్యకర్తలు చేయిచేయి కలపడం వల్లనే సాధ్యమైంది : తెదేపా నాయకులు

చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త: మహానాడు ఘనవిజయం క్రమశిక్షణతో పార్టీ కార్యకర్తలు చేయి కలపడం వల్లనే సాధ్యమైందని టిడిపి నాయకులు



శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా జనసమీకరణలో బాగంగా రాజంపేట నియోజక వర్గం ఇన్‌చార్జిగా వ్యవహరించిన మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శాసనసభ్యుడు ప్రత్తిపాటి రాజంపేట పార్లమెంటరీ ఇన్‌చార్జి అయిన చామర్తి జగన్మోహన్‌రావుతో కలసి వేల సంఖ్యలో జనసమీకరణకు రాజంపేటలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రత్తిపాటి ఆదేశాలతో జిడిసిసిబి మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు మారెళ్ల అప్పారావు, యం వెంకట్రావు, పఠాన్ సమద్‌ఖాన్, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, మొత్తం 7గురు పార్టీ నాయకులు రాజంపేటలోని 7 మండలాలలో అక్కడ వారిని కలుపుకొని తిరిగి ప్రజలను, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అక్కడనుంచే షుమారు 40వేలమందికి పైగా కార్యకర్తలను మహానాడు తరలించడం జరిగిందని వారు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డ్ శ్రీనివాసరావు, ఆయన కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త: పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ శ్రీనివాసరావు, అతని కుమారుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పట్టణంలోని పండరీపురం ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి,



స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి వారి నివాసానికి వెళ్లి వారిద్దరిని పరామర్శించారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, రాయని శ్రీనివాసరావు, ఈదర వెంకట్రావు, ఆ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పిలుపు

గుంటూరు విద్య,మే 30,ప్రభాతవార్త : భారతదేశ చరిత్రలో ఒక జాతి సమస్యల తన సమస్యగా భావించి ఆత్మస్థైర్యంతో ఆత్మాభిమానాన్ని చాటుతూ నిరంతర పోరాటంతో జాతి మొత్తాన్ని ఏకతాటిపైకి తెచ్చి జాతి యొక్క అభ్యున్నతికి కృషి చేస్తూ అనేక సంవత్సరాల అణచివేతను అభివృద్ధిగా మలచి ఆంధ్రప్రదేశ్ తెలంగాణా చరిత్రలో ఒక తెలుగువాడి పోరాట ప్రతిమను భారతదేశ రాజధాని ఢిల్లీలో గుర్తించేలా అందరికి ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి



చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ యొక్క సేవలను ఆయన యొక్క విజయాన్ని అభినందిస్తూ ఈనెల 31వ తేదిన వరంగల్ పట్టణంలో యావత్ మాదిగజాతి పక్షాలన ఆత్మీయ ఘన సత్కారాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి యావత్ మాదిగ జాతి మొత్తం పాల్గొని విజయవంతం చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మారి ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పిలుపునిచ్చారు.

# దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిపై కేంద్రం వివక్షత

### -దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ నేషనల్ ఛైర్మన్ గాలి వినోద్‌కుమార్

గుంటూరు విద్య,మే 30,ప్రభాతవార్త : దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిపై కేంద్రం వివక్షత చూపుతుందని,దేశ ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు ముందుంటున్నప్పటికీ ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధుల వాటాను ఇవ్వకుండా పక్షపాతం చూపుతూ వివక్షతన గురి చేస్తుందని,ప్రజాస్వామ్య భారతదేశంలో ఇది ఎంత మాత్రం తగదని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ నేషనల్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడారు.దక్షిణాది రాష్ట్రాలకు 4వేల సంవత్సరాల పూర్వం నుండి అపూర్వమైన చరిత్ర ఉందన్నారు.దక్షిణ ప్రాంతాన్ని పూర్వం పాలించిన వారిలో అనేకమంది రాజవంశీకులు ఉన్నారని వారి పాలనలోనే సామాజిక సాంస్కృతిక సంస్కరణలు వచ్చాయని,దక్షిణ భారత రాజకీయల్లో మార్పులు కూడా వారు తీసుకొచ్చారని ఆయ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఆమె కూడా స్పందిస్తు వినోద్‌కుమార్ నాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతలకు నూరుశాతం న్యాయం చేస్తానంటూ ప్రజల హర్షద్వానాల మధ్య ప్రకటించారు.పార్లమెంట్ పునర్విభజనంలో జనాభా ప్రాతిపదికన చూసుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న 130స్థానాల నుండి 100స్థానాలకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికైనా దక్షిణాధి రాష్ట్రాల ప్రజలు మేల్కొని,జాగృతం కావాలని పిలుపునిచ్చారు.విలేకరుల సమావేశంలో పలు ప్రజా సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో సౌరవిద్యుత్‌కు ఎన్‌డిబినుండి పెట్టుబడి

అమరావతి, మే 30, ప్రభాతవార్త : ఏపిలో సౌరవిద్యుత్ ప్రాజెక్టు కోసం ఎన్‌డిబి, ఏఐఐబి అండ్ సొసైటీ జనరల్ నుండి 132 మిలియన్ డాలర్ల పెట్టుబడిని తమ ఎంహెచ్‌పిఐ ప్రైవేట్ లిమిటెడ్‌కోసం అందుకున్నట్లు (ఎస్ఇఏఎల్) సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సిఇఓ లక్షిత్ అవ్లా తెలిపారు. భారతదేశం యొక్క పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు, ఏపిలో క్లీన్ ఎనర్జీ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌బ్యాంక్, న్యూడవలెప్‌మెంట్ బ్యాంక్, సొసైటీ జనరల్ వంటి 3 సంస్థలు తమకు ఈ మొత్తాన్ని అందించాయన్నారు.

# విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు కూడ పాల్గొవచ్చు : కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,మే 30,ప్రభాతవార్త: జూన్ 21,2025లో విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు కూడ పాల్గొనవచ్చని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీనికి గాను ఇంటర్నేషనల్ యోగడే సర్వేలో పాల్గొని ప్రజలు తమ సమ్మతిని తెలుపాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఇంటర్నేషనల్ యోగా డే పార్టిసిపెంట్ సర్వేలో పాల్గొని వారు తమ సమ్మతాన్ని తెలుపవచ్చున్నారు. సచివాలయం సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు ఇంటర్నేషనల్ యోగా దినోత్సవంలో మీకు పాల్గొనేందుకు ఆసక్తి ఉందా లేదా అనే ప్రశ్నతో చేస్తున్న



సర్వేలో పాల్గొని,ఆసక్తి ఉన్న వారు తెలిపి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందన్నారు. ప్రజల వద్దకు వచ్చిన సచివాలయం సిబ్బందికి ఓటీపీ తెలిపి వారు ఈ సర్వేలో సహకరించాల్సిందిగా కోరారు. నగరపాలక సంస్థ పరిధిలోని 64 వార్డుల్లో ప్రతి వార్డులో యోగాంధ్ర కార్యక్రమాలను ద్విగ్విజయం చేసేందుకు ప్రజలు,సిబ్బంది పాల్గొని తమ ఆరోగ్యం పట్ల ముందడుగు వేస్తూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగాన్ని చేస్తున్నారని తెలిపారు.

## గుండెపోటుతో చౌకధరల డిపో డీలర్ మృతి

ఎ కొండూరు, మే 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ ఎ కొండూరు మండలం కొండూరు తండా గ్రామానికి చెందిన చౌక ధరల డిపో డీలర్ రామిశెట్టి చంద్రమౌళి శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందారు. డీలర్ చంద్రమౌళికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. డీలర్ చంద్రమౌళి అకాల మరణం పట్ల మండల తహశీల్దార్ యు.రాజ్‌కుమార్, ఆర్ఐ దివ్య ప్రసాద్, విఆర్వో'లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపాన్ని సానుభూతి వ్యక్తం చేశారు. డీలర్ చంద్రమౌళి ఎంతో



నీతి నిజాయిగా రేషన్ డిపోను నిర్వహిస్తున్నారు. వినియోగదారులకు నిబద్ధతతో సేవలందించారని పలువురు వినియోగదారులు డీలర్ అకాలమృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## చైర్‌పర్సన్ ఎన్నికలకు బందోబస్తు

తిరువూరు, మే 30, ప్రభాతవార్త : తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ ఎన్నికలు జూన్ 2న నిర్వహిస్తున్నందున పోలీసులు శుక్రవారం బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు.



## జవహర్ నవోదయ పాఠశాల నిర్మాణానికి ఆర్డీవో స్థల పరిశీలన

ఎ కొండూరు, మే 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో జవహర్ నవోదయ పాఠశాల నిర్మాణానికి ఎ కొండూరు మండలం రామచంద్రాపురం పంచాయతీ శివారు కోమటికుంట గ్రామంలో తిరువూరు ఆర్డీవో కె.మాదురి ఆధ్వర్యంల శుక్రవారం రెవెన్యూ ఫారెస్ట్ సర్వే డిపార్ట్‌మెంట్ అధికారులు స్థల పరిశీలన నిమిత్తం జాయింట్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ



డిఎఫ్‌వో జి.సతీష్ సరేవ ఒడ్ సెటిల్‌ఎంట్ ఆఫీసర్ త్రివిక్రమరావు, మైలవరం ఫారెస్ట్ రేంజర్ ఎన్.రాదాకుమారి, ఎ కొండూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.నాగజ్యోతి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ యు.రాజ్‌కుమార్, ఆర్ఐ యు.దివ్య ప్రసాద్, విఆర్వో లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్‌ఎస్‌లో కుమ్మరికుంట్ల గిరిజన రైతుల భూముల అడంగల్స్ రికార్డులపై ఆర్డీవో పరిశీలన

ఎ కొండూరు, మే 30, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో పిజిఆర్‌ఎస్‌లో అక్కడి గిరిజన రైతులు తమ సాగు భూములు రెవిన్యూ అడంగల్స్‌లో ఫారెస్ట్ భూమిగా నమోదైందని, దాన్ని సర్వే నిర్వహించి రెవిన్యూ భూమిగా మార్పు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ గిరిజనుల ఫిర్యాదు మేరకు తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఇంకా ఫారెస్ట్ జిల్లా అధికారులు ఈ విషయమై కోమటికుంట గ్రామంలో ఆర్డీవో కె.మాధురి ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో చర్చించారు.

# విజయవాడలో డాబర్ గ్లూకోజ్ ప్రచారం

విజయవాడ, మే 30, ప్రభాతవార్త : యువ అథ్లెట్లను ప్రోత్సహించడానికి విజయవాడలో తమ ప్రచారాన్ని శుక్రవారం డాబర్ గ్లూకోజ్ సంస్థ ఎనర్జైజ్ ఇండియా ప్రచారం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అన్ని క్రీడా అకాడమీల్లో యువ అథ్లెట్లలో శక్తి యొక్క ప్రాముఖ్యతల అవగాహనకోసం ఈ




మెగా ప్రచారం ప్రారంభించినట్లు ఈ సందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ హెల్త్ సప్లిమెంట్స్ అమిత్ గార్గ్ అన్నారు.


31-5Pg5.qxd:31-5Pg5.qxd 01/01/01 7:57 AM Page 1



# జెకె అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**జమ్ము, మే 30:** జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి ఎలాంటి అవాంతరాలు ఎదురైనా కొనసాగుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం



త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని హోం మంత్రి అన్నారు. పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్‌ఎఫ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్‌ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి చాలా (45) సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటి సారిగా జమ్మూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్ముకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్‌ఎఫ్ పనిచేస్తోంది. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్‌ఎఫ్ జవాన్లే. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.




## ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు

# విజిలెన్స్ తనిఖీతో నోట్లకట్టలు బయటకు విసిరిన అధికారి!

**భువనేశ్వర్, మే 30:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు బయటపడ్డాయి. విజిలెన్స్ అధికారులు రావడంతో కంగుతిన్న అధికారి ఏం చేయాలో పాలుపోక నోట్లను కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో 20 మంది అధికారులు పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్కపెడుతోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

# పాక్‌కు సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న రాజస్థాన్ వాసి అరెస్టు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయట కొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (ఐఎస్ఐ)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ISI) అధికారులను కలిసినట్లు అనుమాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం



కాసిమ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పార్లమెంటులో తమిళ ప్రజల వాణి వినిపిస్తా

## స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమల్‌హాసన్



**చెన్నై, మే 30:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత పార్టీ నేత కమల్ హాసన్ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. తన పార్టీకి రాజ్యసభ సీటు కేటాయించడం పట్ల కమల్ హాసన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశానికి డీఎంకే పొత్తు అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు కమల్ ఆయనను కలిశాను. రాజ్యసభ నామినేషన్ కోసం సలహాలు ఇచ్చారు. త్వరలోనే నామినేషన్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నా గొంతు తొలిసారిగా రాజ్యసభలో వినిపించబోతుంది. తమిళనాడు హక్కుల కోసం రాజ్యసభలో నా గొంతును వినిపిస్తాను. వివాదస్పద కన్నడ వ్యాఖ్యలపై తాను క్షమాపణలు చెప్పబోనని మరోసారి స్పష్టం చేశారు. తాను చెప్పినదాంట్లో తప్పు లేదని వాస్తవమేనన్నారు. కావాలనే దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రజలు తన ప్రేమను అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికే తాను అనేక బెదిరింపులను ఎదుర్కొన్నానని, ప్రజాస్వామ్య దేశంలో చట్టంపై నమ్మకం ఉందన్నారు. త్వరలో తమిళనాడులో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగను న్నాయి. ఈ ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీలం 2025 జూలై 25న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది.

ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే ప్రక టించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రప క్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ఆర్ శివలింగం, రుక్యయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన మక్కల్ నీది మయ్యం పార్టీ కమల్ హాసన్‌ను రాజ్యసభకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# రాజ్యసభ సభ్యులకు 'స్మార్ట్' కంప్యూటర్లు!

**న్యూఢిల్లీ, మే 30:** రాజ్యసభ సభ్యులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంపొందించేదిశగా సెక్రటేరియట్ చర్యలుచేపట్టింది. ఛైర్మన్‌జ గదీప్ ధన్‌ఖడ్‌సూచనలమేరకు కేంద్రం కొత్త ప్రతిపాదనలు మంజూరు చేసింది. వీటివల్ల ఇపుడు రాజ్యసభ సభ్యులు తమ విధులు మరింత వేగంగా నిర్వర్తించుకునేందుకువీలుగా వారికి స్మార్ట్ గాడ్జెట్లు అందుతున్నాయి. వీటితోపాటు స్మార్ట్ టివిలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు వేరబుల్స్ ఇతర గాడ్జెట్లు కూడా వారికి సమకూరుతున్నాయి. కంప్యూటర్ సామగ్రి కొనుగోలుకోసం ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ప్రత్యేకపథకం కింద వీరికి ఈసామగ్రిని అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీనే ఇందుకు సంబంధించిన సమావేశం జరి గింది. కంప్యూటర్ సామగ్రి మొత్తం రాజ్యసభ సభ్యులకు



అందుబాటులోకి వస్తుంది. ఎన్నిక ‌యిన, నామినేటెడ్ రాజ్యసభసభ్యులు మూడే ళ్లకు మించి కొనసాగేవారికి రెండులక్షల రూపా యలు కేటాయిస్తారు. అలాగే రాజ్యసభ ద్వైవా ర్షిక ఎన్నికల్లో వచ్చిన ఎంపిలకు రూ.1.50 లక్షలు కేటాయిస్తారు. అదనంగా మూడేళ్లపాటు ఎంపిలకు లక్షరూపాయలు చొప్పున అందు బాటులోకి వస్తాయి. రాజ్యసభ సభ్యులకు ఇప్పటికే డెస్క్‌టాప్ కంప్యూటర్, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, ప్రింటర్, స్కానర్, యుపిఎస్, స్మార్ట్‌ఫోన్ వంటివి అందుతున్నాయి. ఇపుడు కొత్తగా స్మార్ట్ టివిలు, స్మార్ట్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు, పోర్టబుల్‌ప్రొజెక్టర్‌స్క్రీన్‌లు కూడా ఇస్తారు. టాబ్ కంప్యూటర్లు, కీబోర్డులు, స్మార్ట్ స్పీకర్లు, వేరబుల్స్ అంటే స్మార్ట్ వాచ్‌లు వంటివి అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటే యాంటివైరస్ సాఫ్ట్‌వేర్, స్పీకర్లు, హెడ్‌ఫోన్, మైక్రోఫోన్, వెబ్‌కామ్, బ్లూటూత్ హెడ్‌సెట్, ఎయిర్‌పాడ్స్ వంటివికూడా అందిస్తారు.

## పంజాబ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

# 5గురు మృతి, 25 మందికి గాయాలు

**అమృత్‌సర్, మే 30:** పంజాబ్‌లో రాష్ట్రంలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 5 మంది మృతి చెందగా, 25 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. ముక్తసర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలాఫరీద కోట్ కోట్లిలో ఈప్రమాదం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మకులు మృతి చెందారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం కొందరిని సివిల్ ఆసుపత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పి అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాణసంచా కర్మాగారంలో అర్ధరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 4550 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.



పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. గాయపడిన 2025 మంది కార్మికులను బయటికి తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించాం. ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిఎస్‌పి జస్పాల్ సింగ్ చెప్పారు. నేను ప్యాకింగ్ పని చేస్తాను. మేము ప్యాకింగ్ చేసిన తర్వాత నిద్రపోయాము. అకస్మాత్తుగా వెనుక నుంచి పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే పరిగెత్తి బయటకు వెళ్లి చూసే సరికి భవనం కూలిపోయింది. ఆ సమయంలో చాలా మంది కార్మికులు శిథిలాల చిక్కుకున్నారు. 25 మందికి పైగా కార్మికులు లోపల పనిచేస్తున్నారు. ఆ కార్మికులందరూ వలస వచ్చిన వారేనని కార్మికుల్లో కొందరు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫ్యాక్టరీ యజమాని టార్సేమ్ సింగ్ తన భార్య పేరుతో ఫ్యాక్టరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంకా లైసెన్స్ రాలేదు. అతను అనధికారికంగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. దీనితో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారత్‌దాడులు ఆపాలని ప్రపంచదేశాలకు మొరపెట్టుకున్న పాక్

## ఐఎన్‌ఎస్ విక్రాంత్ వద్ద రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 30:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. అక్కడి అధికారులతో మాట్లాడిన తర్వాత మంత్రి మాట్లాడుతూ మనదేశం శక్తివంతమైన దాడులుచేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్‌ప్రపంచదేశాలను వేడుకుంది. మనం నంబందనలప్రకారం సైనిక చర్యలను ఆపేశామని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సమయంలో నావికాదళం పాత్ర అమోఘమని అన్నారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేటమట్టంచేసింది. అదే




సమయంలో నావికాదళం సముద్రంలో చూపిం చిన సంసిద్ధత పాక్ నావికా దళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసిం దన్నారు. మీ ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారని మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని, మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక అన్నారు. భారత నావికాదళ శక్తిని సైనిక చర్యలను సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురయిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ఇచ్చింది విరామం మాత్రమేనన్నారు. పాక్ మరో తప్పుచేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని కరాచి పోర్టు లక్ష్యంగా ఐఎన్‌ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు జలాంతర్గాములను మోహరించిన సంగతి తెలిసిందే.



## జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో

# రహస్యంగా అధ్యయనం

## ట్రంప్ విధానాలపై చైనాలో ఆందోళనలు

**వాషింగ్టన్, మే 30:** అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.

**అంత్యంత రహస్యంగా జీవనం..** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఈ తర్వాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువును కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్లు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్న వారు కూడా ఉంటారన్నారు. అయితే దీని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ యుఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా యుఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

## కెనడాలోని రెండు ప్రావిన్స్‌ల్లో భీకర కార్చిచ్చు..

# సురక్షిత ప్రాంతాలకు వేలాదిమంది తరలింపు!



**ఒట్టావా, మే 30:** కెనడా పశ్చిమాన సెస్కెట్చీవాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17,000 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చెవాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్‌మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకొన్నామన్నారు. ఈ ప్రావిన్స్ నుంచి 4,000మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో కార్చిచ్చు వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని రానురాను సంక్లిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్నచిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈ స్థాయి కార్చిచ్చుచూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి వస్తున్న పొగ అమెరికాలోని మెన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాల వైపు వెళుతోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7కోట్ల ఎకరాలను కాల్చేసినట్లు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్లు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.



# అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ తిరస్కృతి

**గాజాసిటీ, మే 30:** గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హమాస్ తిరస్కరించింది. ఈ విషయాన్ని బిబిసికి ఆ సంస్థ నాయకుడు తెలిపారు. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో జరిపిన చర్చల్లోని అంశాలకు.. ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హమాస్ సజీవంగా ఉన్న 10 మంది బందీలను అప్పగించడంతోపాటు 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు తమ బందీలుగా ఉన్న పాలస్తీనా ఖైదీలను అప్పగించాల్సి ఉంటుంది. వాస్తవానికి హమాస్ వద్ద 58 మంది బందీలు ఉన్నారు. వారిలో కనీసం 20 మంది సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ బలంగా నమ్ముతోంది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. కానీ, ప్రధాని నెతన్యాహూ మాత్రం బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తాను ఆ ఒప్పందానికి అంగీకరిస్తానని చెప్పారు. ప్రస్తుతం గాజాను పూర్తిగా మూసేసిన ఇజ్రాయెల్ మార్చి 18 నుంచి ఎదురుదాడులు కొనసాగిస్తోంది. దీంతో అప్పటివరకు అమెరికా, ఖతార్, ఈజిప్టు సంయుక్తంగా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం నీరుగారిపోయింది. ఇటీవల మే 19 నుంచి మరింత విస్తృతంగా ఇజ్రాయెల్ దళాలు ఆపరేషన్ చేపట్టాయి. అవి గాజాను పూర్తిగా అధీనంలోకి తీసుకొంటాయని నాడు నెతన్యాహూ వెల్లడించారు. గత 10 వారాల్లో దాదాపు 4,000 మంది ప్రజలు గాజాలో మరణించినట్లు హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 కొత్త యూదు ఆవాసాల ఏర్పాటుకు ఇజ్రాయెల్ పచ్చజెండా ఊపింది. అంతేకాదు ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మించిన అవుట్ పోస్టులకూ చట్టబద్ధత కల్పించనుంది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ కీలక నిర్ణయం పాలస్తీనా దేశం ఏర్పడకుండా అడ్డుకుంటుందని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొనడం గమనార్హం. 1967 యుద్ధంలో ఇజ్రాయెల్ వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించింది. అప్పటి నుంచి అక్కడికి ఇజ్రాయెలీ పౌరులను భారీగా తరలిస్తూనే ఉంది. వారికోసం వందల సంఖ్యలో అపార్టుమెంట్లు నిర్మించింది. సకల సదుపాయాలూ కల్పించింది. ఈ తలరింపును వెస్ట్‌బ్యాంక్‌లోని 30లక్షల మంది పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# భారత్‌తో సత్సంబంధాల దిశగా అడుగులు

## కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్



**ఒట్టావా, మే 30:** భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్ నిర్మించుకోవడంపై దృష్టి సారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు దౌత్యపరమైన విషయాల గురించి కూడా వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ చట్టబద్ధమైన పాలనపై ఎప్పటికీ రాజీపడదన్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పచుకోవడంలో ఇది ఒకభాగమని ఆమె వెల్లడించారు. ఇక ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగి ఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి.

కెనడా మాజీ ప్రధాని ట్రూడో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హరీదీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలు నెలకొన్నాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్యసంబంధాలు క్షీణించాయి.

31-05pg6xHMNWJQEV.qxd:31-05pg6xHMNWJQEV.qxd 01/01/01 10:41 AM Page 1





రైల్వే డీజిల్ షెడ్డులో విరిగి పడిన పైకప్పు పెచ్చులు

## రైల్వే డీజిల్ షెడ్డులో విరిగిపడిన పైకప్పు పెచ్చులు

### - ఆందోళన చెందుతున్న కార్మికులు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో మరోసారి పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు ఛాంబర్ బయట ఆఫీస్ సహాయకుడు కూర్చునే ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. భోజన విరామం కావడంతో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7లో గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడిపై స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి తీవ్ర రక్తస్రావంతో మృతిచెందిన సంఘటన మరువక ముందే తాజాగా శుక్రవారం మధ్యాహ్నం డీజిల్ షెడ్డులో పైకప్పు పెచ్చులు విరిగిపడటంతో షెడ్డులో పనిచేసే సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. గతంలో కూడా సీనియర్ డిఎంఇ కార్యాలయంతో పాటు పలు చోట్ల పైకప్పు పెచ్చులు విరిగిపడుతున్నాయని పలువురు కార్మికులు తెలిపారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## కడప-గుంతకల్లు మధ్య ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వేస్ 30,ప్రభాతవార్త** రాయలసీమలోని కడప,అనంతపురం జిల్లాల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జూన్ 2నుంచి కొత్తగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. కడప నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07521ప్రత్యేక రైలు జూన్ 2నుంచి ప్రతిరోజు ఉదయం 7.45గంటలకు కడప నుంచి బయలుదేరి ఎర్రగుంట్ల 8.13/15,కొండాపురం 8.39/40,తాడిపత్రి 9.13/15, గుత్తి 10.03/05,గుంతకల్లుకు 11.15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడప వెళ్లే నెంబర్ 07522ప్రత్యేక రైలు జూన్ 2నుంచి గుంతకల్లు నుండి మధ్యాహ్నం 1.30గంటలకు బయలుదేరి గుత్తి 1.55/57, తాడిపత్రి 2.40/42,కొండాపురం 3.13/15,ఎర్రగుంట్ల 3.43/45,కడపకు సాయంత్రం 5.15గంటలకు చేరుకుంటుంది.

## మరికొన్ని ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తిరుపతి,మధురై,నాగర్ కోయిల్ మధ్య ప్రస్తుతం నడుపుతున్న రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి ఆది,శుక్రవారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07017బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి 29వరకు ప్రతి సోమ,శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07018బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 2నుంచి 30వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి వెళ్లే నెంబర్ 07191రైలును జూన్ 9నుంచి జూలై 28వరకు పొడిగించడంతో పాటు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07192రైలు జూన్ 11నుంచి జూలై 30వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 07435రైలును జూన్ 13నుంచి జూలై 11వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07436రైలును జూన్ 15నుంచి జూలై 13వరకు పొడిగించారు.

## కదిరిదేవరపల్లి పాసింజర్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని అనంతపురం జిల్లా రాయదుర్గం-కదిరిదేవరపల్లి స్టేషన్ల మధ్య జరుగుతున్న రైలుమార్గం భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి పునరుద్దరిస్తు సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను జూన్ 1నుంచి,కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్ రైలును జూన్ 2 నుంచి పునరుద్దరించారు. ఈ రైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య నిర్ణీత వేళల్లో యధావిధిగా నడుపుతున్నట్లు తెలిపారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా..విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** సమకాలీన ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత అందించే దిశగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు సందర్శించారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ లిమిటెడ్ -హైదరాబాద్ సంయుక్తంగా రూపొందించిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను జెఆర్‌సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్‌హబ్ వారి సమన్వయంతో ఏర్పాటుచేసిన ఈబస్సును ఎమెమ్మెల్యే రాజగోపాల్, చైర్మన్ రాఘవేంద్ర పరిశీలించారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, వెబ్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో శిక్షణిస్తున్న నేపథ్యంలో ఈశిక్షణలు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందినప్రత్యేక నిపుణులచే ప్రత్యక్షంగా ప్రాక్టికల్ పద్ధతిలో చేపడుతున్నారు. దీనిద్వారా విద్యార్థులు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీలో ప్రావీణ్యత సాధించగలుగుతున్నట్లు జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు వెల్లడించారు. కాగా కార్యక్రమంలో జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు, వైస్-ప్రిన్సిపాల్ కెవన్ రమేష్, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, లైఫ్‌స్కిల్స్ కాలేజీప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రతినిధి కొత్తమాసు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను సందర్శించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు.

# అర్హులైన ఎస్‌హెచ్‌జి మహిళలకు సకాలంలో అవసరమైన రుణాలు ఇవ్వాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న రుణాలను కావలసిన వారికి ఇవ్వాలని రుణులుమంజూరు చేసేటప్పుడు ఆ సంఘానికి ఉన్న గుర్తింపు,అర్హతను బట్టి రుణాలు ఇవ్వాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వార్షిక రుణ ప్రణాళిక,మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై సెర్ప్ కార్యాలయంలో సీఈఓ వాకాటి కరుణ అధ్యక్షతన బ్యాంకర్లతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న ముఖ్యఅతిధి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణమొత్తం రెండు లక్షలు దాటినట్లయితే వారికి అవసరమైన రుణులు ముద్ర,పిఎంఈజిపి,పిఎంఎఫ్ఎంఈ లేదా ఇతర స్కీమ్‌ల ద్వారా వారికి కావలిసన రుణాలు పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు సభ్యులకు సహకరించాలని కోరారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ది పొందే విధంగా బ్యాంకర్స్ సహకరించాలని ఎస్‌హెచ్‌జి సభ్యుల కుల,ఆదాయ వివరాలను సెర్ప్ అధికారులు బ్యాంక్‌లకు ఇవ్వాలని కోరారు.సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వాకాటి కరుణ మాట్లాడుతూ మహిళలు పొదుపు చేసుకున్న రూ.22వేల కోట్లలో సగం మొత్తం 50శాతం వారికి కావలసినప్పుడు అంతర్గత రుణాలుగా ఉపయోగించుకునే విధంగా బ్యాంకర్స్ సహకరించాలన్నారు.మిగిలిన సగం 50శాతం వారికి అధికమొత్తంలో వడ్డీ వచ్చే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేయడం ద్వారా సంఘ సభ్యులకు అధికవడ్డీ వచ్చే విధంగా బ్యాంకర్లు సహకరించాలని కోరారు.ప్రతినెలా 10వ తేది లోపు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాల వివరాలను సెర్ప్ ఆఫీసుకు పంపించాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారు డిజిటల్ ఎంసిపి ద్వారా వచ్చిన రుణ ప్రతిపాదనలు మాత్రమే అంగీకరించాలని,సంఘ సభ్యులకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు.బ్యాంకర్ లాగిన్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలు త్వరితగతిన క్లియర్ చేయాలని ఆయన ఆదేశించటమైంది.ఈ సమావేశంలో స్త్రీనిధి బ్యాంక్ ఎండి ప్రసాదరావు పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

# యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈనెల 21నుంచి నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కానఫ్రెన్స్ నిర్వహిస్తు ఈ నెల 21నుంచి జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈనెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీస్కెళ్ళేందుకు అధికారులు,ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు.విశాఖపట్నం వేదికగా జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒకొక్క థీమ్‌తో 26జిల్లాలో 26థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని,ఆ కార్యాచరణ ప్రణళికను పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు.రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు,సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ప్రిన్సిపాల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా,

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కారదర్శి సురేష్‌కుమార్,రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా,రాష్ట్ర వైద్య,

ఆరోగ్య,కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్,ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారాన్ని ఖండించిన మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి

**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో ఆరేళ్ల బాలికపై రంగస్వామి అనే రాక్షసుడు అత్యాచారాన్ని చేయడం కలచివేసిందని "ఎక్స్" వేదికగా మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి అన్నారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మానవత్వం మంటగలిసే ఇటువంటి దురాగతాలకు తావులేకుండా నిందుతలకు తగిన శిక్ష వేయాలి. ఘటనపై స్థానిక అధికారులతో సమాచారం తెలుసుకోవడం జరిగింది. నిందితుడిపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలికకు మహిళా కమీషన్ అండగా ఉంటుంది.

సరిగ్గా ఏడాది క్రితం ఇదే జిల్లాలోని హోళగుంద మండలంలో బి.హల్లీ గ్రామంలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం చేసినందుకు బోయ రంగన్న అనే వ్యక్తికి జిల్లా మహిళా స్పెషల్ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై మహిళా కమీషన్ కొరడా ఝులిపిస్తుంది. నిందుతులు ఎంతటి వారైనా సరే చట్టం శిక్ష నుంచి తప్పించుకోలేరు.

వాగు దాటేలోగా ప్రసవించిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్న మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి..

తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోతంగి పంచాయితీ కోసంగి గ్రామానికి చెందిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి తెలిపారు. పురిటి నొప్పులు వస్తున్నాయని తెలిసి ఆంబులెన్స్ కి సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు అయితే అంబులెన్స్ ఆ ప్రాంతానికి చేరుకోలేకపోవడంతో ఆ గర్భిణిని వాగు దాటించే తరుణంలో కాన్పు కావడం విని కలత చెందాను. ఆ తల్లి బిడ్డ వివరాలు తీసుకొని త్వరలోనే ఆ కుటుంబాన్ని పరామర్శిస్తాను. గిరిపుత్రులకు రోడ్డు సౌకర్యాలు, సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని డోలీలో ఆసుపత్రికి తీసుకువెళుతుంటే మార్గమధ్యలోనే మరణిస్తున్న సంఘటనలు, కాన్పులు అవుతున్న ఘటనలు అనేకమైనవి చూశాం. ఇటువంటి ఘటనలు మరో సారి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉంది. అణ్యంపుణ్యం ఎరుగని అడవి బిడ్డలకు అండగా నిలవాలి.

## తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు - రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్




**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా త్వరలో గ్వాలియర్-బెంగళూరు-గ్వాలియర్ మధ్య కొత్త రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమ, తెలంగాణ మీదుగా త్వరలో ప్రారంభం కాబోతున్న ఈ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వే బోర్డు కోచింగ్ విభాగం సంచాలకులు సంజయ్,ఆర్ నీలం ఆదేశాలు జారీ చేశారు. గ్వాలియర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 11086వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు గాల్వియర్ నుంచి బయలుదేరి కాచిగూడ శనివారం సాయంత్రం 5.20/30,ధర్మవరం తెల్లవారుజామున 2.50/55,బెంగళూరుకు ఆదివారం ఉదయం 7.35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గ్వాలియర్ వెళ్లే నెంబర్ 11085వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి ధర్మవరం 7.45/50,కాచిగూడ సోమవారం తెల్లవారుజామున 3.25/35,గాల్వియర్‌కు మంగళవారం ఉదయం 10.25గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో శివపూరి,గుణ,అశోక్ నగర్,బినా,విధిష,బేతుల్,నాగ్‌పూర్,సేవగ్రామ్,చంద్రాపూర్,బల్హార్షా ,సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి,కాజీపేట్,మహబూబ్ నగర్,గద్వాల,కర్నూలు,డోన్,అనంతపురం, హిందూపురం,యలహంక స్టేషన్లలో నిలుస్తాయి.

## సీపెట్ డిప్లొమా కోర్సుల దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సీపెట్ డిప్లొమా కోర్సులకు ధరఖాస్తు గడువును జూన్ ఒకటో తేదీ వరకు పొడిగించినట్లు డైరెక్టర్ సిహెచ్ శేఖర్ తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిసినందున అభ్యర్థులు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఏపి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ సదుపాయం కల్పించిందని, సీపెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 8న నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7893586494 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## మెరుగైన భద్రతా వ్యవస్థ అవసరం

### అలిపిరిలో బహుళ స్థాయి వాహనతనిఖీ సాంకేతికత : డిజిపి హరీష్‌కుమార్‌గుప్త



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాట్లు అవసరం ఉందని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్త ఉద్ఘాటించారు. తిరుమల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ఇప్పుడున్న భద్రతకు అదనంగా అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానంతోబాటు అలిపిరి వద్ద బహుళస్థాయి వాహనతనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ సిస్టమ్,ఆధునిక భద్రత పరికరాలు,సైబర్‌భద్రత బలోపేతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపిగా పూర్తిస్థాయిలో నియమితులైన హరీష్‌కుమార్‌గుప్త శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అదనపుడిజి శాంతిభద్రతలు మధుసూదన్‌రెడ్డి,ఇంటెలిజెన్స్ అదనపు డిజి మహేశచంద్రలడ్డా, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి ఆరిఫ్‌హఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. అంతర్జాతీయస్థాయిలో తిరుమల ప్రాధాన్యతతో ఇక్కడ హైసెక్యూరిటీ అమలుకావాలన్నారు. అదనంగా భద్రత సిబ్బంది నియామకం, అత్యాధునిక పరికరాలు, అలిపిరి తనిఖీ కేంద్రంలో సెన్సార్ పరికరాలు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని అంశాలు అమలుకు ఆమోదం తెలిపారు.

## నాణ్యమైన ప్రమాణాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### - ఎస్వీబిసి అభివృద్ధిపై టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎస్వీబిసిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించడంతో బాటు యువతకు చేరువయ్యేలా కార్యక్రమాలు ప్రసారం జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సూచించారు. ఎస్వీబిసిలో ప్రసారమవుతున్న కార్యక్రమాలు నాణ్యత, అభివృద్ధిపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సమీక్షించారు. సాంకేతిక కంటెంట్ నిపుణులు శ్రీనివాసరెడ్డి,రవికుమార్ ఎస్వీబిసి కార్యక్రమాల ప్రమాణాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చూడాలన్నారు.జెఇఒ ఎస్వీబిసి సిఇఒ వీరబ్రహ్మాం, ఎస్వీబిసి ఓఎస్‌డి పద్మావతితో కలసి ఛానెల్ ప్రతినిదులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి మురుగన్, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అదనపుడిజి మధుసూదన్‌రెడ్డివేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలచరిత్ర ప్రతిబింబించేలా ఎస్వీ మ్యూజియం అభివృద్ధి -టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల కొండ, శేషాచలం, శ్రీనివాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భ వించిన అంశాలపై తిరుమలలోని మ్యూజియంలో చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. టిసిఎస్‌సంస్థ సిఎస్ఆర్ క్రింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. తిరుమల క్షేత్ర వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధిచేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు .శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ బిఆర్‌నాయుడు డిప్యూటీ ఇఒ,ఇన్‌ఛార్జి చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయన, ఆరోగ్యఅధికారి మధుసూదన్,ఏవిఎస్ఒ విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన సందర్శించారు.

ఇక్కడ విగ్రహాలు, స్వామివారి వైబవం తెలిపే విషయాలను గమనించారు.

## దళితబంధు అక్రమాలపై విచారణకు తెలంగాణ సిఎంకు 'గుడ్ గవర్నెన్స్' లేఖ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధికై గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న 'దళితబంధు' రుణ పథకం క్షేత్రస్థాయిలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెస్ ఆరోపించింది. విచారణ జరిపిస్తే మోసాలు బయటపడుతాయని సంస్థ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసారు. మూడేళ్ల క్రితం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేసేందుకు రూ.17,700కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని, అయితే ఐదేళ్లలో రూ.1.7లక్షల కోట్లతో లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించిందని వివరించారు.

ఎంపిక విషయంలో కలెక్టర్లు కాకుండా రాజకీయ నేతలతో చేయడంతో అనుచరులకు ఇచ్చినట్లు విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. అసలు లబ్ధిదారులకు అందకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో చెడు ప్రచారం జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. దళితబంధు పథకాన్ని మొదటగా తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలో అమలు చేశారు. ఇక్కడ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విచారణ చేయగా 52 కుటుంబాలు ఉంటే 73 మందికి అందజేసినట్లు అధికార లెక్కలు ఉండడంతో మోసాలకు పాల్పడుతున్నారని నిర్ధారణకు వచ్చినట్లు లేఖలో ప్రస్తావించారు.

31-5P□g7exHMNWJQEffffff.qxd:31-5P□g7exHMNWJQE.qxd 01/01/01 10:28 AM Page 1





సెస్ ఆడిటోరియంలో ఫ్యాక్ట్‌షీట్లను విడుదల చేస్తున్న మంత్రి సీతక్క

## గ్రామీణప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

### ఫ్యాక్ట్‌షీట్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), మే 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలని, వాటి ద్వారానే ప్రభుత్వం ప్రత్యేక పాలసీలను తీసుకువచ్చి బడ్జెట్ కేటాయింపులు చేసే ఆస్కారం ఉంటుందని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆధ్వర్యంలో పేదరికం, అసమానతలపై దృష్టి సారించి ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభ్యాసం, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, పని, కుటుంబ జీవితాలు, గృహ లక్షణాలు వంటి అంశాలపై జరిపిన అధ్యయనాలకు సంబంధించి ఫ్యాక్ట్ షీట్స్‌ను శుక్రవారం బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ సెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు అధ్యయనాలు ప్రభుత్వాలకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు, సమాజ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఈ అధ్యయనాలు తెలియజేస్తాయని తద్వారా ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత మేర కేటాయింపులు చాలనేది స్పష్టత వస్తుందన్నారు. దీంతో అసమానతలను రూపుమాపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తరుపున గిరిజన ప్రాంతాల్లోని 14,18ఏళ్ల లోపు చిన్నారులకు చిక్కీల రూపంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.

## ఎయిర్‌పోర్టులో 10 కిలోల గంజాయి స్వాధీనం

**శంషాబాద్, మే 30, ప్రభాతవార్త:** బ్యాంకాక్ నుండి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అధికారులు పది కిలోల గంజాయి స్వాధీనం చేసు కున్నారు. ఈ సంఘటన శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో చోటు చేసుకున్నది. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వస్తున్న థాయ్ ఎయిర్‌లైన్స్ 329 నంబర్ గల విమానంలో వచ్చిన ప్రయాణికుని వద్ద గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టుబడిన నిందితుడి వద్ద 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాల్లో అబ్కారీ కొలువుల పేరిట అమాయకులకు టోకరా.. మోసగాడి అరెస్టు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ ఉద్యోగాల పేరిట అమాయకులను మోసం చేసిన వైనం వెలుగు చూసింది. పలువురు ఆ మాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నకిలీ ఐడి కార్డుతో పాటు, నకిలీ అపాయింట్‌మెంట్ లేఖలను కూడా ఇచ్చిన మోసగాడిని జిల్లాలోని ఒకట వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని అల్వాల్‌కు కాలనీకి చెందిన విజయ్‌కుమార్ అనే నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిరుద్యోగులను ఈ మోసగాడు తెలివిగా మోసం చేసి పది లక్షల రూపాయలకు పైగా కాజేసినట్లు తేలిందని పోలీసులు వెల్లడించారు. విజయ్‌కుమార్ వద్ద నుంచి సెల్‌ఫోన్‌తోపాటు పలు పత్రాలను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్‌లో ఇతనికి సహకరించిన రమేష్ అనే మరో మోసగాడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు. ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరారు.

## వైకాపా పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించండి

**గుంటూరు తూర్పు, మే 30 ప్రభాతవార్త :** గత వైకాపా పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుకు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, వాళ్ళు చేసిన



పాపాలు ఇప్పుడు ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని వీటిపై వెంటనే విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కోరారు. నగరపాలక సంస్థ పాలక వర్గంలో జరిగిన అనేక పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందన్నారు. నాటి పాలకవర్గంలోని కొందరు వైకాపా నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రజాధనాన్ని దోచుకోవడం పెద్ద నేరం మాత్రమే కాదని మహాపాపం కూడా అన్నారు. నాడు జరిగిన రోడ్లు, డ్రైనేజీ, కల్వర్ట్‌ల వంటి నిర్మాణాల్లో అధిక పనులు నాసిరకంగా జరిగాయని, ఇప్పుడవి ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి గాలికే విద్యుత్ స్తంభం పడిపోయిందంటే వాటి నిర్మాణం ఎంత నాసిరకంగా జరిగిందో అర్ధమవుతుందన్నారు. స్తంభం కూలిన సమయంలో అక్కడ జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇలాంటి డొల్ల తనంతో నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లపై, వారికి సహకరించిన అధికారులు, క్వాలిటీ కంట్రోల్ వారిపై విచారణ అనంతరం చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జవాబుదారీతనం, పారదర్శక పాలనతో రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నారన్నారు. వీరి స్ఫూర్తితో అధికారులు, పాలకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అదే సుపరిపాలన అందించాలని జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జనసేన నగర నాయకులు మహబూబ్‌బాషా, కోలా అంజి, పడిసపోగు రమేష్, నండూరి స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి బార్‌లో జరిగిన ఘర్షణలో ఓ యువకుడు మృతి



**మంగళగిరి, మే 30, ప్రభాతవార్త :** మంగళగిరిలోని ఓ వైన్ షాప్ లో జరిగిన ఘర్షణ లో తీవ్రగాయాలు పాలైన చిన్న కాకాని కి చెందిన రవిచంద్ర అనే యువకుడు ఎయిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కొద్ది సేపటి క్రితం మృతి చెందాడు. శుక్రవారం రాత్రిమద్యం మత్తులో రెచ్చిపోయిన కొందరు యువకులు మంగళగిరి ఆటోనగర్ వద్ద గల ఓ బార్ అండ్ రెస్టారెంట్లో భీభత్సం సృష్టించి ఓ యువకుని ప్రాణం బలి తీసుకున్న ఘటన చోటు చేసుకుంది.ఏడు, ఎనిమిది మంది యువకులు మద్యం మత్తులో బార్ షాపులో వీరంగం సృష్టించి బార్ కు వచ్చిన వారిపై విచక్షణ రహితంగా దాడి కి దిగినట్లు తెలుస్తుంది.బార్ అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేసి బార్ సిబ్బందిపై కూడా దాడి చేసినట్లు సమాచారం. బార్ అండ్ రెస్టారెంట్ పరిసరాలు రక్తపు మడుగులో తడిసిపోయాయి.దాడి చేసి పారిపోయిన యువకులు. ఎవరు అనేది ఇంకా తెలియలేదు. సేకరించిన సమాచారం మేరకు ఈ దుశ్చర్యకు పాల్పడిన యువకులు నంబూరు, చిన్న కాకాని ప్రాంతానికి చెందిన వారు అయి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అలాగేయువకుడిని వారితో మంగళగిరి పాతబస్టాండ్ రోడ్డు ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారని సమాచారం. మంగళగిరి పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రతి ఐటిడిఏలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ప్రతి ఐటిడిఏ పరిధిలో ట్రైబల్ మ్యూజి యం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రీడింగ్‌హాళ్లు ఏర్పాటు చేయాలని పం చాయతీరాజ్ శాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్లతో ఆమె సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రథమ ప్రాధామ్యంగా తీసుకోవాలని, రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజవంతంగా చేసి చూపించాలన్నారు. అంతే కాకుండా పాఠశాలలు తెరిచేలోపు వాటి మరమ్మ తులను పూర్తి చేయాలన్నారు.

ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగులు, వంకల మీద బ్రిడ్జిలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఆదివాసం గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందచేయాలన్నారు. మేడారం జాతరకు అవసరమైన రహదారులు నిర్మా ణం, మౌలిక వసతులు కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మరింత నిబద్ధత, అంకిత భావంలో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అంకిత భావతంతో పనిచేసిన ఐటిడిఎ పిఒలను మంత్రి సీతక్క సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఏటూరునాగారం ఐటిడిఎ పిఒ చిత్రామిశ్రా, ఉట్నూరు ఐటిడిఎ పిఒ కుష్బుగుప్తా, ఐటిడిఎ భద్రాచలం పిఒ రాహుల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల ఫలితాలు విడుదల

### సదస్సులు ముగిసేలోగా జిపిఒల నియామకం

### మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి



**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జిపిఒ) నియామకం జరుగు తుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నా రన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవం తంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వ హించారు. శుక్ర వారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోరాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శాంతిభద్రతల రక్షణలో పోలీసులు రాజీ పడొద్దు

### కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరుపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి జితేందర్ శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరును సమీక్షించారు. జిల్లా పోలీసు విభాగం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐజి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు ఎస్‌పి రాజేష్ చంద్ర సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చిన డిజిపి జితేందర్‌కు జిల్లా పోలీసు విభాగం తరపున గౌరవవందనం లభించగా.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణసహా అనేక అంశాల్లో తెలంగాణ పోలీసు విభాగం దేశంలో మొదటి స్థానంలో ఉందని, ఇందులో కామారెడ్డి పోలీసుల పాత్ర కూడా ఉందని తెలిపారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఆయన కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు రాజీ పడకూడదని, నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల కట్టడికి కఠినంగా వ్యవహ రించాలని డిజిపి కోరారు.

జిల్లాలో ప్రతీ సబ్ డివిజన్, ప్రతీ సర్కిల్‌ల వారిగా సమీక్షలు నిర్వహించిన డిజిపి ఆయా ప్రాంతాలలో వున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ముఖ్యమైన కేసుల పురోగతిని అడిగి తెలుసు కుని, తగిన సూచనలు చేశారు. నేరాలు జరిగిన తరువాత విచారించే బదులు అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు.

ప్రజలు ఎల్లవేళలా శాంతితో కూడిన సమాజాన్ని కోరుకుంటా రని, ఈ విషయంలో పోలీసుల పాత్ర కీలకం అని ఆయన అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల విధి అని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పోలీసులు గౌరవించాలని, ప్రతీ కేసులో విచారణ పక్కాగా జరగాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆ యన కోరారు. ఈ విషయంలో హైవే అథారిటీ, రవాణా శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు జిల్లా ఎస్‌పి రాజేష్ చంద్ర జిల్లా పోలీసు విభాగం పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కాగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంద ర్శించిన డిజిపి జితేందర్‌ను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి సిబ్బంది

### అభినందించి, సన్మానించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజి ఎస్‌ఆర్‌టిసి) సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి తమ బ్యాగులను, విలువైన వస్తువులను మరచిపోయిన ప్రయాణికుల తిరిగి భద్రంగా అందజేశారు. అలా అందజేసిన ఆర్‌టిసి సిబ్బందిని సంస్థ ఎండి విసి సజ్జనార్ శుక్రవారం వారిని బస్‌భవన్‌కు పిలిపించుకుని అభినందించడమే కాకుండా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వెంకన్న, సిటిఎం (కమర్షియల్) శ్రీధర్, సిపిఎం ఉషాదేవి పాల్గొన్నారు. ఈ నెల 25న సూర్యాపేట హైదరాబాద్ మార్గంలో వెళ్తోన్న బస్సులో ప్రయాణికురాలు తన బ్యాగ్‌ను మరిచి పోయారు. బస్సు సూర్యాపేట బస్‌స్టేషన్‌కు చేరుకోగానే ఆ బ్యాగ్‌ను కండక్టర్ కె అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్‌ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. అనంతరం ఆర్‌టిసి అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోయారు. ఈ నెల 15న బస్సు ఎయిర్ పోర్ట్ నుంచి లింగపల్లికి వస్తుండగా



అల్విన్ క్రాస్‌రోడ్ వద్ద ఆ బ్యాగ్‌ను డ్రైవర్ ముబిన్ గుర్తిం చారు. దానిని మియాపూర్-2 డిపో అధికారులకు అందజేశారు.

మరొక ఘటనలో ఎయిర్‌పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయా ణికుడు బ్యాగ్‌ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నా యి. వాటిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న ఈ ఘటన జరిగిందని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్-2 డిపోలకు చెందిన సిబ్బంది కె అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్‌ను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అభినందిం చారు. వారందరినీ హైదరాబాద్ బస్ భవన్‌కు పిలిపించుకుని ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 19 లక్షల విలువైన బ్యాగ్‌లను ప్రయాణికులకు అంద జేయడం ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీకి నిదర్శ మని సజ్జనార్ అన్నారు. ఆర్‌టిసి సిబ్బంది ఒక వైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొని యాడారు.

# స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరిట రూ. 150 కోట్లకు కుచ్చుటోపి

### జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు బారులు తీరిన బాధితులు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 30, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టుబడులు పెడితే లక్షకు లక్ష లాభం మీ పెట్టుబడికి భరోసా భారీ ప్రకటనలతో ఒక స్టాక్ ఎక్స్ఛేంజ్ పేరుతో ఘరాన మోసానికి పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలంరేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్వాతి, బాలాజీలు పెన్‌గ్విన్ చాటింగ్ స్టాక్ మార్కెట్ కంపెనీ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు.

ఈ పేరు ద్వారా అమాయకులను బురిడి కొట్టించి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కొద్ది రోజుల్లోనే లక్షకు లక్ష తిరిగి ఇస్తామని మొదట పెట్టుబడి పెట్టిన లక్ష రూపాయలకు కంపెనీ గ్యారెంటీ ఉంటుందని నమ్మించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ కంపెనీకి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని పెట్టుబడుదారులను నమ్మించారు. కంపెనీలో కేవలం 150మందికే స్థానం ఉందని, ఆలోచించినా ఆశాభంగం అని ప్రకటనలు గుప్పించడంతో పొట్టపట్టుకుని కూడబెట్టిన డబ్బులు ఈ కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. కొన్ని సంవత్సరాల వరకు అధిక వడ్డీని వినియోగదారులకు అందిస్తూ పెట్టుబడిదారులను నమ్మించారు. దీంతో కంపెనీ కోట్ల రూపాయలకు పడగెత్తడంతోపాటు వినియోగదారులతో కిటకిటలాడింది.

గత కొద్దిరోజులుగా కంపెనీ వ్యవహారంపై అనుమానం వచ్చిన వినియోగదారులు తమ పెట్టుబడులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఒక్కసారిగా కంపెనీ మూతపడింది. ఉన్నట్టుండి కంపెనీ మూతపడడంతో దిక్కుతోచని వినియోగదారులు పోలీసలను ఆశ్రయించారు. ఒకరితరువాత ఒకరిగా వందలమంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో పోలీసులు కూడా ఖంగుతిన్నారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకుని స్వాతి బాలాజీలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

### 38,758 మంది దరఖాస్తు

### కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేజ్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎడ్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 7,218 మంది పురుషులు ఉండగా, 31,539 మంది మహిళలున్నారు. పరీక్షను జూన్ 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని.. పరీక్షా కేంద్రంలోనికి పరీక్షకు 2 గంటల ముందు నుంచే అనుమతిం చనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## జంతువుల రవాణా సవ్యంగా జరిగేలా చూడాలి

### ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న బక్రీద్ సందర్భంగా జంతువుల రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషన ర్లను డిజిపి జితేందర్ ఆదేశించారు. పలు సందర్భాలలో పశువులు ముఖ్యంగా ఆవులతో పాటు చిన్న వయస్సులో వున్న లేగ దూడలను కొందరు అక్రమంగా రవాణా చేస్తుంటారని, వీటి ని ఆపేందుకు ఇంకొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని, ఇలాంటి ఘటనలు ఆయా ప్రాం తాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని డిజిపి తెలిపారు. ఈ మేరకు డిజిపి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జంతువుల రవాణా అంతా నిబంధన ల మేరకే జరగాలని, ఎక్కడా వీటి ఉల్లంఘన వుండకూడదని, ప్రతీచోట వెటర్నరీ వైద్యులు అందుబాటులో వుండాలని, వారి అనుమతి తరువాతే రవాణా జరగాలని డిజిపి ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా గతంలో కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ఉదంతాలు వున్నందునా పోలీసు అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా ఎవరైనా చట్టాన్ని ధిక్కరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు.




సిఐటియు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

## శ్రామికవర్గ పోరాటాలకు కేంద్రం సిఐటియు నూతన కార్యాలయం

### సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 30, ప్రభాతవార్త:** శ్రామిక వర్గ పోరాటాలకు కేంద్రం సీఐటియూ నూతన కార్యాలయమని సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని రిసాలగడ్డలో సీఐటియూ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐటియూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటియూ సీనియర్ నాయకులు పి.రాజారావు జెండా ఆవిష్కరించారు. చుక్క రాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో తపన్‌సేన్ మాట్లాడుతూ సీఐటి యూ కార్యాలయం మొత్తం కార్మికుల నుండి వసూలు చేసిన నిధితోనే కట్టటం జరిగిందని, కార్మికులు ఇలా నిధిని ఇవ్వటం అభినందనీయమన్నారు. దేశంలో పాలకులు అవలంభిస్తున్న విధానాలు ప్రజలు, కార్మికుల మధ్య కుల మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేసేవిగా ఉంటున్నాయని విమర్శించారు.

## ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

### పరారీలో నిందితుడు

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), మే 30, ప్రభాతవార్త:** పార్కింగ్ చేసిఉన్న కారును తాకించాడనే కోపంతో ఓ వ్యక్తిని చితకబాదగా అతడు మృతి చెందాడు. ఈ విషయంపై అపార్టుమెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. కాగా ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్ కాలనీ వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో ఈనెల 21న ఈ ఘటన జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి(48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటున్న పూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ రాజమండ్రి నుంచి వచ్చాడు. అతడు తన కారును అపార్ట్‌మెంట్ వద్ద పార్కు చేశాడు. ఆ తర్వాత వచ్చిన నాగిరెడ్డి కూడా అతడి కారు వెనక తన కారు పార్కు చేశాడు. అయితే కృష్ణ తిరిగి వెళుతుండగా ఆయన కారుపై గీతలు కనిపించడంతో నాగిరెడ్డిని పిలిపించాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా జరిగిన దాడిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డికి బలమైన గాయాలు కాగా బాధితుడిని ఆస్పత్రికి తరలించగా పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా అదేరోజు రాత్రి మృతుడు నాగిరెడ్డి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసి పదిరోజులు దాటినా వారు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇదిలా ఉండగా నాగిరెడ్డిపై దాడిచేసి అతని మరణానికి కారణమైన నిందితుడు కృష్ణ అదేరోజు పారిపోగా కామాక్షి కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం నాగిరెడ్డి మృతదేహాన్ని ఆయన సొంత గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతుడు నాగిరెడ్డి (ఫైల్)




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా, న్యాయవాది అతుల్ అగర్వాల్, శ్రీనివాస్ తదితరులు


## అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం వల్లే 17 మంది ప్రాణాలు పోయాయి

### గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరపాలి: బాధిత కుటుంబసభ్యులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఇటీవల గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని, అగ్నిమాపక శాఖ నిరక్ష ్యం వల్లే 17 మంది తమ కుటుంబసభ్యుల ప్రాణాలు కోల్పోయా రని బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గోషామహల్ నివాసి శ్రీనివాస్, న్యాయవాది అతుల్ అగర్వాల్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ఈ అగ్నిప్రమాదంలో తల్లిదండ్రులు, సోదరుడు, బాబాయి కుటుంబాలతోపాటు తన కూతుర్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ఇన్ని రోజులైనా ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యంగా మాట్లాడడం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అందుకే మీడి యా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం ఇప్పటివరకు తమని సంప్రదించలేదని ఇంత పెద్ద ఘటన జరిగి నప్పటికీ ప్రభుత్వ అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# పూజ, గుల్వీర్, నందినికి గోల్డ్ మెడల్స్



పూజ




అగసర నందిని




గుల్వీర్ సింగ్

### పారుల్‌కు రజతం

### 18 పతకాలతో రెండో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 భారత్ ఖాతలో మరో 3 స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ భారత్ 18 పతకాలతో రెండో స్థానంలో ఉంది. దక్షి ణ కొరియాలోని గుమిలో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ నాల్గవరోజున పూజ, అగసర నందిని, గుల్వీర్ సింగ్‌లు స్వర్ణ పతకాలను దక్కిం చుకోగా, పారుల్‌చౌదరి రజతం సాధించింది. మహిళల హైజంప్‌లో భారత అథ్లెట్ పూజ స్వర్ణం సాధించింది. దీంతో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయ మహిళా హైజంపర్‌గా నిలిచింది. పూజా సీజన్‌లో అత్యుత్తమ 1.89 మీటర్లు ఎగిరి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె ప్రయత్నం ఆమె సొంత అండర్20 జాతీయ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఆ తర్వాత 18 ఏళ్ల ఆమె సీనియర్ జాతీయ రికార్డును సమం చేయడానికి 1.92 మీటర్లు ప్రయత్నించింది కానీ తప్పిపోయింది. ప్రస్తుత రికార్డు 1.92 మీటర్లు సహానా కుమారి 2012లో నెలకొల్పింది.

పూజకు ముందు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో హైజంప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న బాబీ అలోసియస్ ఏకైక భారతీయ మహిళ. 2000 సంవత్సరంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణం, 2002 లో రజతం సాధించింది. ఇక ఆసియాడ్ కాంస్య పతక విజేత నందిని అగసర సంచలనాత్మక ఫైనల్‌ల్యాప్ ప్రయత్నంతో హెప్టాథ్లాన్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్ ఈవెంట్ అయిన 800 మీటర్ల కంటే ముందు చైనాకు చెందిన లియు జింగీ కంటే 54 పాయింట్ల వెనుకబడి ఉన్న స్వింగ్ భారత క్రీడాకారిణి 5941 పాయింట్ల వ్యక్తిగత అత్యుత్తమ స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకో వడానికి తిరిగి దూసుకెళ్లింది. ఈ 800 మీటర్ల పరుగు పందెంలో నందిని 2:15.54 సమయంలో 885 పాయింట్లు సాధించగా, లియు 2:24.87 సమయంలో 759 పాయింట్లు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఇక గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు, ఉత్కంఠభరిత మైన పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు.

జాతీయ రికార్డు హోల్డర్ 13:24.77 సమయంతో థాయిలాండ్‌కు చెందిన కీరన్ టుంటివేట్ (13:24.97) మరియు జపాన్‌కు చెందిన నాగియ మోరి (13:25.06)లను అధిగమించాడు. ఈ విజయం గుల్వీర్‌కు సంచలనాత్మక డబుల్ పత కాన్ని అందించింది, అతను అంతకుముందు 10,000 మీటర్లలో ప్రారంభ రోజున 28:38.63 సమయంతో స్వర్ణం సాధించాడు. అలాగే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో పారుల్‌చౌదరి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సింగపూర్ ఓపెన్ టోర్నీలో.. సెమీఫైనల్స్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ

### వరల్డ్ నంబర్ 1 మలేసియా జోడీ చిత్తు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు చేరారు. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 1, మలేషియా ద్వయం గో స్జే ఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై వరుస గేమ్‌ల విజయంతో సింగపూర్ ఓపెన్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లి ఈ సీజన్‌లో తమ తొలి టైటిల్‌ను సాధించే లక్ష్యంతో ఉంది. ఈ మ్యాచ్ మొదటి నాలుగు పాయింట్లలో రెండు సర్వీస్ ఫాల్ట్‌లతో ప్రారంభమైంది. ఈ రెండు జట్లు ప్రారంభ అవకాశంలో కోణీయ రిటర్న్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించడంతో పోటా పోటీగా పోరు సాగింది. ఫలితంగా, స్కోరు 1-1 నుండి 7-7కి సమానంగా కదిలింది, తర్వాత విరామ సమయానికి భారత జట్టు మూడు పాయింట్ల పెరుగుదలను పొందింది, సాత్విక్ సర్వ్‌ను మరియు మూడవ షాట్‌ను డిక్టేట్ చేశాడు. సాత్విక్ సర్వీస్ తప్పిదానికి పాల్పడే ముందు భారత జంట 15-11తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఒత్తిడిని కొనసాగించింది. అయితే ప్రత్యర్థి జట్టులోని ఇజ్జుద్దీన్ జంప్ స్మాష్‌తో 13-15తో అంతరాన్ని తగ్గించాడు. సాత్విక్ చేసిన దారుణమైన ఫోర్‌హ్యాండ్ స్మాష్ భారత్‌ను 18-15తో ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఇజ్జుద్దీన్ ఒక వైడ్ కొట్టగా, అంతకుముందు లాంగ్ షాట్ పంపిన చిరాగ్ స్ట్రెయిట్ స్మాష్‌తో తనను తాను తిరిగి పొంది మూడు గేమ్ పాయింట్లు సాధించాడు. గోహ్ సర్వీస్ రిటర్న్‌ను నెట్‌లోకి త్రోచేయడం ద్వారా ఇండియన్స్‌కు తొలి గేమ్ మరియు తొలి ఆధిక్యం లభించింది. ఇక రెండవ గేమ్ ప్రారంభంలో చిరాగ్ కొన్ని తప్పిదాలు చేశాడు, కానీ భారత ఆటగాళ్లు హైస్పీడ్ ఎక్స్ఛేంజ్‌లలో వేగం కొనసాగించడంలో బాగా రాణించడంతో స్కోరు 6-6తో ఉంది. ఆ తర్వాత సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి, ప్రత్యర్థి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. చిరాగ్ చేసిన బాడీ స్ట్రో ఇజ్జుద్దీన్ బలహీనంగా నెట్‌లోకి రిటర్న్ చేయడంతో, విరామ సమయానికి భారత్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత నెట్ వద్ద పదునైన బ్యాక్‌హ్యాండ్ భారత జట్టును 15-9కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సాత్విక్ ఉరుములతో కూడిన స్మాష్‌తో స్కోరును 16-10కి పెంచాడు. భారత జట్టు కొన్ని అనవసర తప్పిదాలు చేసినప్పటికీ, సాత్విక్ మరోసారి పునరాగమనం చేసి ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. ప్రత్యర్థుల మరో తప్పిదం తర్వాత సాత్విక్, చిరాగ్ ద్వయం విజయాన్ని ఖాయం చేసుకుంది.

## సెంచరీ లేకుండా 400 రన్స్

### 238 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వన్డేలో ఇంగ్లండ్‌జట్టు చరిత్రసృష్టించింది. బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. అయితే ఒక్క ప్లేయర్‌కూడా సెంచరీ చేయకుండా ఇంగ్లండ్ 400 పరుగులుచేసిన తొలి జట్టుగా రికార్డు కెక్కింది. మూడు వన్డేలసిరీస్‌లో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఫీట్ సాధించింది. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డక్కెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా, జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) విలువైన పరుగులు చేశారు. వన్డే క్రికెట్ చరిత్రఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ రెండు రికార్డ్‌లను తమ పేరిట లిఖించుకుంది. కాగా 401 పరుగుల భారీ లక్ష్యఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది.


## హాకీ ఆసియా కప్‌లో..

# పాకిస్థాన్‌కు గుడ్ బై!

### భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఉద్రిక్తతల కారణంగా ఈ ఏడాది భారత్‌లో జరిగే ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై తీవ్ర సందేహం నెలకొంది. పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన 2016 జూనియర్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా భారతదేశంలో బహుళ దేశాల ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఆ ఈవెంట్‌లో పాకిస్తాన్ జట్టు స్థానంలో మలేషియా వచ్చింది. మళ్లీ ఇటీవల భారత్, పాక్ మధ్య కాల్పులు జరిగి, ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆసియా హాకీ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతుంది. ఆతిథ్య భారతదేశం, పాకిస్తాన్, జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్ మరియు చైనీస్ తైపీదేశాలు వచ్చేఏడాది నెదర్లాండ్స్ మరియు బెల్జియంలో జరగనున్న ప్రపంచ కప్‌కు అర్హత టోర్నమెంట్ అయిన ఈ 12వ ఎడిషన్ కాంటినెంటల్ షోపీస్‌లో పాల్గొననున్నాయి. భారత్ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ భారతదేశానికి వచ్చేందుకు అనుమతి లభించకపోతే, టోర్నమెంట్‌ను ఏడుజట్లతోకూడిన వ్యవహారంగా చేయాలా లేదా ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయడానికి కొత్త జట్టును తీసుకు రావాలా అనేది ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది.

# నార్వే చెస్ ఓపెన్ టోర్నీ ఛాంపియన్ గుకేష్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ నార్వే చెస్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాతో జరిగిన ఉత్కంఠభరితమైన ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో గుకేష్ విజేతగా నిలిచాడు, కానీ మరో భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. శుక్రవారం జరిగిన తన భారత ప్రత్యర్థి గుకేష్‌తో జరిగిన రౌండ్ 4 గేమ్‌లో ప్రపంచ 3వ నంబర్ కరువానా చాలా వరకు పావు ఆధిక్యాన్ని పొందాడు, అయితే గుకేష్ అద్భుతమైన రక్షణ నైపుణ్యాల కారణంగా ఫాబియానో నాలుగు గంటలకు పైగా ఉత్కంఠభరితమైన పోరులో దానిని గణనీయమైన ఆధిక్యంగా మార్చుకోలేకపోయాడు. గుకేష్ తెల్లటి పావులతో ఆడుతూ, ఆర్మగెడాన్‌లో మూడు నిమిషాల భారీ ఆధిక్యాన్ని సాధించాడు. క్లాసికల్ స్లగ్‌ఫెస్ట్ సమయంలో క్లిష్ట పరిస్థితి నుండి బయటపడిన తర్వాత, భారత ఆటగాడు కరువానాను అధిగమించి ఆట నుండి 1.5 పాయింట్లు తీసుకున్నాడు. ఈ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్‌లో గెలిస్తే ఆటగాళ్లకు మూడు పాయింట్లు లభిస్తాయి, డ్రా అయితే ఒక్కొక్కరికి ఒక పాయింట్ లభిస్తుంది. అయితే, ప్రతిష్టంభనను ఛేదించడానికి ఆటగాళ్ళు వెంటనే ఆర్మగెడాన్ టైబ్రేక్ ఆడాల్సి వచ్చింది. చివరకు గుకేష్ గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచాడు.

ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు నకమురాపై మూడో రౌండ్‌లో అద్భుతమైన క్లాసికల్ విజయం తర్వాత కరువానాపై తాజాగా జరిగిన ఉత్కంఠభరితమైన విజయం తర్వాత గుకేష్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ కార్ల్‌సెన్ నేతృత్వంలోని ఆరుగురు ఆటగాళ్ల ఫీల్డ్‌లో 4.5 పాయింట్లతో ఉన్నాడు. కాగా ప్రపంచ నంబర్ 1 కార్ల్‌సెన్ భారత నంబర్ 2 ఎరిగైసితో జరిగిన ఎండ్ గేమ్‌లో తన వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను నల్లటి పావులతో ఆడి మూడు పూర్తి పాయింట్లు సాధించాడు. రౌండ్ 3లో కరువానా చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు రోజుల్లో 4వ రౌండ్‌లో ఎరిగైసికి ఇది రెండో ఎదురుదెబ్బ.

# సెన్సెక్స్, నిఫ్టీలకు స్వల్ప నష్టాలే!




### వారాంతంలో ఈక్విటీల్లో అనిశ్చితి


**ముంబయి, మే 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు వారాంతంలో దిగువన ముగిసాయి. వారం మొత్తం అప్రమత్తపు సూచీలు, ఏకీకృత జాగ్రత్తలతోనే నడిచాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా మార్చి త్రైమాసిక ఫలితాలపై ఫోకస్ పెంచారు. అలాగే నాలుగోత్రైమాసికం జిడిపి గణాంకాలపైనా దృష్టిసారించడంతో ఆచితూచి కొనుగోళ్లు జరిపారు. వీటికితోడు ప్రపంచ వాణిజ్యం, స్టాక్ సూచీల్లోని అనిశ్చితి కూడా కొంత తోడయింది. వీటిలో ప్రధానంగా అమెరికా సుంకాలు కూడా ఉన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 81,451.01 పాయింట్లవద్దముగిసింది. 182.01 పాయింట్లు దిగజారింది. ఒకదశలో 81,698.21నుంచి 81,286.45 మధ్యలోనే ఊగిసలాడింది. అదేవిధంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 24,750.70 పాయింట్లవద్ద ముగిసింది. 82.90 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో కొంతమేర 24,863.95 పాయింట్లనుంచి 24,717.40 పాయింట్లమధకూడా ట్రేడింగ్ జరిగింది. ప్రత్యేకించి వారాంతంలో కీలక రంగాల్లో సూచీలు కొంతమేర నష్టాల్లోనే ముగిసాయి నిఫ్టీ ఐటిసూచీ 1.12, మెటల్ 1.07, ఆటో 0.98 శాతం చొప్పున నష్టాలు చవిచూసాయి. ప్రపంచ మార్కెట్ల ధోరణులు, ఎగుమతి ఆధారిత రాబడులే ఇందుకు మూలం అని తేలింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ భారీగాపెరిగింది. 2.88 శాతంపెరిగి మహారాష్ట్ర బ్యాంకు యుకో బ్యాంకులు రెండూకూడా స్థిరాస్తిప్రమాణాలు మెరుగు పడటంతో కొంతమేర పెరిగాయి. నిఫ్టీ మీడియా సూచలో ఎంపికచేసిన కౌంటర్లు మెరుగయ్యాయి. ఆర్థికసేవలరంగం స్వల్పంగా లాభపడింది నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.06 శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో ఎటర్నల్ 4.98, ఎస్‌బిఐ 1.80, హెచ్‌డిఎఫ్‌సి 0.94శాతం, ఎల్అండ్‌టి 0.58, డాక్టర్ రెడ్డీస్ 0.22శాతం పెరిగాయి. ఇక నష్టాల్లో బజాజ్ ఆటో 3.10, హిందాల్కో 2.27, శ్రీరామ్‌ఫైనాన్స్ 1.90, హెచ్‌సిఎల్ టెక్ 1.81, టెక్ మహీంద్ర 1.69శాతం క్షీణించాయి. మొత్తంగా చూస్తే ఎన్ఎస్ఇ ప్రతికూలంగానేఉంది. నిఫ్టీలో 1581 స్టాక్స్ క్షీణిం చాయి. 1299 స్టాక్స్ లాభపడితే 75 స్టాక్స్ స్థిరంగా ట్రేడ్ అయ్యాయి. మొత్తం ఎన్ఎస్ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ టర్నోవర్ మొత్తం 5.18 లక్షలకోట్లుగా నిలిచింది.

### ముత్తూట్‌కు కలిసొచ్చిన ఆర్బీఐ ఆదేశాలు!

**ముంబయి, మే 30:** ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు సుమారు ఏడుశాతానికిపైగా పెరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్‌బిఐకి జారీచేసిన సూచనలే ఇందుకు కీలకం అని తేలింది. రిటైల్ రుణాల రంగంలో బంగారం తాకట్టు రుణాల నిబంధనలు సడలించింది. ఆర్థికసేవల విభాగం రెండులక్షలకు లోబడి రుణాలు తీసుకునేవారిని మినహాయించాలని సూచించింది. ముత్తూట్ ఫైనాన్స్ లోన్‌బుక్‌లో 63శాతం మూడులక్షలలోపు రుణాలే ఉంటాయి. 2026 జనవరినుంచి ఈ నిబంధనలు అమలుచేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. ముసాయిదా రూల్స్‌లో ఆర్బీఐ తాకట్టు రుణాలిచ్చే బ్యాంకర్లు రుణవిలువ, తాకట్టు విలువ నిష్పత్తి 75శాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. మొత్తం రుణకాలపరిమితికి వర్తిస్తుంది. బ్యాంకర్లు బంగారం తాకట్టురుణాల్లోకూడా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశించింది. దీనితో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.9శాతంపెరిగి 2207.70కి చేరాయి. అయితే ఎన్ఎస్ఇ నిఫ్టీలోమాత్రం స్వల్పంగా క్షీణించాయి. గడచిన 12నెలల్లో ఈకంపెనీ షేర్లు 31.51 శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 3.05శాతంపెరిగాయి. మొత్తం ట్రేడ్ అయినషేర్లు 30రోజుల సగటుతో చూస్తే 4.5 రెట్లు పెరిగాయి. సూచీ సగటు వెయిటేజి 54.87గా నిలిచింది. మొత్తం 25 మంది స్టాక్ ఎనలిస్టుల్లో 15 మంది కొనుగోలుచేయవచ్చని, ఆరుగురు నిలిపి ఉంచుకోవచ్చని, నలుగురు మాత్రం ఉన్నస్టాక్ అమ్ముకోవచ్చని సూచించారు.

# జూన్ నుంచి మారుతున్న కొత్తరూల్స్!


**ముంబయి,మే 30:** ఆర్థికసంవత్సరంలో ఐదునెలలు గడిచేసరికి కేంద్ర ప్రభుత్వం అమలుచేయతలపెట్టిన కొన్ని నిబంధనలు, సవరణలు జూన్ నెలలో అమలుకు వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్థికరంగానికి సంబంధించి,స్టాక్, ఈక్విటీ,ఫండ్స్‌కు సంబంధించిన వాటితోపాటు ఐటి రిటర్నులు, జిఎస్టీరిటర్నులు వంటివికూడా ఉంటాయి. వీటితోపాటే పిఎఫ్, ఎఫ్‌డి వడ్డీరేట్లు, క్రెడిట్‌కార్డు వాడకాలపై ఛార్జీల సవరణలు ఉన్నాయి. ఇపిఎఫ్ఓ వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తూ ఇపిఎఫ్ఓ 3.0పేరుతో కొత్తవెర్షన్‌ను తీసుకువస్తోంది. దీనితో మీ పిఎఫ్‌ఖాతానుంచి సొమ్ములు తీసుకోవడం మరింత సులువవుతుంది. కెవైసి అప్‌డేట్స్‌కోసం ఎక్కువ వేచి ఉండకుండా సరళీకృతంచేసింది. కొత్త సిస్టం క్లెయింలు వేగంగా ప్రాసెస్‌చేస్తుంది. ఎటిఎం కార్డుతరహాలో ఒకప్రత్యేక కార్డు కూడా ఉంటుంది. దీనితో పిఎఫ్‌సొమ్ము సులువుగా విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇక ఫండ్స్‌లో కూడా కొత్త మార్పులు వస్తున్నాయి. కటాఫ్ సమయాల్లో మార్పులుచేసింది. ఫండ్స్‌లో పెట్టుబడులు, లేదా విత్‌డ్రాకు గడువులు విధించింది. ఇకపై ఆఫ్‌లైన్ లావాదేవీలకు కటాఫ్





మధ్యాహ్నం 3 గంటలు కాగా ఆన్‌లైన్ లావాదేవీలకు సాయంత్రం ఏడుగంటలు. ఈమార్పులు ఫండ్ కంపెనీలు మీ సొమ్మును మరింత సమర్థంగా నిర్వహించేందుకు వీలువుతుంది. అలాగే క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులుకూడావచ్చాయి కోటక్ బ్యాంకు క్రెడిట్‌కార్డు నిబంధనలు జూన్ ఒకటినుంచి మారుస్తోంది. ప్రామాణిక సూచనలు విఫలం అయినా డైనమిక్ కరెన్సీ మార్పిడిచేసినా కొత్తఛార్జీలు వర్తిస్తాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు రివార్డులు, క్రెడిట్‌కార్డులో కొన్ని మార్పులుచేసింది. ఇవి జూన్ 20నుంచి అమలుకు వస్తాయి. ఎఫ్‌డీ రేట్లుకూడా మారుతున్నాయి.

# మార్కెట్లకు పది కంపెనీల ఐపిఓలు!

## వాణిజ్యం




**ముంబయి, మే 30:** దలాల్‌స్ట్రీట్‌కు వచ్చే వారం పది కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. వీటిలో నాలుగు మెయిన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌మీద ఆరు చిన్నమధ్యతరహా సెగ్మెంట్‌లోను ఐపిఒలకు వస్తున్నాయి. అదనంగా మరో ఎస్ఎంఇ కంపెనీ కొనుగోళ్లకు ఆఫర్ ఇచ్చింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న లీలాహోటల్స్, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు జూన్2న ఎక్స్ఛేంజిలకు వస్తున్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో జూన్3వ తేదీ లిస్ట్ అవుతోంది. స్కోడా ట్యూబ్స్ షేర్లు కూడా జూన్2వ తేదీనే ఖరారవుతాయి. వీటిని కూడా ఎక్స్ఛేంజల్లో నాల్గవతేదీ లిస్ట్‌చేస్తారు. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం స్కాస్ బెంగళూరు, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్ ప్రోస్టార్మ్ ఇన్ఫో వంటివి 4.5 రెట్లు ప్రస్తుత కొనుగోళ్లుపెరిగాయి. ఏగిస్ 2.09 రెట్లు, ప్రోస్టార్మ్ కంపెనీ 9.2రెండురెట్లు కొనుగోళ్లుపెరిగాయి. ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్స్ వచ్చేవారం కూడా చురుకుగా కొనసాగే అవకాశం ఉంది. బ్లూ వాటర్ లాజిస్టిక్స్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్, ఎన్ఆర్‌వందన టెక్స్ ఇండస్ట్రీస్, నప్ట్యాన్ పెట్రో కెమికల్స్, 3బి ఫిలిమ్స్ వంటివి ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్నాయి. వీటికి అదనంగా గంగా బాత్ ఫిట్టింగ్స్ పబ్లిక్ ఇష్యూ కూడా నాల్గవ తేదీనే ఉంది. 4-6 తేదీల్లో వీటి కొనుగోళ్లకు ఛాన్స్ ఇచ్చింది. 3బి ఫిలిమ్స్ షేర్ల కేటాయింపు కూడా జూన్2 లోపు ఖరారుచేస్తారు. గంగా బాత్ ఐపిఒ ఫిట్టింగ్స్ నాలుగో తేదీ ప్రారంభం అయి జూన్6న ముగుస్తుంది. కంపెనీ ఇష్యూద్వారా 32.65 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంపెట్టుకుంది. 6.67 మిలియన్ ఈక్విటీ షేర్లను జారీచేసింది. షేరుధర రూ.46 నుంచి 49వరకూ ఉంటుందని అంచనా.



# రెపోరేట్ల సవరణపై ఆర్బీఐ ఫోకస్!

### జూన్ 2 సమావేశంలో ఉంటుందన్న అంచనాలు

**ముంబయి,మే 30:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు, బ్యాంక్ ట్రెజరీ హెడ్‌ల పోల్ అంచనా వేసింది. జూన్ 6న జరగనున్న సమీక్షలో ఈనిర్ణయం ప్రకటించవచ్చన్న అంచనాలున్నాయి. ఇందుకు ఆర్‌బిఐ ఎంపిసి జూన్ 4న సమావేశమై జూన్ 6న నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. వరుసగా మూడో నెలలో కూడా కన్స్యూమర్ ప్రయిస్ ఇండెక్స్(సిపిఐ) తగ్గడం (ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉంది) బెంచ్‌మార్క్ రేట్లను మరింత తగ్గించడానికి అవకాశమిచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై మరింత దృష్టి సారించిందని తెలిపారు. ఒకవేళ జూన్ ఎంపీసీలో ఆర్‌బిఐ కీలక రేట్లను తగ్గిస్తే వృద్ధికి మరింత మద్దతు ఇచ్చే ప్రయత్నంలో, ఫిబ్రవరి ఇంకా ఏప్రిల్ తర్వాత ఎంపిసి వరుసగా మూడవసారి రేటు తగ్గింపును చేపట్టినట్లవుతుంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఆర్‌బిఐ వైఖరిని తటస్థనుండి అకమోడేటీకి మార్చుకుంది. దీని అర్థం ఆర్థిక వృద్ధిని పెంచడానికి, ద్రవ్య సరఫరా విస్తరించడానికి కేంద్ర బ్యాంక్ సిద్ధంగా ఉంది. ఈ విధానంలో వడ్డీ రేట్లనుతగ్గించి, రేట్ల పెంపును తోసిపుచ్చు తుంది. ద్రవ్యోల్బణం ఆందోళన లేనప్పుడు వృద్ధికి మద్దతు అవసరమైనప్పుడు ఈ విధానాన్ని అవలంబిస్తారు. ఆర్‌బిఐ కేంద్రానికి జమచేసిన రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ ఆర్థిక పరిస్థితిని సులభతరం చేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని 4.4 శాతంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహాయపడుతుందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. రేటు కోతలు వేగంగా విస్తరించడానికి ట్రెజరీ హెడ్‌లు ఆర్‌బిఐ నుండి మరిన్ని లిక్విడిటీ ఇంజెక్షన్లను ఆశిస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రభావం చూపుతాయని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం, ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యం కంటే తక్కువగా ఉండటంతో జూన్ పాలసీలో ద్రవ్యోల్బణ అంచనాలను సవరించవచ్చని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాలను మార్చుకునే అవకాశం లేదని చాలా మంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.




# పతంజలిపై 'కార్పొరేట్' వ్యవహారాల దర్యాప్తు

**న్యూఢిల్లీ, మే 30:** కార్పొరేట్ నిబంధనలు ఉల్లంఘించిందని, కొన్ని లావాదేవీలు అనుమానంగా మారడం, నిధుల బదలాయింపు చట్టాలకు అనుగుణంగా లేకపోవడం వంటి అంశాలపై కేంద్రం సీరియస్ అయింది. కార్పొరేట్‌వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి సంస్థకు నోటీసు జారీచేసింది. అలాగే నిధుల బదలాయింపు అంశాలపై దర్యాప్తునుచేపట్టింది. యోగా గురు రామ్‌దేవ్ కంపెనీ లావాదేవీలు బోగస్‌గా ఉన్నట్లు అనుమానిస్తోంది. కొన్ని స్పష్టమైన గణాంకాలు వెల్లడించడంలేదని దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందున కంపెనీ వివరణ కోరింది. ఇందుకు పతంజలికి రెండునెలల గడువు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేద ఇటీవలికాలంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. గత ఏడాది కంపెనీ యూనిట్ ఒకటి పన్ను ఎగవేతలు, అక్రమ రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించి నోటీసులు అందుకుంది. సాంప్రదాయ వైద్యకంపెనీగా పతంజలి కొన్ని తప్పుదోవ పట్టించే వ్యాపార ప్రకటనలిచ్చిందని అభియోగాలున్నాయి. తీవ్రస్థాయి అస్వస్థతలు కేన్సర్ వంటి వాటికికూడా శాశ్వత నివారణ ఉందన్న ప్రచారంతో సుప్రీంకోర్టు వరకూ కేసులు వెళ్లాయి. దీనితో ఇలాంటి ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేరళ డ్రగ్స్ కంట్రోల్ డెవలప్‌మెంట్ సంస్థ 26 క్రియాశీల కేసులు గుర్తించింది. వివిధకోర్టుల్లో రామ్‌దేవ్, పతంజలి సంస్థల పైనే వ్యాపార ప్రకటనలచట్టాలు ఉల్లంఘించిందని చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14